జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

కృష్ణ | శుక్రవారం 3 జూలై 2026 | సంపుటి : 01 | సంచిక :170 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం, జ్యేష్ఠ మాసం, గ్రీష్మ ఋతువు, ఉత్తరాయణం, విశేషం: సంకటహర చతుర్థి, సూర్యోదయం: 5:30 । సూర్యాస్తమయం: 6:33 , చంద్రోదయం: 9:08 । చంద్రాస్తమయం: 8:04 , తిథి: బహుళ తదియ ఉ. 8:53 వరకు, తదుపరి చవితి, నక్షత్రం: శ్రవణం ఉ. 10:16 వరకు, తదుపరి ధనిష్ఠ, యోగం: విష్కంభం సా. 4:12 వరకు, తదుపరి ప్రీతి కరణం: భద్ర ఉ. 8:53 వరకు, తదుపరి బవ రా. 9:14 వరకు, తదుపరి బాలవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## బెంగళూరు ఇస్రో కేంద్రానికి
## బాంబు బెదిరింపు కలకలం

- బెంగళూరులోని ఇస్రో ప్రధాన కార్యాలయానికి బాంబు బెదిరింపు
- చైర్మన్ కార్యాలయానికి ఈమెయిల్ ద్వారా అందిన సందేశం
- రంగంలోకి దిగిన బాంబ్ స్క్వాడ్, ప్రాంగణంలో క్షుణ్ణ తనిఖీలు
- తనిఖీల్లో ఏమీ లభ్యం కాలేదని, ఉత్తుత్తిదేనని ప్రకటన

2

## భారత్, జపాన్ బంధం మరింత బలోపేతం



- ఇండో పసిఫిక్‌లో శాంతి, భద్రతే ఉమ్మడి లక్ష్యం: జపాన్ ప్రధాని
- భారత్- జపాన్ వార్షిక సదస్సులో కీలక ఒప్పందాలు
- స్వేచ్ఛాయుత, శాంతియుత ఇండో-పసిఫిక్‌కు ఉమ్మడి కట్టుబాటు
- ఖనిజాలు, బ్యాటరీలు, ఔషధాలు, బయోగ్యాస్ రంగాల్లో సహకారం

2

# మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీ



- గ్రామాల ముఖచిత్రం మార్చే కార్యక్రమం: సీఎం చంద్రబాబు
- వీబీ జీరామ్‌జీ పథకంపై ప్రధాని మోదీని అభినందించాలన్న చంద్రబాబు
- గతంలో ఉపాధి హామీని రాయలసీమ నుంచే ప్రారంభించారని, మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీని మళ్లీ తీసుకొచ్చారని గుర్తుచేసిన సీఎం
- ఉపముఖ్యమంత్రి పవన్ నాయకత్వంలో గ్రామాల రూపురేఖలు మారుతాయి
- కొత్త ఆలోచనలు, విధానాలతో సమాజానికి మేలు చేసేలా సంకల్పించారు

**అమరావతి**

వీబీజీ రామ్‌జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామని, ఇది గ్రామాల ముఖచిత్రం మార్చే కార్యక్రమమని సీఎం చంద్రబాబు వివరించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వీబీ జీరాంజీ ప్రారంభోత్సవం తిరుపతి జిల్లా ముక్కవారిపల్లెలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు? మాట్లాడుతూ మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీని మళ్లీ తీసుకొచ్చారని తెలిపారు. మోదీ నాయకత్వంలో భారత్ అగ్రగామిగా ఎదుగుతోందని కొనియాడారు. వీబీ జీరాంజీ కోసం కేంద్రం రూ.7,700 కోట్లు, రాష్ట్ర వాటా 4 వేల కోట్లు మొత్తం 11 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు సీఎం వివరించారు. వీబీజీ రామ్‌జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామన్నారు. పని రోజులు వంద నుంచి 125 రోజులకు పెంచడం సంతోషించే విషయమని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వీబీ జీరామ్‌జీ కింద ఏ అభివృద్ధి పని అయినా చేసుకోవచ్చని భూసార పరిరక్షణ, రహదారులు, డ్రెయినేజీలు - మిగతా3లో



## పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి

- భారత్- జపాన్ ద్వైపాక్షిక సంబంధాలపై ప్రధాని మోదీ
- భారత్- జపాన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలకు కొత్త పుంతలు
- ఏఐ, రక్షణ, ఆరోగ్య సంరక్షణ రంగాల్లో ఒప్పందాలు
- సాంకేతికతను మూలస్తంభంగా అభివర్ణించిన ప్రధాని మోదీ

2

# డబుల్ డిజిట్ గ్రోత్‌తో రాష్ట్రం దూసుకుపోతోంది

- దేశ ఆర్థిక విప్లవానికి ఏపీ నాయకత్వం వహించాలనేదే మా లక్ష్యం
- శ్రీసిటీలో ఇంటర్నేషనల్ యూనివర్సిటీని ప్రారంభించిన మంత్రి లోకేశ్
- ఏపీ యువతకు శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఒక గొప్ప వరం
- విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామన్న లోకేశ్




**తిరుపతి**

తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా రెండో రోజు మంత్రి నారా లోకేశ్ శ్రీసిటీలో పర్యటించారు. ఉదయం తిరుమల శ్రీవారి దర్శనానంతరం శ్రీసిటీకి చేరుకున్న ఆయనకు జిల్లా అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఇక్కడ నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీని లోకేశ్ ప్రారంభించారు. దేశ ఆర్థిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం - మిగతా3లో

## అయోధ్య రామయ్య విరాళాల చోరీ కేసు

- మోదీకి కాంగ్రెస్ లేఖ- సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్
- కలకలం రేపుతోన్న అయోధ్య రామమందిర విరాళాల దుర్వినియోగం కేసు
- భారత ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాసిన కేసీ వేణుగోపాల్
- చోరీ హిందూ విశ్వాసానికి, మతానికి చేసిన ఘోరమైన ద్రోహంగా అభివర్ణన

2



## గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

- వీబీజీరామ్ జీ కింద ఏపీలో రూ.12 వేల కోట్లు
- పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా వీబీ జీరామ్‌జీ పథకం అమలు
- గ్రామాల వికాసానికి ఎన్డీయే ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందన్న కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్



**అమరావతి**

వీబీజీరామ్ జీ నిధులతో విజనరి నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను దేశానికే ఓ మోడల్‌గా మారుస్తారని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ అన్నారు. వీబీజీరామ్ జీ కింద వచ్చే 9 నెలల్లో ఏపీలో 12 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్లు చెప్పారు. గ్రామాల వికాసానికి ఎన్డీయే ప్రభుత్వం - మిగతా3లో



## రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

- అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు స్థిరంగా కొనసాగడమే ఇందుకు కీలకం
- పాత నిల్వలు అధిక ధరకు కొన్నందున కంపెనీలకు భారీ నష్టాలు
- ఇప్పటికే పెట్రోల్‌పై రూ.5, డీజిల్‌పై రూ.3 తగ్గించిన నయారా ఎనర్జీ
- ఇప్పటికే తగ్గిన కమర్షియల్ ఎల్పీజీ సిలిండర్ ధరలు

## నీట్, జేఈఈ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో భారీ మార్పులు?!

- విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని గణనీయంగా తగ్గించే లక్ష్యం
- ఇకపై అడ్మిషన్ల మెరిట్ జాబితాలో క్లాస్ 12 బోర్డు పరీక్షల మార్కులకు 50 శాతం వెయిటేజీ కల్పించాలని కేంద్ర విద్యాశాఖ యోచన

2

# గ్రామీణ ఉపాధి రంగంలో సరికొత్త విప్లవానికి నాంది



- పేదరిక నిర్మూలనలో భాగంగా వికసిత్ భారత్ జీరామ్‌జీ తీసుకొచ్చాం
- ఏపీ గ్రామీణాభివృద్ధికి కేంద్రం సహకారిస్తుందని, ప్రధాని మోదీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని తెలిపిన పవన్‌కల్యాణ్
- పేదరిక నిర్మూలనలో భాగంగా వికసిత్ భారత్ జీరామ్‌జీ తీసుకొచ్చాంమన్న పవన్

**అమరావతి**

పేదరిక నిర్మూలనలో భాగంగా వికసిత్ భారత్ జీరామ్‌జీ తీసుకొచ్చామని ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వీబీ జీరాంజీ కార్యక్రమం తిరుపతి జిల్లా ముక్కవారిపల్లె వేదికగా నేడు ప్రారంభమయ్యింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పవన్ మాట్లాడుతూ ఏపీ గ్రామీణాభివృద్ధికి కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ప్రధాని మోదీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తున్నారని తెలియజేశారు. ఉపాధి - మిగతా3లో



## తుది దశకు భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం చర్చలు

- 99 శాతం చర్చలు పూర్తయ్యాయని తెలిపిన కేంద్ర మంత్రి
- టారిఫ్ ప్రయోజనాలపై చట్టపరమైన అంశమే చివరి అడ్డంకి అని వెల్లడి
- చైనా, ఆగ్నేయాసియా దేశాల కన్నా భారత్‌కు ప్రాధాన్యత కల్పించడమే లక్ష్యం

2

# పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి

'పరస్పర విశ్వాసమే అతిపెద్ద వ్యూహాత్మక ఆస్తి' అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. భారత్, జపాన్ దేశాలు రక్షణ రంగంలో మొట్టమొదటి సారిగా ఒక ఉమ్మడి ప్రాజెక్టుపై చారిత్రాత్మక ఒప్పందం కుదుర్చుకున్నాయని ఆయన తెలిపారు. దీనితో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సాంకేతికతలో సరికొత్త భాగస్వామ్యం కోసం ఇరు దేశాల ఒక ఉమ్మడి విజన్‌ను ఆవిష్కరించాయని చెప్పారు. దిల్లీలో జరిగిన భారత్–జపాన్ 16వ వార్షిక సదస్సులో జపాన్ ప్రధాని సనాయె తకాయిచితో కలిసి ప్రధాని మోదీ ఈ కీలక ప్రకటనలు చేశారు. జపాన్? నాయకురాలు తన 'చెల్లెలు' అని మోదీ సంబోధించారు. "భారత్–జపాన్ వార్షిక శిఖరాగ్ర సమావేశం కోసం భారత్‌కు విచ్చేసిన నా చెల్లెలు, జపాన్? ప్రధాని సనాయె తకాయిచికి స్వాగతం పలుకుతున్నా. ఆమె జపాన్ మొట్టమొదటి మహిళా ప్రధాని, అలాగే దూరదృష్టి కలిగిన, ప్రజాదరణ పొందిన నాయకురాలు. ఆమె జపాన్‌లోని నారా ప్రిఫెక్చర్‌కు చెందినవారు. ఆ ప్రాంతం భారత్?, జపాన్ మధ్య ఉన్న ఉమ్మడి బౌద్ధ వారసత్వానికి ఒక కీలక కేంద్రంగా ఉంది. కొద్ది రోజుల క్రితం జరిగిన +7 శిఖరాగ్ర సమావేశంలో, ప్రపంచ సంక్షోభ సమయంలో పరస్పర విశ్వాసమే మన అత్యంత విలువైన వ్యూహాత్మక ఆస్తి అని నేను చెప్పాను. గత కొన్ని దశాబ్దాలుగా, ఆటోమొబైల్ నుంచి ఎలక్ట్రానిక్స్ వరకు వివిధ రంగాల్లో భారత్?కు సహకారం అందించడంలో జపాన్ కీలక పాత్ర పోషిస్తోంది.



నేడు, ప్రధాని పర్యటనతో ప్రపంచ వ్యూహాత్మక భాగస్వామ్యంలో మేం ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్నాం."

**ఇరుదేశాల భాగస్వామ్యం మరింత బలోపేతం**

భారత్– జపాన్ దేశాల మధ్య పెట్టుబడి భాగస్వామ్యం క్రమంగా బలపడుతోందని మోదీ పేర్కొన్నారు. గడిచిన ఏడాది కాలంలో సుమారు 120 కొత్త వ్యాపార ఒప్పందాలు కుదిరాయని, వీటి ద్వారా 10 బిలియన్ డాలర్లకు పైగా జపాన్ పెట్టుబడులు భారతదేశానికి రానున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఫైనాన్షియల్ సర్వీసెస్ ఏజెన్సీల మధ్య కుదిరిన ఒప్పందం, మూలధనం, పెట్టుబడుల ప్రవాహాన్ని మరింత సులభతరం చేస్తుందని అభిప్రాయపడ్డారు. అలాగే, ఫార్మాస్యూటికల్స్, వైద్య పరికరాలు, బయోటెక్నాలజీ రంగాల్లో కుదిరిన ఒప్పందాల ద్వారా, ప్రపంచ ఆరోగ్య భద్రతకు కూడా దోహదం చేస్తాయని తెలిపారు. తమ టార్గెట్,? జపాన్ నుంచి భారత్?కు 10 ట్రిలియన్?ల పెట్టుబడులను ఆకర్షించడం, రానున్న దశాబ్ద కాలంలో దేశంలో పనిచేస్తున్న జపాన్ కంపెనీల సంఖ్యను రెట్టింపు చేయడమేనని స్పష్టం చేశారు. ఇక, దేశంలో నిరంతరంగా జరుగుతున్న సంస్కరణలు వ్యాపారం చేసే సౌలభ్యాన్ని మెరుగుపరిచాయని, ఈ అవకాశాన్ని జపాన్ కంపెనీలు కూడా సద్వినియోగం చేసుకోవచ్చునని మోదీ అభిప్రాయపడ్డారు.

**'ఇంధన భద్రతపై కీలక నిర్ణయాలు తీసుకున్నాం'**

మరోవైపు, ఆర్థిక భద్రత కోసం ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేసినట్లు మోదీ పేర్కొన్నారు. "ఆర్థిక భద్రత కోసం మేమిప్పుడు ఒక ఉమ్మడి రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేశాం. దీని ద్వారా, సెమీకండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ, అధునాతన మెటీరియల్స్ వంటి వ్యూహాత్మక రంగాల్లో సరఫరా గొలుసు స్థితిస్థాపకతను బలోపేతం చేస్తాం. అలాగే, నేటి అనిశ్చిత యుగంలో, ఆర్థిక, ఇంధన భద్రత ప్రాముఖ్యతను భారత్, జపాన్ దేశాలు పూర్తిగా అర్థం చేసుకున్నాయి. దీనిపై కూడా మేం కీలక నిర్ణయాలు తీసుకున్నాం. దేశం అంతటా 1000 బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల ప్లాంట్లను స్థాపించడంలో భారత్– జపాన్ బయోగ్యాస్ చొరవ మాకు సహాయపడుతుంది. ఇది మా 'గోబర్ధన్' చొరవను మరింత బలోపేతం చేస్తుంది. గ్రామాల్లో సుస్థిరత, శ్రేయస్సు, గ్రామీణ జీవనోపాధికి కొత్త ఊపునిస్తుంది" అని మోదీ పేర్కొన్నారు.

# భారత్, జపాన్ బంధం మరింత బలోపేతం

భారత్, జపాన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక అడుగులు పడ్డాయి. భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు మూడు రోజుల అధికారిక పర్యటన కోసం భారత్‌కు వచ్చిన జపాన్ ప్రధాని సనాయె తకాయిచి గురువారం దిల్లీలో ప్రధాని మోదీతో ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. అనంతరం ఇరు దేశాల మధ్య పలు కీలక అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఈ సందర్భంగా మాట్లాడిన జపాన్ ప్రధాని, స్వేచ్ఛాయుత, సుసంపన్నమైన, నిబంధనల ఆధారిత ఇండో–పసిఫిక్ ప్రాంత నిర్మాణం భారత్, జపాన్ ఉమ్మడి లక్ష్యమని స్పష్టం చేశారు. ఈరోజు ప్రారంభించిన కార్యక్రమాలు ఆసియా–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, స్థిరత్వం, అభివృద్ధికి దోహదపడతాయని ఆమె పేర్కొన్నారు. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో భారత్, జపాన్ కూడా ఉన్నాయని సనాయే తకాయిచి అన్నారు. ప్రజాస్వామ్య విలువలు, మార్కెట్ ఆర్థిక వ్యవస్థలను విశ్వసించే దేశాలుగా రెండు దేశాలు కలిసి అనేక కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయని చెప్పారు. ఈ కార్యక్రమాల ద్వారా ఇండో–పసిఫిక్ ప్రాంతంలో శాంతి, భద్రత, ఆర్థిక పురోగతి మరింత బలపడుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రధాని మోదీ తనను "అందమైన చెల్లెలు"గా సంబోధించడం సంతోషంగా అనిపించిందని తకాయిచి వ్యాఖ్యానించారు. భారత్‌తో జపాన్‌కు ఉన్న ప్రత్యేక సంబంధాలు మరింత ప్రాధాన్యం సంతరించుకున్నాయని చెప్పారు. ఇటీవల తాము ప్రకటించిన నవీకరించిన "ఫ్రీ అండ్ ఓపెన్ ఇండో–పసిఫిక్" విధానానికి అనుగుణంగా భారత్‌తో వ్యూహాత్మక సహకారాన్ని మరింత విస్తరించేందుకు అంగీకరించినట్లు వెల్లడించారు.

**కీలక రంగాల్లో అవగాహన ఒప్పందాలు**



రక్షణ రంగంలోనూ ఇరు దేశాల మధ్య సహకారం మరింత పెరగనుందని జపాన్ ప్రధాని తెలిపారు. జపాన్ రక్షణ దళాలు, భారత నౌకాదళం కలిసి సంయుక్త విన్యాసాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. అలాగే ఈ ఏడాది ముగిసేలోపు భారత్– జపాన్ విదేశాంగ, రక్షణ మంత్రుల 2o2 సమావేశాన్ని నిర్వహించాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. అంతర్జాతీయ ఇంధన సంస్థ (×జూూ)లో భారత్ సభ్యత్వానికి జపాన్ మద్దతు కొనసాగుతుందని కూడా ఆమె స్పష్టం చేశారు. ఈ పర్యటనలో భాగంగా పలు కీలక రంగాల్లో అవగాహన ఒప్పందాలు కుదిరాయి. భారత భూగర్భ సర్వే సంస్థ, జపాన్ ఆర్గనైజేషన్ ఫర్ మెటల్స్ అండ్ ఎనర్జీ సెక్యూరిటీ మధ్య భూగర్భ శాస్త్రం, కీలక ఖనిజాల అన్వేషణలో సహకారానికి సంబంధించి ఒక అవగాహన ఒప్పందంపై సంతకాలు జరిగాయి. భవిష్యత్ అవసరాలకు కీలకమైన ఖనిజ వనరుల గుర్తింపు, అన్వేషణలో ఈ ఒప్పందం ఉపయోగపడనుంది.

ఔషధాలు, వైద్య పరికరాల రంగంలో సహకారం పెంపునకు మరో అవగాహన ఒప్పందం కుదిరింది. అలాగే భారత భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ, జపాన్ ఆర్థిక, వాణిజ్య, పరిశ్రమల శాఖల మధ్య బ్యాటరీల తయారీ, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధికి సంబంధించి మరో ఒప్పందంపై సంతకాలు జరిగాయి. ఎలక్ట్రిక్ వాహనాల విస్తరణ, స్వచ్ఛ ఇంధన రంగానికి ఇవి దోహదపడనున్నాయి. ఇక సహకార మంత్రిత్వ శాఖ, పశుసంవర్ధక శాఖలతో కలిసి బయోగ్యాస్, సేంద్రియ ఎరువుల ఉత్పత్తి, వినియోగాన్ని విస్తరించేందుకు కూడా మరో అవగాహన ఒప్పందం కుదిరింది. ఇంధన భద్రత, గ్రామీణాభివృద్ధి, సుస్థిర రవాణా వ్యవస్థ అభివృద్ధికి ఈ సహకారం ఉపయోగపడుతుందని అధికారులు భావిస్తున్నారు. ద్వైపాక్షిక సమావేశానికి ముందు జపాన్ ప్రధానికి రాష్ట్రపతి భవన్‌లో ఘన స్వాగతం లభించింది. అధికారిక స్వాగత కార్యక్రమంలో ప్రధాని మోదీ తన మంత్రివర్గ సహచరులు, ఇతర ఉన్నతాధికారులను జపాన్ ప్రధానికి పరిచయం చేశారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌లో ఇరు దేశాల ప్రతినిధి బృందాల మధ్య ఉన్నతస్థాయి చర్చలు జరిగాయి. పరస్పర విశ్వాసం ఆధారంగా ఏర్పడిన ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించినట్లు అధికారులు తెలిపారు. జూలై 1 నుంచి 3 వరకు సనాయే తకాయిచి భారత్‌లో అధికారిక పర్యటన కొనసాగనుంది. ఈ సందర్భంగా జరిగిన 16వ భారత్––జపాన్ వార్షిక సదస్సులో ద్వైపాక్షిక సంబంధాలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, సముద్ర భద్రత, కీలక సాంకేతిక రంగాలు, శక్తి భద్రతతో పాటు ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై కూడా ఇరు దేశాల నేతలు అభిప్రాయాలు పంచుకున్నారు. భారత్, జపాన్ మధ్య సంబంధాలు శతాబ్దాల నాటి సాంస్కృతిక, నాగరికత సంబంధాలపై ఆధారపడి ఉన్నాయి.

# అయోధ్య రామయ్య విరాళాల చోరీ కేసు

రామ మందిర విరాళాల దుర్వినియోగం ఆరోపణలపై కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ గురువారం ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ఈ విరాళాల చోరీని ఆయన 'చందా చోరీ మెగా స్కాండల్'గా అభివర్ణించారు. ఈ ఘటనపై తక్షణమే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. భక్తులు అయోధ్య రామయ్యకు సమర్పించిన వందలాది కోట్ల రూపాయల విరాళాలు చోరీ కావడాన్ని భారీ మోసంగా పేర్కొన్నారు. ఇది హిందూ విశ్వాసానికి, మతానికి, జీవన విధానానికి చేసిన ఘోరమైన ద్రోహంగా అభివర్ణించారు. "శ్రీరాముడుని న్యాయానికి, ధర్మానికి ప్రతిరూపంగా హిందువులు పూజిస్తారు. అయోధ్య రామమందిర విరాళాల చోరీపై వచ్చిన ఆరోపణపై నిష్పక్షపాతంగా విచారణ జరపాలి. అలాంటి చోరీ ఆరోపణలను మరుగున పడేయడానికి అనుమతించడం రామయ్య భక్తులకు తీవ్రమైన అన్యాయం చేయడమే అవుతుంది. అయోధ్యలోని రామ మందిరంలో జరిగిన భారీ ఆర్థిక మోసం, దొంగతనం, విరాళాల దుర్వినియోగం వంటి దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి రావడం పట్ల లక్షలాది మంది భారతీయులు వ్యక్తం చేస్తున్న తీవ్ర ఆవేదన, ఆగ్రహాన్ని తెలియజేయడానికే నేను మీకు (మోదీనుద్దేశించి) ఈ లేఖ రాస్తున్నాను. శ్రీరాముడిపై ఉన్న ప్రగాఢ విశ్వాసం, భక్తితో తమ కష్టార్జితాన్ని, జీవిత పొదుపును వెచ్చించి సమర్పించిన సామాన్య పౌరుల కానుకలను సిగ్గులేకుండా కొందరు దోచుకున్నారు. లక్షలాది మంది పవిత్రంగా భావించే రామ మందిరం పవిత్రతనే దెబ్బతీశారు. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ కళ్ల ముందే అత్యంత వ్యవస్థీకృతమైన ఒక ముఠా పనిచేస్తోందని కొనసాగుతున్న ప్రాథమిక విచారణలో వెల్లడైంది. " అని ప్రధాని మోదీకి రాసిన లేఖలో కేసీ వేణుగోపాల్ తెలిపారు.

**'సీసీటీవీ ఫుటేజీని చెరిపేశారు'**

కానుకల లెక్కింపు సిబ్బంది సాధారణ నిఘాను తప్పించుకుని ప్రతిరోజూ పెద్ద మొత్తంలో నగదు, విలువైన ఆభరణాలను దోచుకున్నారని కేసీ వేణుగోపాల్ ఆరోపించారు. మరోవైపు ఈ నేరపూరిత కార్యకలాపాల ఆనవాళ్లను చెరిపివేయడానికి 7 నుంచి 8 నెలల కీలకమైన సీసీటీవీ ఫుటేజీని ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేశారని మండిపడ్డారు. ఈ దోపిడీ కేవలం కొందరు అవినీతి ఉద్యోగుల పని కాదని, పైఅధికారుల



కుమ్మక్కుతో నడిపిన కుట్రని స్పష్టంగా అర్థమవుతోందన్నారు. అదే సమయంలో విరాళాల దుర్వినియోగానికి సంబంధించిన ఫిర్యాదులను విస్మరించడం, ఉద్దేశపూర్వకంగా అణచివేయడం జరిగిందని మండిపడ్డారు. 2020–21లోనే లెక్కల్లో చూపని బంగారు, వెండి ఆభరణాలను అక్రమంగా తరలిస్తున్నారని హెచ్చరించిన ట్రస్ట్ మాజీ చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ మాటలను లెక్కజేయకుండా ఆయన్ను విధుల నుంచి తొలగించారని అన్నారు. అయోధ్య రామమందిర విరాళాల చోరీపై జూన్ 13న ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్, ఆ తర్వాత జూన్ 25న నమోదైన ఎఫ్ఐఆర్ కేవలం కంటితుడుపు చర్యగానే కనిపిస్తున్నాయని ఆరోపించారు.

**చిన్న చేపలనే అరెస్ట్ చేశారు : కేసీ వేణుగోపాల్**

"అయోధ్య రామయ్య విరాళాల చోరీ కేసులో ఇప్పటివరకు కేవలం డ్రైవర్లు, క్లర్కులు, అవుట్ సోర్సింగ్ క్యాషియర్ల వంటి చిన్న చేపలను మాత్రమే పట్టుకున్నారు. కానీ ఈ బహిరంగ దోపిడీకి సహకరించిన వ్యవస్థాగత మద్దతు, బాధ్యులైన ఉన్నతాధికారుల వ్యవస్థ మాత్రం అలాగే ఉండిపోయింది. అపారమైన రాజకీయ, వ్యవస్థాగత ప్రభావం కలిగిన వ్యక్తులపై దర్యాప్తు చేయడానికి యూపీ ప్రభుత్వం నియమించిన సిట్‌కి తగిన సామర్థ్యం గానీ, వ్యవస్థాగత స్వతంత్రత గానీ లేవు. కోట్లాది రూపాయల ఈ నిధుల దుర్వినియోగానికి సూత్రధారులుగా ఉన్న పెద్ద చేపలను కాపాడుతూనే, మిగిలిన ఆధారాలను కూడా తుడిచిపెట్టేందుకు సిట్ దర్యాప్తును వాడుకుంటున్నారనే ఆందోళన పెరుగుతోంది. శ్రీరామజన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అనేది 2020లో భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఒక ప్రజా ట్రస్ట్. కాబట్టి విరాళాల కుంభకోణంలో అత్యున్నత స్థాయి జవాబుదారీతనం అవసరం. అయోధ్య విరాళాలను భద్రంగా ఉంచడం, శ్రీరాముని పేరిట స్థాపించిన సంస్థ పవిత్రతను కాపాడటంలో ప్రభుత్వ చిత్తశుద్ధి, సామర్థ్యంపై 140 కోట్ల మంది భారతీయులకు ఉన్న నమ్మకాన్ని పునరుద్ధరించడం ప్రభుత్వం, ప్రభుత్వాధినేతగా మీ (మోదీనుద్దేశించి) నైతిక బాధ్యత. అందువల్ల సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విరాళాల చోరీ కేసుపై ఒక ఉన్నత స్థాయి స్వతంత్ర సంస్థ ద్వారా నిష్పక్షపాతమైన దర్యాప్తు జరగాలి" అని కేసీ వేణుగోపాల్ స్పష్టం చేశారు.

## తుది దశకు భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం చర్చలు

భారత్, అమెరికా మధ్య ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలు తుది దశకు చేరుకున్నాయి. ఈ ఒప్పందానికి సంబంధించిన ప్రక్రియ దాదాపు 99 శాతం పూర్తయిందని, కేవలం ఒకే ఒక్క కీలక అంశంపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ వెల్లడించారు. ఈ ఒప్పందం ద్వారా అమెరికా మార్కెట్‌లో ప్రాంతీయ పోటీదారుల కంటే భారత్‌కు విశేష ప్రాధాన్యత లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. గురువారం ఢిల్లీలో నిర్వహించిన 'ఇండో–జపాన్ స్ట్రాటజిక్ డైలాగ్' కార్యక్రమంలో పీయూష్ గోయల్ ప్రసంగించారు. ఈ ఒప్పందం ఇరు దేశాలకూ అత్యంత న్యాయబద్ధంగా, సమతుల్యంగా ఉంటుందని ఆయన అభివర్ణించారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో, భారత్‌కు సుంకాల పరంగా లబ్ధి చేకూర్చేందుకు అవసరమైన చట్టబద్ధమైన యంత్రాంగాన్ని రూపొందించడమే ప్రస్తుతం మిగిలి ఉన్న ఆ ఒక శాతం అడ్డంకి అని ఆయన వివరించారు. తయారీ రంగంలో ప్రధాన పోటీదారులైన చైనా, ఆగ్నేయాసియా దేశాల కంటే భారత్‌కు మెరుగైన ప్రాధాన్యత లభించాలని కోరుతున్నామని, దీనిపై అమెరికా సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారం కోసం చురుగ్గా కృషి చేస్తోందని తెలిపారు. 2025 ప్రారంభంలో ఈ సమగ్ర ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై చర్చలు మొదలయ్యాయి. ఈ ఏడాది ఫిబ్రవరిలో మధ్యంతర ఒప్పందానికి సంబంధించిన ముసాయిదాను ఇరు దేశాలు ప్రకటించాయి. భారత్‌లో అమెరికా రాయబారి సెర్గియో గోర్ సైతం ఈ ఒప్పందం తుది దశకు చేరుకుందని, కేవలం ఒక శాతం మాత్రమే పెండింగ్‌లో ఉందని ఇటీవల వ్యాఖ్యానించారు. జూలై 24న అమెరికా తాత్కాలిక టారిఫ్ చర్యల గడువు ముగియనున్న నేపథ్యంలో, ఆలోపే తొలి విడత ఒప్పందంపై సంతకాలు జరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## బెంగళూరు ఇస్రో కేంద్రానికి బాంబు బెదిరింపు కలకలం

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ప్రధాన కార్యాలయంలో గురువారం బాంబు బెదిరింపు కలకలం రేపింది. బెంగళూరులోని ఇస్రో కేంద్రానికి ఈమెయిల్ ద్వారా వచ్చిన ఈ బెదిరింపు నకిలీదని పోలీసులు నిర్ధారించారు. దీంతో అధికారులు, సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు. ఇస్రో కేంద్రంలోని చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ కార్యాలయానికి ఈ బెదిరింపు మెయిల్ అందింది. వెంటనే అప్రమత్తమైన ఇస్రో సిబ్బంది పోలీసులకు సమాచారం అందించారు. దీంతో బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ముందుజాగ్రత్త చర్యగా ప్రాంగణాన్ని ఖాళీ చేయించి క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలు కానీ, అనుమానాస్పద వస్తువులు కానీ లభ్యం కాలేదని అధికారులు స్పష్టం చేశారు. బాంబు బెదిరింపుపై పోలీసులు కేసు నమోదు చేసి, ఈ–మెయిల్ పంపిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు చేపట్టారు. ప్రస్తుతం ఇస్రో కార్యాలయంలో కార్యకలాపాలు సాధారణ స్థితికి చేరుకున్నాయి. సాంకేతిక ఆధారాలతో నిందితులను పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల దేశంలోని పలు కీలక సంస్థలకు ఇలాంటి నకిలీ బెదిరింపులు వస్తున్న నేపథ్యంలోనే ఈ ఘటన చోటుచేసుకుంది. జూన్ 29న ఎన్ఐఏ, డీఆర్‌డీఓ వంటి సంస్థలకు బెదిరింపు ఈ–మెయిళ్లు పంపిన కేసులో ఢిల్లీ పోలీసులు ఘజియాబాద్‌కు చెందిన 36 ఏళ్ల వ్యక్తిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.

## రెండు, మూడు నెలల్లో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం

వాహనదారులకు ఊరటనిచ్చేలా కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి కీలక సంకేతాలిచ్చారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు ప్రస్తుత స్థాయిలోనే స్థిరంగా కొనసాగితే, రాబోయే రెండు, మూడు నెలల్లో దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గే అవకాశం ఉందని ఆయన గురువారం వెల్లడించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడిచమురు ధరలు గరిష్ఠంగా ఉన్న సమయంలో కొనుగోలు చేసిన నిల్వలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రస్తుతం వినియోగిస్తున్నాయని మంత్రి వివరించారు. దీనివల్ల జూన్ 30 నాటికి ప్రభుత్వ రంగ చమురు సంస్థలు పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ విక్రయాలపై సుమారు రూ. 74,781 కోట్ల మేర నష్టాలను చవిచూశాయని పేర్కొన్నారు. ధరల తగ్గింపుపై ఇప్పుడే వ్యాఖ్యానించడం తొందరపాటే అవుతుందని, అదంతా ముడిచమురు ధరల స్థిరత్వంపైనే ఆధారపడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇదిలావుండగా, ప్రైవేట్ రంగ ఇంధన రిటైలర్ 'నయారా ఎనర్జీ' జూలై 1 నుంచి తన అవుట్‌లెట్లలో లీటరు పెట్రోల్‌పై రూ. 5, డీజిల్‌పై రూ. 3 చొప్పున తగ్గించింది. గత రెండేళ్ల కాలంలో చమురు ధరలు తగ్గడం ఇదే తొలిసారి. అలాగే, వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ల ధరలను సైతం రూ. 183.50 మేర తగ్గించగా, గృహ వినియోగ సిలిండర్ల ధరల్లో మాత్రం ఎటువంటి మార్పు లేదు. గత నాలుగేళ్లలో భారత్‌లో పెట్రోల్ ధరలు కేవలం 5.58 శాతం, డీజిల్ ధరలు 6.23 శాతం మేర మాత్రమే పెరిగాయని, అదే సమయంలో అభివృద్ధి చెందిన దేశాల్లో 20 శాతం, పొరుగు దేశాల్లో 35 శాతం వరకు పెరిగాయని మంత్రి గుర్తు చేశారు. అంతర్జాతీయంగా తీవ్ర ఒత్తిళ్లు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం తగ్గించి ప్రజలపై భారం పడకుండా చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రస్తుతం ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ. 102.12, డీజిల్ ధర రూ. 95.20 వద్ద స్థిరంగా కొనసాగుతోంది.

## నీట్, జేఈఈ ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌లో భారీ మార్పులు?!

**న్యూఢిల్లీ:** దేశవ్యాప్తంగా మెడికల్, ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్, జేఈఈ వంటి ప్రవేశ పరీక్షల విధానంలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులకు శ్రీకారం చుట్టే అవకాశం ఉంది. విద్యార్థులపై పరీక్షల ఒత్తిడిని గణనీయంగా తగ్గించే లక్ష్యంతో, ఇకపై అడ్మిషన్ల మెరిట్ జాబితాలో క్లాస్ 12 బోర్డు పరీక్షల మార్కులకు 50 శాతం వెయిటేజీ కల్పించాలని కేంద్ర విద్యాశాఖ యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవలి కాలంలో పరీక్షల నిర్వహణలో ఎదురైన పేపర్ లీకేజీలు, మూల్యాంకన లోపాలు వంటి తీవ్రమైన వివాదాల నేపథ్యంలో, ప్రస్తుతం ఉన్న పరీక్షా విధానంపై దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. కేవలం ఎంట్రన్స్ పరీక్షల మార్కులే కాకుండా, బోర్డు పరీక్షల మార్కులకు కూడా సమాన ప్రాధాన్యత లభిస్తుంది. ఎంట్రన్స్ పరీక్షల సిలబస్‌ను పాఠశాల పాఠ్యప్రణాళికకు అనుగుణంగా మార్చడం ద్వారా విద్యార్థులు కోచింగ్ సెంటర్లపై ఆధారపడటాన్ని తగ్గిస్తారు. విద్యార్థులు తమ ప్రతిభను నిరూపించుకోవడానికి ఏడాదిలో ఒకటి కంటే ఎక్కువసార్లు పరీక్ష రాసే అవకాశం కల్పిస్తారు. పేపర్ లీకేజీల రిస్క్‌ను పూర్తిగా తగ్గించడానికి, క్రమంగా అడాప్టివ్ ఆన్ డిమాండ్ కంప్యూటర్ ఆధారిత పరీక్షల వైపు మళ్లనున్నారు. ప్రస్తుత విధానం ప్రకారం, మెడికల్, ఇంజనీరింగ్ సీట్ల కేటాయింపు పూర్తిగా నీట్, జేఈఈ ఎంట్రన్స్ స్కోర్‌లపైనే ఆధారపడి జరుగుతోంది. బోర్డు పరీక్షలు కేవలం అర్హత సాధించడానికి మాత్రమే పరిమితమయ్యాయి. ఈ క్రమంలో విద్యార్థుల్లో పెరుగుతున్న మానసిక ఒత్తిడిని తగ్గించడానికి,అనధికారిక విద్యాసంస్థల వ్యాప్తిని, కోచింగ్ సంస్కృతిని అరికట్టడానికి విద్యాశాఖ నియమించిన తొమ్మిది మంది సభ్యుల ఉన్నత స్థాయి కమిటీ ఈ కీలక సిఫార్సులను సిద్ధం చేసింది. ఈ కమిటీ తన తుది నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి సమర్పించనుంది.

# మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీ

-మొదటిపేజీ తరువాయి

నిర్మించుకోవచ్చని సీఎం సూచించారు. దొంగ లెక్కలు రాసుకోవడానికి వీలు లేకుండా డిజిటల్ విధానం తెచ్చామన్నారు. పారదర్శకత కోసం రియల్‌టైమ్ మానిటరింగ్ ఉంటుందని స్పష్టం చేశారు. 'ఓటమి ఎరుగని నాయకుడు శివరాజ్‌సింగ్. ప్రజల మనిషి, అందరి మామ. ఏం అడిగినా వరాలిచ్చే కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్. వీబీ జీరామ్‌జీ పథకంపై ప్రధాని మోదీని అభినందించాలి, గతంలో ఉపాధి హామీని రాయలసీమ నుంచే ప్రారంభించారు. వీబీజీ రామ్‌జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటాం.'



**ఆ ఘనత పవన్‌దే**

ఉపముఖ్యమంత్రి పవన్ నాయకత్వంలో గ్రామాల రూపురేఖలు మారుతాయని సీఎం తెలిపారు. కొత్త ఆలోచనలు, విధానాలతో సమాజానికి మేలు చేసేలా సంకల్పించారని అన్నారు. 2024 ఆగస్టు 23న రాష్ట్రవ్యాప్తంగా 13226 గ్రామాల్లో ఒకేసారి గ్రామసభలు పెట్టి గిన్నిస్ రికార్డు నెలకొల్పిన ఘనత పవన్‌ది సీఎం చంద్రబాబు వివరించారు. 7 వేల కి.మీ. మేర సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 నీటితొట్టెలు నిర్మించారన్నారు. కొండ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో రోడ్లు వేసిన ఘనత పవన్‌కల్యాణ్‌దని సీఎం గుర్తుచేశారు.

**రాయలసీమ – రతనాల సీమగా**

కోడూరు–వెంకటగిరి రోడ్డును పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బస్టాండ్ ఏర్పాటు ఆమోదం తెలిపారు. హార్టీకల్చర్ హబ్‌కు మదనపల్లెలో త్వరలోనే పునాది వేస్తున్నట్లు స్పష్టం చేశారు. గాలేరు–నగరి కాల్వ కోడూరుకు తీసుకొచ్చే బాధ్యత మాదని సీఎం భరోసా ఇచ్చారు. జలధార ద్వారా భూగర్భ జలాలను పెంచుకునేలా సంకల్పించామన్నారు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు అన్నారు. విశాఖకు రైల్వే జోన్ సాధించామని ఉత్తరాంధ్రకు గూగుల్ డేటా సెంటర్ వస్తోందన్నారు. రాయలసీమను రతనాల సీమగా మారుస్తామని తెలిపారు.

మన రాజధాని అమరావతే: నరేగాలో 90–10 శాతం ఉండేదని, ఇప్పుడు రాష్ట్ర వాటా 40 శాతం ఉందని గడిచిన ప్రభుత్వ హయాంలో నిధులన్నీ దారి మళ్లించారని సీఎం ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గొడ్డలి పార్టీ ఉంది జాగ్రత్తగా ఉండాలని సీఎం ప్రజలకు సూచించారు. ఆ పార్టీ 'రోజుకో మాట మాట్లాడుతోంది. గతంలో మూడు ముక్కలాట ఆడారు. ఎన్నికలు అయిపోయాక మావిగన్ అంటున్నారు. మన రాజధాని అమరావతే అది దేవతల రాజధాని. అమరావతి రాజధానికి కేంద్రం సహకరిస్తోంది' అని చంద్రబాబు నాయుడు అన్నారు.

**అప్పుడొక మాట ఇప్పుడొకటి**

గత ప్రభుత్వ పాలనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గత పాలకులు నిర్వీర్యం చేసిన 93 కేంద్ర పథకాలను తాము అధికారంలోకి రాగానే పునరుద్ధరించామని ఆయన తెలిపారు. జల్ జీవన్ మిషన్ సహా వివిధ పథకాలకు రూ. 28 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. అమరావతి రాజధాని నిర్మాణాలు వేగంగా జరుగుతున్నాయని అమరావతిని ఆపడం ఎవరి తరమూ కాదని తేల్చి చెప్పారు. గొడ్డలి పార్టీ రోజుకో మాట మాట్లాడుతోందని వైఎస్సార్సీపీపై విరుచుకుపడ్డారు. విధ్వంసమైన రాష్ట్రాన్ని నిలబెడతామని చెప్పి రెండేళ్లలోనే మాట నిలుపుకున్నామన్నారు. గొడ్డలి పార్టీ ఎన్నికల ముందు ఓ మాట, అయ్యాక మరో మాట మాట్లాడుతోందని ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పాట పాడుతున్నారని ఎద్దేవా చేశారు.

# ఆ 10 మంది ఎమ్మెల్యేలపై టీడీపీ సైలెంట్ యాక్షన్

**విజయవాడ** : ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటింది. అధికార తెలుగుదేశం పార్టీ లో అంతర్గత క్రమశిక్షణపై ఆ పార్టీ హైకమాండ్ అత్యంత కఠినమైన వైఖరిని అవలంబిస్తోంది. ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచిన ఉత్సాహంలో కొందరు ఎమ్మెల్యేలు రూట్ మారుస్తూ, పార్టీ గీసిన లక్ష్మణ రేఖను దాటుతుండటంపై అధినేత నారా చంద్రబాబు నాయుడు సీరియస్ యాక్షన్‌కు దిగినట్లు స్పష్టమవుతోంది. ముఖ్యంగా వివాదాస్పద వ్యాఖ్యలు, సొంత క్యాడర్‌తో విభేదాలు, పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తున్న కొందరు శాసనసభ్యులను హెచ్చరించడం మానేసి.. నేరుగా దూరం పెట్టే వ్యూహాన్ని టీడీపీ అమలు చేస్తోంది. తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మొదటి నుండి తనకంటూ ఒక ప్రత్యేక శైలిని ప్రదర్శిస్తూ వచ్చారు. అయితే, ఇటీవల కాలంలో ఆయన పార్టీ హైకమాండ్ నిర్ణయాలను బహిరంగంగానే ధిక్కరిస్తూ, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సోషల్ మీడియా వేదికగా అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. పార్టీ అధిష్ఠానం పలుమార్లు అంతర్గతంగా హెచ్చరించినప్పటికీ ఆయన తన వైఖరిని మార్చుకోలేదు. దీంతో టీడీపీ అగ్రనాయకత్వం ఆయనను పూర్తిగా పక్కనబెట్టేసింది. ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణను ఇప్పటికే ఇతర నేతలు చూస్తున్నారు. ఆయనను కేవలం పేరుకే ఎమ్మెల్యే అన్నట్లుగా మార్చేసింది. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తే ఎంతటి వారికైనా ఇదే గతి పడుతుందనేందుకు కొలికపూడి ఎపిసోడ్ ఒక ఉదాహరణగా నిలిచింది. మరోవైపు సత్యవేడు ఎమ్మెల్యే కోనేరు ఆదిమూలం ప్రవర్తన కూడా పార్టీకి పెద్ద తలనొప్పిగా మారింది. మహిళతో వివాదాస్పదంగా ప్రవర్తించి వార్తల్లోకి ఎక్కిన ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు. ఆ వివాదం సెటిల్ చేసుకున్నా ఆయనను పార్టీలో కలుపుకోలేదు. అందుకే ఆయన కుమారుడు ఇటీవల ప్రెస్మీట్ పెట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా టీడీపీ హైకమాండ్ పట్టించుకోవడం లేదు. సత్యవేడులో క్షేత్రస్థాయిలో తెలుగుదేశం పార్టీని నమ్ముకున్న పాత కార్యకర్తలు సైతం ఆయనను ఓన్ చేసుకోవడం లేదు. ఈ విషయాన్ని ఇంటెలిజెన్స్ నివేదికల ద్వారా, సోషల్ మీడియా ఫీడ్‌బ్యాక్ ద్వారా గ్రహించిన చంద్రబాబు.. సత్యవేడులో ఎమ్మెల్యే ప్రమేయం లేకుండానే పనులు జరిగేలా ఒక ప్రత్యేక యంత్రాంగాన్ని రంగంలోకి దించారు. తద్వారా క్యాడర్‌ను కాపాడుకుంటూనే, ఎమ్మెల్యేకు గట్టి షాక్ ఇచ్చారు. వలం ఈ ఇద్దరే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు పది మందికి పైగా ఎమ్మెల్యేల జాబితాను పార్టీ ఇంటెలిజెన్స్ వింగ్ సిద్ధం చేసింది. అధికారం అండతో గ్రూపు



రాజకీయాలను ప్రోత్సహించడం, ఇసుక, భూ దందాల్లో తలదూర్చడం, కూటమిలోని భాగస్వామ్య పక్షాలైన జనసేన, బీజేపీ నేతలతో సత్సంబంధాలు కొనసాగించకుండా వివాదాలు కొనితెచ్చుకోవడం వంటి నెగెటివ్ రిపోర్ట్స్ ఉన్న నేతలందరినీ ఈ లిస్టులో చేర్చారు. వీరిలో కొందరు ఉత్తరాంధ్ర, మరికొందరు రాయలసీమ ప్రాంతాలకు చెందిన వారు కూడా ఉన్నట్లుగా చెబుతున్నారు. గతంలో 2014–19 మధ్య కాలంలో కొందరు ఎమ్మెల్యేల మితిమీరిన ప్రవర్తన వల్లే పార్టీ 23 సీట్లకు పడిపోయిందనే చేదు నిజాన్ని చంద్రబాబు నాయుడు ఎప్పటికీ మర్చిపోలేదు. అందుకే, ఈసారి 135 కి పైగా సీట్ల భారీ మెజారిటీ ఉండటంతో.. ఒకరిద్దరు లేదా పది మంది ఎమ్మెల్యేలు దూరమైనా ప్రభుత్వానికి వచ్చే ముప్పేమీ లేదనే ధీమాతో హైకమాండ్ ఉంది. వ్యవస్థ ముఖ్యం, ప్రజల్లో పార్టీ ఇమేజ్ ముఖ్యం.. అంతేకానీ దారి తప్పిన ఎమ్మెల్యేల కోసం పార్టీ ప్రతిష్టను పణంగా పెట్టలేం అని లోకేష్, చంద్రబాబు ఇద్దరూ అంతర్గత సమావేశాల్లో తెగేసి చెప్పారు. మారమని హెచ్చరించడం కంటే, వారిని పక్కనబెట్టి ప్రత్యామ్నాయ నేతలను తయారు చేయడం ద్వారా సదరు ఎమ్మెల్యేల పొగరు దించే వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. టీడీపీ హైకమాండ్ తీసుకుంటున్న ఈ నిశ్శబ్ద అడుగులు.. సదరు వివాదాస్పద ఎమ్మెల్యేలకు భవిష్యత్తుపై పెద్ద హెచ్చరికగా మారాయి. ప్రస్తుతం వీరిని దూరం పెట్టడం అంటే.. వచ్చే ఎన్నికల్లో వీరికి టికెట్లు దక్కే ప్రసక్తే లేదనే సంకేతాన్ని క్యాడర్‌కు బలంగా పంపడమే. సోషల్ మీడియాలో కూడా ఈ ఐసోలేషన్ స్ట్రాటజీపై సామాన్య కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు తప్పు చేస్తే వెనకేసుకొచ్చే పాత రోజులు పోయాయని, పద్ధతి మార్చుకోకపోతే ఎంతటి సీనియర్ అయినా మాజీ అవ్వక తప్పదని టీడీపీ పంపుతున్న ఈ స్ట్రాంగ్ మెసేజ్.. మిగిలిన ఎమ్మెల్యేలను కూడా దారిలోకి తెస్తుందని భావిస్తున్నారు.

# నవంబర్‌లో సీఐఐ సదస్సు

**విశాఖపట్టణం** : ఆంధ్రప్రదేశ్‌కు భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు కూటమి ప్రభుత్వం సరికొత్త పంథాను ఎంచుకుంది. వచ్చే నవంబర్ 12, 13 తేదీల్లో విశాఖపట్నం వేదికగా ప్రతిష్టాత్మక 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు–2026 నిర్వహించనున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారు. సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సన్నాహక సమీక్షా సమావేశంలో సీఎం మాట్లాడుతూ.. ఈ సదస్సును గతానికి భిన్నంగా, వినూత్నంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈసారి భాగస్వామ్య సదస్సు కేవలం విశాఖపట్నానికే పరిమితం కాకుండా.. రాష్ట్రంలోని ఐదు ప్రధాన నగరాలైన విశాఖ, రాజమండ్రి లేదా కాకినాడ, అమరావతి, అనంతపురం, తిరుపతిలలో ప్రాంతీయ భాగస్వామ్య సదస్సులు నిర్వహించాలని సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారు. కేవలం ఎంఓయూలు , పెట్టుబడుల సంతకాలే ధ్యేయం కాకుండా.. అంతర్జాతీయ స్థాయి జ్ఞానాన్ని పంచుకోవడం మీద ఎక్కువ దృష్టి పెట్టాలన్నారు. ఈ సదస్సుల ద్వారా యువతలో సరికొత్త ఆలోచనలను రేకెత్తించాలని, టెక్నాలజీ రంగంలో గ్లోబల్ ఛాంపియన్లుగా ఎదిగేలా గైడెన్స్ ఇవ్వాలని సూచించారు. విదేశీ ప్రతినిధులతో పాటు వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా ఈ సదస్సుకు ఆహ్వానించనున్నట్లు తెలిపారు. ప్రాంతీయ స్థాయిలో నిర్వహించే ఈ సదస్సులలో స్టార్టప్ కంపెనీలకు, సరికొత్త ఆవిష్కరణలకు అగ్రతాంబూలం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. 'రతన్ టాటా ఇన్నోవేషన్



హబ్' ఆలోచనలకు ఈ వేదికలు ఊతమివ్వాలని.. నేటి తరం యువత భాగస్వామ్యాన్ని ఇందులో భారీగా పెంచాలని సూచించారు. ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌ను ప్రపంచవ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు జూలై నుంచి సెప్టెంబర్ వరకు దేశ, విదేశాల్లో భారీగా రోడ్ షోలు నిర్వహించనున్నారు. దేశీయంగా ఢిల్లీ, బెంగళూరు, చెన్నై, ముంబై, కోయంబత్తూర్, అహ్మదాబాద్, హైదరాబాద్ వంటి నగరాల్లో రోడ్ షోలు నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఏయే ప్రాంతాల్లో ఏయే రంగాల పరిశ్రమలకు అనుకూలమైన అవకాశాలు ఉన్నాయో ముందే బేరీజు వేసుకుని.. ఆయా ప్రాంతీయ సదస్సులలోనే నిర్దిష్టమైన ఎంఓయూలు కుదుర్చుకునేలా ఏర్పాట్లు చేయాలని సీఎం దిశా నిర్దేశం చేశారు. అలాగే, అమరావతిలో 'సీఐఐ గ్లోబల్ లీడర్‌షిప్ సెంటర్'ను కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ఈ సందర్భంగా వెల్లడించారు. పారిశ్రామిక ప్రగతితో పాటు పబ్లిక్ పాలసీలు, భవిష్యత్ ఫ్యూచరిస్టిక్ రంగాలపై ఈ సదస్సులో కీలక చర్చలు జరగాలని చంద్రబాబు ఆకాంక్షించారు. కేవలం పరిశ్రమలే కాకుండా వ్యవసాయం, ఉద్యానవన రంగం, ప్రకృతి వ్యవసాయం, సర్క్యులర్ ఎకానమీ మరియు నేటి కార్పొరేట్ ప్రపంచానికి అవసరమైన 'స్ట్రెస్ ఫ్రీ వర్క్' వంటి వినూత్న అంశాలపై గ్లోబల్ నిపుణులు, ప్రముఖ యూనివర్సిటీల ప్రొఫెసర్లు చర్చించేలా ప్లాన్ చేయాలన్నారు.

## డబుల్ డిజిట్ గ్రోత్‌తో రాష్ట్రం దూసుకుపోతోంది

-మొదటిపేజీ తరువాయి

వహించాలనేదే తమ లక్ష్యమని మంత్రి లోకేశ్ అన్నారు. ఈ టార్గెట్‌తోనే తాము నిరంతరం పని చేస్తున్నామని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ యువతకు శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఒక గొప్ప వరం కాబోతోందని పేర్కొన్నారు. ప్రస్తుతం 220 బిలియన్ డాలర్లుగా ఉన్న రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్లకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌తో అడుగులు వేస్తున్నారని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని న్యూ ఎడ్యుకేషన్ పాలసీ, స్టార్టప్ ఇండియా, స్కిల్ ఇండియా స్ఫూర్తితో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామని లోకేశ్ వివరించారు. డిగ్రీల సంఖ్యను ఆధారగా కాకుండా సమాజంలో ఎలాంటి మార్పు తెస్తున్నామనే దాన్ని బట్టే విశ్వవిద్యాలయాల స్థాయిని అంచనా వేస్తారని లోకేశ్ తెలిపారు. శ్రీసిటీ యూనివర్సిటీ ద్వారా 2029 కల్లా 75,000ల ఉద్యోగాలను తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. ఈ వర్సిటీలోని మూడు ప్రధాన ప్రత్యేకతలను ఆయన ప్రశంసించారు. నేర్చుకో, సంపాదించు, డిగ్రీ తీసుకో అనే వర్క్–స్టడీ విధానం ఎంతో ముఖ్యమని చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను తాము రాజకీయాల్లో కూడా వాడుతున్నామని, 2 టీబీ డేటాతో డిజిటల్ లైబ్రరీని నిర్వహిస్తున్నామని లోకేశ్ వెల్లడించారు. ప్రతి ఇంట్లో ఒక బిజినెస్ చేసే వ్యక్తి ఉండాలనేది సీఎం చంద్రబాబు సంకల్పమని లోకేశ్ వివరించారు. దీనికి ఏఐ సాంకేతికతను జోడించాలన్నారు. డబుల్ డిజిట్ గ్రోత్‌తో రాష్ట్రం దూసుకుపోతోందని చెప్పారు. రాబోయే రోజుల్లో ప్రైవేట్ రంగం, ప్రభుత్వం కలిసికట్టుగా పనిచేసి ఏపీని దేశంలోనే నంబర్‌వన్‌గా నిలబెడతామని ధీమా వ్యక్తం చేశారు. చదువుతో పాటు ఉపాధిని, సరికొత్త సాంకేతికతను అందిస్తూ ఏపీ యువత భవిష్యత్‌ను మార్చడంలో శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ కీలక పాత్ర పోషించబోతోందని లోకేశ్ ఆశాభావం వ్యక్తం చేశారు. "శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ప్రారంభం, కేవలం ఓ వర్సిటీ ప్రారంభోత్సవమే కాదు. ఉన్నత విద్యలో ఓ కొత్త ఆలోచనా విధానానికి శ్రీకారం చుట్టడమని భావిస్తున్నాను. ఇదే భారతదేశానికి నిజంగా అవసరం. ప్రస్తుత పరిస్థితుల్లో డిగ్రీ మాత్రమే ఉంటే సరిపోదు. సమస్యలను పరిష్కరించే నైపుణ్యం, సాంకేతికతను అందిపుచ్చుకునే తత్వం, నిత్య విద్యార్థిగా మారాలి. ఈ విజన్‌ను సాధించే లక్ష్యంతోనే శ్రీసిటీ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఏర్పాటైంది. దేశ పారిశ్రామిక విప్లవానికి ఆంధ్రప్రదేశ్ నాయకత్వం వహించాలనేదే మా టార్గెట్. ప్రస్తుతం 220 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఉన్న ఏపీని 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాం. మా ముఖ్యమంత్రి గురించి మీకందరికీ తెలిసిందే. ఆయన ఓ స్వప్నాన్ని కన్నారంటే దాన్ని సాధించి తీరుతారు. ఆయన ఫలితాల కోసం అత్యంత తపనపడే వ్యక్తి. అదే మార్గంలో మమ్మల్నీ ముందుకు నడిపిస్తున్నారు. గ్రోత్ క్లస్టర్స్‌తోనే మా లక్ష్యం సాధ్యమని మేము విశ్వసిస్తున్నాం. అలాంటి వాటిలో ఒకటి శ్రీసిటీ. ఇలాంటి గ్రోత్ క్లస్టర్స్ రాష్ట్రంలో 22 ఉన్నాయి."

## గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యం

-మొదటిపేజీ తరువాయి

తీవ్రంగా కృషి చేస్తోందని చెప్పారు. ప్రతి గ్రామానికి ఉపాధి కార్యక్రమాల కోసం 2 కోట్ల రూపాయలు అందజేస్తామన్నారు. ఏపీకి వచ్చే సమయంలో ఈ మామయ్య ఉత్తి చేతులతో రాడన్న శివరాజ్‌సింగ్ అన్నట్లుగా తోతాపూరి రైతులకు ఊరట కల్పించారు. మార్కెట్ ఇంటర్‌వెన్షన్ కింద 2 లక్షల 16 వేల మెట్రిక్ టన్నుల తోతాపూరి మామిడి సేకరణకు సిద్ధమని ప్రకటించారు. ఇందుకు సంబంధించిన పత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌కు అందజేశారు. పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన నిర్ణయ పత్రాన్ని అందజేశారు.

**రోజువారీ కూలీ రూ.300 కంటే**

తోతాపురి మామిడి రైతులు సమస్యలపై కమిటీ ఏర్పాటు చేస్తున్నామని శివరాజ్‌సింగ్ తెలిపారు. రైతులు అధిక లాభం పొందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌గా రూపాంతరం చెందుతుందన్నారు. అత్యంత వెనుకబడిన పంచాయతీల్లో ఎక్కువ నిధుల వినియోగానికి అవకాశం ఉందని శివరాజ్‌సింగ్ చౌహాన్ తెలిపారు. రాబోయే 9 నెలల కోసం గ్రామాల ఆర్థిక పరిపుష్టి కోసం రూ.12 వేల కోట్లు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. గతంలో ఈ పథకం అమలుకు మూడేళ్లు పట్టిందని, కానీ ఇవాళ ఒకే విడతలో చేయగలిగామని అన్నారు. రోజువారీ కూలీ రూ.300 కంటే తక్కువ ఉండకూడదని నిర్ణయించామని శివరాజ్‌సింగ్ చౌహాన్ వెల్లడించారు.

"అభివృద్ధికి చిరునామాగా నిలిచిన చంద్రబాబు విజనరీ నాయకుడు. దేశానికే ఒక మోడల్‌గా ఏపీని మార్చే శక్తి చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు ఉంది. గతంలో ఈ పథకం అమలుకు మూడేళ్లు పట్టింది. కానీ ఇవాళ ఒకే విడతలో చేయగలిగాం. రోజువారీ కూలీ రూ.300 కంటే తక్కువ ఉండకూడదని నిర్ణయించాం." గ్రామాలకే అధికారం కల్పించాం: గ్రామాల వికాసానికి ఎన్డీయే ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని శివరాజ్?సింగ్ తెలిపారు. గ్రామాల్లో ఏ పనులు చేపట్టాలన్నా ఆయా గ్రామాలకే పూర్తి అధికారం కల్పించామని వివరించారు. ఈ పథకం కింద ఏ అభివృద్ధి పనులు చేయాలన్నా స్థానికంగానే నిర్ణయం తీసుకునే వీలుంటుందని, గ్రామానికి ఉపయోగపడే ఏ పనినైనా నిర్భయంగా చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆస్పత్రులు నిర్మించాలన్నా, చెరువులు తవ్వాలన్నా గ్రామస్థాయిలోనే నిర్ణయాలు జరుగుతాయని ఆయన వెల్లడించారు. 125 రోజులకు పనిదినాలు పెంచాం: పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంగా వీబీ జీరామ్‌జీ పథకాన్ని అమలు చేస్తున్నట్లు శివరాజ్?సింగ్ చౌహాన్ తెలిపారు. ఇందులో భాగంగా పనిదినాలను వంద రోజుల నుంచి 125 రోజులకు పెంచినట్లు వివరించారు. గ్రామాల అభివృద్ధితోనే దేశాభివృద్ధి సాధ్యమని పేర్కొన్నారు. వీబీ జీరామ్‌జీ పథకం కింద ఏడున్నర లక్షల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు వెల్లడించారు. ప్రతి గ్రామానికి ఉపాధి కార్యక్రమాల కోసం రెండు కోట్లు అందజేస్తామని చెప్పారు. చేసిన పనికి వేతనం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతోనే నిబంధనల్లో మార్పులు చేశామని వివరించారు. కార్మికుడి కష్టానికి సరైన న్యాయం చేయాలనే సంకల్పంతో, వేతనాన్ని నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

## గ్రామీణ ఉపాధి రంగంలో సరికొత్త విప్లవానికి నాంది

-మొదటిపేజీ తరువాయి



శ్రామికులకు అదనంగా 25 రోజులు భరోసా కల్పించడం ముఖ్యమైందని పవన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రామికుల కొరత రాకుండా వ్యవసాయ సీజన్‌లో 60 రోజులు విరామం రైతులకు ఉపయోగపడుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఈ కార్యక్రమం అమలుకు మొత్తం రూ.12,845 కోట్లు ఖర్చు చేయనున్నట్లు పవన్ వివరించారు. గత రెండేళ్లలో పల్లె పండుగ వంటి కార్యక్రమాల ద్వారా రూ.16,695 కోట్ల ఉపాధి నిధులు వినియోగించాం. 7 వేల కి.మీ. సీసీ రోడ్లు, 40 వేల గోకులాలు, 15,500 పశువుల నీటితొట్టెలు నిర్మించాం. స్వచ్ఛ గ్రామం, ఆరోగ్య గ్రామం లక్ష్య సాధన దిశగా పారిశుద్ధ్య సేవలతో పరిశుభ్ర వాతావరణం అందించాం. పల్లె పండుగ విజయాలను స్ఫూర్తిగా కొనసాగిస్తూ రైతు పంట సకాలంలో మార్కెట్‌కు చేరుస్తున్నాం. లక్ష ఎకరాల్లో ఉద్యానవన పంటల సాగుకు సంకల్పించాం. 2025లో ఐదు జాతీయ పంచాయతీ అవార్డులు సాధించి దేశంలో రెండో స్థానంలో నిలిచాం.' వీబీ జీరాం జీ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వీబీ జీరాం జీ కార్యక్రమం తిరుపతి జిల్లా ముక్కవారిపల్లె వేదికగా నేడు ప్రారంభమయ్యింది. ఓబులవారిపల్లె మండలం ముక్కవారిపల్లెలో రూ.4.55 లక్షలతో ప్రతిపాదించిన మూడు పనులను కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అధికారికంగా ప్రారంభించారు. గ్రామీణ ఉపాధి రంగంలో సరికొత్త విప్లవానికి నాంది పలికామని కేంద్రం వెల్లడించింది. ఉపాధి హామీ పథకం కింద ఇకపై రోజువారీ కనీస వేతనం రూ.300, జాతీయ సగటు రోజువారీ వేతనం రూ. 298 నుంచి రూ. 327కి పెంచారు. ఏడాదికి పని రోజుల సంఖ్య 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచారు. రోజువారీ కూలీ రూ.300 కంటే తక్కువ ఉండకూడదని కేంద్రం నోటిఫికేషన్ జారీ చేసింది.

# వికసిత్ భారత్ వీబీజీ రామ్ జి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి




**నందవరం జులై 02(ప్రజాజ్యోతి ):**మండల పరిధిలో ని ఇబ్రహీంపురం గ్రామ సచివాలయంలో నిర్వహించిన వికసిత్ భారత్ వీబీజీ రామ్ జీ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి పాల్గొన్నారు.ముందుగా గ్రామ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే బీవీ తరగతి గదులు, తాగునీటి సౌకర్యం, మధ్యాహ్న భోజన పథకం అమలు, పాఠశాల మౌలిక వసతులను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన ప్రహరీ గోడ మరియు అదనపు తరగతి గదుల నిర్మాణాన్ని త్వరలోనే చేపట్టేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం నూతన గ్రామ సచివాలయం భవనాన్ని ప్రారంభించి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ మరియు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వర్చువల్‌గా ప్రారంభించిన వికసిత్ భారత్ వీబీజీ రామ్ జీ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ, గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 125 రోజుల ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం-2 పథకం, ఆటో డ్రైవర్ల సేవలో, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (స్త్రీ శక్తి) వంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి, ప్రతి అర్హత కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఇంటింటి ఓటరు ధృవీకరణను సమర్థవంతంగా నిర్వహిస్తూ, మైటీడీపి యాప్ ద్వారా వివరాలను సకాలంలో నమోదు చేసి అప్‌లోడ్ చేయాలని, సమన్వయంతో ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అన్నయ్య, ఎంఆర్వో అబ్దుల్ వహాబ్, ఎంఈవో సుదర్శన్ రెడ్డి, ఏపీఓ శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ ఏవో సరిత మరియు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, సచివాలయ సిబ్బంది, పీఏసీఎస్ అధ్యక్షులు గోపాల్, టీడీపీ మండల అధ్యక్షులు ఖాసీం వలి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ దేశాయ్ మాధవరావు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు శంకరమ్మ, నరసింహులు, గణేష్, గాలప్ప, నాగలదిన్నె కిషోర్, సుధీర్,మిట సోమపురం వీరేష్, సత్య రెడ్డి, గ్రామ కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# శంఖవరం రహదారికి తాత్కాలిక మరమ్మతులకు శ్రీకారం

### రూ.5 కోట్లతో శాశ్వత నిర్మాణానికి ప్రతిపాదనలు



**శంఖవరం: జులై 2 (ప్రజా జ్యోతి న్యూస్)** శంఖవరం గ్రామ ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న రహదారి సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం లభించనున్నట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి పర్వత సురేష్ తెలిపారు. శాశ్వత రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టినట్లు వెల్లడించారు. స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గ్రామం గుండా నిరంతరం భారీ మైనింగ్ లారీలు రాకపోకలు సాగించడం వల్ల రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. దీనిపై మైనింగ్ సంస్థల యాజమాన్యాలతో చర్చించామని, ఒక సంస్థ మాత్రమే మరమ్మతులకు సహకరించేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. మిగిలిన మైనింగ్ సంస్థలు కూడా సామాజిక బాధ్యతతో స్పందించి రహదారి పునరుద్ధరణలో భాగస్వాములు కావాలని కోరారు.ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ సహకరించని సంస్థలపై ప్రభుత్వ నిబంధనల మేరకు చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని పర్వత సురేష్ హెచ్చరించారు. గ్రామ ప్రజల ప్రయోజనాలే తమకు ముఖ్యమని, అవసరమైతే అధికార యంత్రాంగంతో కలిసి కఠిన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా శంఖవరం మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారని, గ్రామ ప్రధాన రహదారి నిర్మాణానికి సుమారు రూ.5 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించినట్లు తెలిపారు. పరిపాలనా అనుమతులు పూర్తికాగానే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ఇటీవల నెల్లిపూడి గ్రామానికి చెందిన విద్యార్థిని స్వాతి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి రహదారి సమస్యను తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు శాశ్వత పరిష్కారానికి చర్యలు వేగవంతం చేయాలని ఆదేశించినట్లు చెప్పారు.వర్షాకాలంలో ప్రమాదాలు జరగకుండా ప్రస్తుతం గుంతలను పూడ్చే పనులు కొనసాగుతున్నాయని, త్వరలో శాశ్వత రహదారి నిర్మాణంతో శంఖవరం ప్రజల రవాణా కష్టాలకు పూర్తిస్థాయిలో ముగింపు పలకనున్నట్లు పర్వత సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నవరం ఎస్ఐ జి. శ్రీహరిబాబు, ఆర్ అండ్ బి జేఈ ఎ. రజిని, స్థానిక నాయకులు, అధికారులు, చింతమనీడి కుమార్ బుర్ర వాసు పడాల భాష మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# గన్నవరంలో విబిజి రాంజీ పథకం పనులకు శ్రీకారం

### కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన ఎంపీటీసీ కంటే రాజు



**ఎటపాక, జూలై 2 (ప్రజాజ్యోతి):** ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో "వికసిత్ భారత్ జీ రామ్ జీ" (విబిజి రాంజీ) పథకం కింద చేపట్టనున్న ఉపాధి పనులకు గురువారం ఘనంగా శ్రీకారం చుట్టారు. స్థానిక ఎంపీటీసీ కంటే రాజు సాంప్రదాయబద్ధంగా కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు గ్రామాభివృద్ధికి అవసరమైన శాశ్వత ఆస్తుల నిర్మాణం జరుగుతుందని తెలిపారు. కూలీలకు సకాలంలో పనులు, వేతనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామీణ ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని కూలీలకు సూచించారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎంపీటీసీ కంటే రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ కార్యదర్శి పవన్ కుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ సీతారావమ్మ, ఉపాధి కూలీలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విబిజి రాంజీ పథకం ద్వారా గ్రామాభివృద్ధి మరింత వేగవంతం కావాలని అధికారులు, ప్రజాప్రతినిధులు ఆకాంక్షించారు.

# మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలి

### : ఎటపాక సీఐ వి. కృష్ణ
### కన్నాయిగూడెంలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు
### మహిళల భద్రత, రోడ్డు నిబంధనలపై విస్తృత అవగాహన



**ఎటపాక, జూలై 2 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక పోలీస్ స్టేషన్ పరిధిలోని కన్నాయిగూడెం గ్రామంలో గురువారం సాయంత్రం ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వి. కృష్ణ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, గంజాయి వంటి మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగానికి పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మహిళల భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాయని, మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. గ్రామ ప్రజలు పోలీసు శాఖకు సహకరించి నేరాల నివారణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎటపాక పోలీస్ స్టేషన్ సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## డోన్ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేసిన డిఆర్‌ఎం గుప్తా




**గుంతకల్లు జూన్ 2 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్ర ఎస్. గుప్త గురువారం సంబంధిత శాఖాధికారులతో కలిసి డోన్ రైల్వే స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణంతో పాటు ప్రయాణికుల సౌకర్యాలకు సంబంధించిన ఇతర అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అలాగే కొనసాగుతున్న పనుల పురోగతిని సమీక్షించి, స్టేషన్‌లో అందుబాటులో ఉన్న సౌకర్యాలను పరిశీలిం చారు. ప్రయాణికులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడంతో పాటు స్టేషన్ మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేసేందుకు అవసరమైన పలు సూచనలు చేశారు.

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠినచర్యలు అడిషనల్ ఎస్సై సత్యనారాయణ



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం లో, ముఖ్యంగా గేటు సెంటర్ లో ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోయిన, ట్రాఫిక్ కు అంతరాయం కలిగించిన కఠిన చర్యలు తీసుకుంటామని అడిషనల్ ఎస్ఐ సత్యనారాయణ అన్నారు. అడిషనల్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటిసారిగా కాట్రేనికోన గేటు సెంటర్లో వాహనదారులకు, వర్తకులకు అయన సూచనలు ఇవ్వడం జరిగింది. మండలంలో ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన చర్యలు తప్పవని అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు.

## డొంకరాయిలో అభివృద్ధికి శ్రీకారం.. రూ.3.80 లక్షలతో పంట కాలువ పనులు ప్రారంభం!

**రైతులకు సాగునీరు -- కూలీలకు ఉపాధి -- గ్రామాలకు శాశ్వత అభివృద్ధి!**



పోలవరం జిల్లా డొంకరాయి గ్రామంలో రూ.3.80 లక్షల వ్యయంతో పంట కాలువ నిర్మాణ పనులకు ఎంపీటీసీ కరకా వెంకటరమణ శంకుస్థాపన చేశారు. కేంద్ర ప్రభుత్వ "వి బి జి రామ్ జి" పథకం కింద చేపట్టిన ఈ పనులతో సాగునీటి సౌకర్యం మెరుగుపడి రైతులకు ప్రయోజనం చేకూరనుండగా, డొంకరాయి, సింధూవాడ, గంగవాడ, శాంతినగర్, రెడ్డినగర్ గ్రామాల ఉపాధి కార్మికులకు విస్తృతంగా పని అవకాశాలు లభించనున్నాయి.గ్రామసభలో మాట్లాడిన ఎంపీటీసీ కరకా వెంకటరమణ, ఈ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయాభివృద్ధితో పాటు ఉపాధి హామీ బలోపేతం అవుతోందని తెలిపారు. ఉపాధి పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచడంతో పాటు, హక్కుదారు పట్టాలు కలిగిన రైతులకు అదనంగా 50 రోజుల ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. గ్రామాభివృద్ధి, రైతు సంక్షేమం, స్థానిక కూలీల ఆర్థికాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

## చెట్లేజీవం ప్రకృతేప్రాణం!..

**వనజీవి రామయ్య స్ఫూర్తినికొనసాగిద్దాం!..**

**కుమ్మరిసంఘం నాయకులు బి.ఆర్.ఎస్,పార్టీ మండల ఉపాధ్యక్షులు మద్దిరాల చిన్నపిచ్చయ్య!..**



**వి.ఆర్.పురం,జులై2(ప్రజాజ్యోతి ప్రతినిధి)**పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య, జయంతి సందర్భంగా వినమ్ర నివాళి, భూమినిపచ్చగా మార్చడమే జీవిత లక్ష్యంగా భావించి, లక్షలాది మొక్కలను నాటి ప్రకృతి పరిరక్షణకు తన జీవితాన్నే అంకితంచేసిన మహనీయుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య, జయంతి సందర్భంగా, మా హృదయపూర్వక వందనాలు.తెలియజేస్తూ, మొక్కనాటి ఆయనపై ఉన్న మక్కువను చాటు తున్నామని బి.ఆర్.ఎస్,పార్టీ మండల ఉపాధ్యక్షులు,కుమ్మరి సంఘం మండల,నాయకులు,మద్దిరాల చిన్న పిచ్చయ్య,తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. గురువారం,తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చంద్రుగొండ మండలం రావికంపాడు గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలునాటి వాటి రక్షణ బాధ్యతలు కూడా తీసుకోవాలని సూచించారు. మొక్కలు మనిషి జీవితంలో ఎంతో ఉపయోగంగా ప్రాణ వాయువు అందించేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఒక్క మొక్కలక్షల ప్రాణాలకు ఆధారంఅనే సందేశాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి వనజీవి రామయ్యని,ఆయన సేవలు, త్యాగం,పర్యావరణ పరిరక్షణకు ఆయన చూపిన అపారమైన ప్రేమ యుగ యుగాల,పాటు స్ఫూర్తిదాయకంగా నిలిచిపోయని తెలిపారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ ప్రతీ ఒక్కరు,కనీసంఒక్క మొక్కనాటి దానిని రక్షించడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పిద్దామని ఆశాభావం వ్యక్తం చేశారు.చెట్లే జీవం,ప్రకృతే ప్రాణం, వనజీవి రామయ్య స్ఫూర్తితో ముందుకు వెళ్దామని వివరించారు. కుమ్మరిముద్దుబిడ్డ మన మధ్య లేకపోయినా ఆయన స్ఫూర్తి, ప్రకృతిసేవా మన"కుమ్మరి" కులానికి ఎంతోఅత్యున్నతమైన స్థాయికి తీసుకువెళ్లిందని గుర్తు చేసుకున్నారు.ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో కుమ్మరి ముద్దుబిడ్డలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వైద్యుల దినోత్సవం. వైద్యులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**అమలాపురం ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంజాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా కోనసీమ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండి డాక్టర్ కారం రవితేజకి మరియు డాక్టర్ మానసకి శుభాకాంక్షలు తెలియజేసిన ఎస్సీ ఎస్టీ మానిటరింగ్స సభ్యురాలు రజనీ అయినవిల్లి మండలం జనసేన పార్టీ సీనియర్ నాయకులు గుర్రాల రాంబాబు మరియు పోతుకూరు కొండకుదురు ఉమ్మడి పంచాయతీల ఎంపిటిసి సభ్యురాలు గుర్రాల రమాదేవి అమలాపురం పార్లమెంట్ సమాచార సభ్యులు అమలాపురం జనసేన పార్టీ మండల అధ్యక్షులు లింగాలు పండు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష..



**డోను ( ప్రజా జ్యోతి )జూలై 2** నంద్యాల జిల్లా డోన్ టౌన్ లో గురువారం,టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో న్యాయస్థానం కఠిన తీర్పు వెలువరించింది. మద్యం సేవించి వాహనాలు నడిపిన ఇద్దరు వ్యక్తులపై విచారణ జరిపిన కోర్టు, ఒకరికి మూడు రోజుల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.3,000 జరిమానా విధించింది. మరో వ్యక్తికి మూడు రోజుల సాధారణ జైలు శిక్షను ఖరారు చేసింది. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ప్రజల ప్రాణాలకు ముప్పు కలిగించే ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని డోన్ టౌన్ పోలీసులు స్పష్టం చేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## డోన్ ఐటిఐ దగ్గర బస్సు ప్రమాదం,




**డోన్ (ప్రజా జ్యోతి) జూలై 2** నంద్యాల జిల్లా డోన్ నందు ఐటీఐ సమీపంలో ఆర్టీసీ బస్సు ప్రమాదం.యువతిని తప్పించే క్రమంలో ఘటనడోన్ పట్టణంలోని ఐటీఐ సమీపంలో గురువారం ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురైంది. రోడ్డు దాటుతున్న ఓ యువతి ఒక్కసారిగా బస్సుకు అడ్డంగా రావడంతో, ఆమెను తప్పించే ప్రయత్నంలో బస్సు అదుపు తప్పి ప్రమాదానికి గురైనట్లు ప్రాథమిక సమాచారం.అయితే ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు గానీ, రోడ్డు దాటుతున్న యువతికి గానీ ఎలాంటి గాయాలు కాలేదని సమాచారం. ప్రమాదంతో కొద్దిసేపు ఆ ప్రాంతంలో స్వల్ప ట్రాఫిక్ ఇబ్బంది ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బిజెపి సంస్థాగత నిర్మాణం పై మండల కార్యవర్గ సమావేశం



**తాళ్లపూడి, జూలై 2, ప్రజాజ్యోతి న్యూస్** బిజెపి తాళ్లపూడి మండలంఅధ్యక్షులు ఇందుగుల రామకృష్ణ ఆధ్వర్యంలో మండల బిజెపి కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు కొవ్వూరు నియోజకవర్గ ఇంచార్జ్ శెట్టిపల్లి శివ నాగరాజు, చాగల్లు మండల ఇన్చార్జ్ బూసి సురేంద్రనాథ్ బెనర్జీ, ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమం నిర్వహించబడినది. ఈ కార్యక్రమంలో పార్టీ యొక్క సంస్థాగత నిర్మాణం, స్థానిక సంస్థల ఎలక్షన్ కోసం సమాయత్తం, పార్టీ నిర్వహిస్తున్న వారిది కార్యక్రమంలో ప్రజల యొక్క సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు వంటి అంశాలు చర్చించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఎలుగుబంటి బాలకృష్ణ, తిరుమలశెట్టి కృష్ణ, కలిశెట్టి సన్యాసి నాయుడు, జిల్లా కార్యవర్గ సభ్యులు నక్క వెంకటేశ్వరరావు, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు మళ్లీపూడి రాజేష్, మండల ప్రధాన కార్యదర్శి గోకవరపు జితేందర్ రవి, కార్యదర్శి పెన్నాడ సత్యనారాయణ, యువ మోర్చా మండల అధ్యక్షులు ప్రకట సత్యనారాయణ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు ఖిలాని వెంకటరమణ, ఓబీసీ కార్యదర్శి మల్లిమొగ్గలు సత్యనారాయణ, ఓబీసీ కార్యదర్శి పెంటా ప్రభాకర్ రావు, నామా రంగనాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఏపీ ఎమ్మార్పీఎస్ ఈనెల 6న నిర్వహించబోతున్న ఆత్మ గౌరవ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలిరండి.

**ఏపీ ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు డాబా రమేష్..**



**కంబదూరు జూలై 02:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రం నందు ఏపీ ఎమ్మార్పీఎస్ మాదిగల ఆత్మ గౌరవ ర్యాలీ కి సంబంధించిన కర పత్రాలను ఏపీ ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం నియోజక వర్గ అధ్యక్షులు ములకనూరు డాబా రమేష్ ఆధ్వర్యంలో గురువారం విడుదల చేశారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలోని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం నుంచి టీ సర్కిల్ మీదుగా అంబేద్కర్ స్థూపం వరకు ఈ నెల 6న ( జూలై ) నిర్వహించబోతున్న మాదిగల ఆత్మ గౌరవ ర్యాలీ కి భారీ ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని, ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్ట్ లు భర్తీ చేయాలని,ష్యూరిటీ లేకుండా,బ్యాంకు లింకేజ్ లేని రుణాలు ఇచ్చి ఎస్సీలను ఆర్థికంగా ఆదుకోవాలని,విద్య హక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ ల కులాలకు చెందిన ప్రతి విద్యార్థికి పీజీ వరకు విద్యను అందించాలని తదితర డిమాండ్ల సాధన కోసం తలపెట్టిన ఆత్మ గౌరవ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కంబదూరు ఏపీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కిరణ్, ఉపాధ్యక్షుడు గణేష్, దాసంపల్లి రవి, మారుతి,కురాకులపల్లి ముత్యాలప్ప,చెన్నంపల్లి ముత్యాలు, దిలీప్,సాయి తదితరులు కరపత్రాలను ఆవిష్కరించిన వారిలో ఉన్నారు.

# దిగువ నేలటూరు జగనన్న కాలనీ సమీపంలో బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ అనుమతులపై పునర్విమర్శ చేయాలి

**సీపీఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్**



**బ్రహ్మంగారిమఠం - ప్రజాజ్యోతి జూలై 2** మండలం పరిధిలోని దిగువ నేలటూరు ఎస్సీ కాలనీ సమీపంలో గత ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీ ఏర్పాటు చేయబడింది. కాలనీకి ముందు భాగంలో రైతు భరోసా కేంద్రం (ఆర్బీకే) నిర్మించగా, దానికి ఆనుకుని బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు చేసేందుకు అనుమతులు ఇవ్వడం ఎంతవరకు సమంజసమో సంబంధిత అధికారులు ప్రజలకు స్పష్టం చేయాలని సీపీఐ మండల కార్యదర్శి పెద్దుల్లపల్లి ప్రభాకర్ డిమాండ్ చేశారు. దిగువ నేలటూరు సచివాలయానికి 200 మీటర్ల దూరంలో బద్వేలు వెళ్లే రహదారి పక్కన గత ప్రభుత్వంలో జగనన్న కాలనీ ఏర్పాటు చేయడం జరిగింది. అప్పట్లో దాదాపు 70 మందికి అక్కడ ఫ్లాట్లు కేటాయించి ఇంటి పట్టాలు మంజూరు చేసి ఇవ్వడం జరిగింది. అక్కడ ప్రజలకు అనుకూలంగా కరెంటు సరఫరాను కూడా ఏర్పాటు చేయడం జరిగింది . ఆ కాలనీ చుట్టూ ఫెన్సింగ్ వేసి కంచ నాటడం కూడా జరిగింది. ఇవన్నీ జరిగిన కూడా రెవెన్యూ అధికారులు బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్కు ఏ విధంగా అనుమతులు మంజూరు చేశారని ఆయన ప్రశ్నించారు. ప్రస్తుతం దిగువ నేలటూరు గ్రామ ఎస్సీ కాలనీవాసులు ఒక్క ఇంట్లో రెండు మూడు కుటుంబాల నివసిస్తున్నాయని భవిష్యత్తులో ఊరు పెరిగే అవకాశం ఉంది. గనుక వారికి జగనన్న కాలనీ ఆధారం కావున సెల్ టవర్ అక్కడి నుండి తొలగించి మరొకచోట అనుమతులు మంజూరు చేసి నిర్మించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సెల్ టవర్ ఏర్పాటుపై అన్ని నిబంధనలు పాటించారా లేదా అనే అంశంపై అధికారులు సమగ్రంగా పరిశీలించాలని కోరారు. స్థానిక ప్రజల అభిప్రాయాలు తెలుసుకోకుండా, ప్రజా ప్రయోజనాలను పక్కనబెట్టి ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదన్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించి అక్కడే సెల్ టవర్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, సంబంధిత శాఖ అధికారులను కోరారు. ఈ అంశంపై జిల్లా అధికారులు వెంటనే స్పందించి, ప్రజల ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని తగిన నిర్ణయం తీసుకోవాలని, సెల్ టవర్ నిర్మాణం ఆపకపోతే దిగువ నేలటూరు ఎస్సీ కాలనీవాసుల కు అండగా భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళనలో నిర్వహిస్తామని పెద్దుల్లపల్లి ప్రభాకర్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుడిమ సురేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు

## మఠం నూతన మేనేజర్ పి.పి.ఎన్. ప్రసాద్‌కు ఘన సన్మానం




**బ్రహ్మంగారిమఠం, - ప్రజా జ్యోతి జూలై 2** మండల కేంద్రంలోని శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నూతన మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.పి.ఎన్. ప్రసాద్‌ను మండల టీడీపీ నాయకులు, కాపునాడు మండల అధ్యక్షుడు ఆకుల వినోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆకుల వినోద్ కుమార్ మాట్లాడుతూ, మఠం అభివృద్ధి, భక్తులకు మెరుగైన సేవలు అందించే దిశగా నూతన మేనేజర్ పి.పి.ఎన్. ప్రసాద్ సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించాలని ఆకాంక్షించారు. దీనికి స్పందించిన పి.పి.ఎన్. ప్రసాద్, మఠాధిపతుల ఆశయాలకు అనుగుణంగా భక్తులకు ఉత్తమ సేవలు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు.

## గ్రామీణాభివృద్ధికి వీబీజీ రామ్ జీ సరికొత్త వారధి - ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విప్ గౌరవ శాసన సభ్యులు ముమ్మిడివరంశ దాట్ల సుబ్బరాజు



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఉద్దేశించిన వీబీజీ రామ్ జీ పథకం ప్రారంభ కార్యక్రమం కాట్రేనికోనమండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెంపొందించడం, మౌలిక సదుపాయాలు కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం వీబీజీ రామ్ జీ పథకం ప్రధాన లక్ష్యం అన్నారు. గ్రామాల్లో నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, రోడ్లు, తాగునీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ఈ పథకం ద్వారా అధిక ప్రాధాన్యత లభిస్తుందని తెలిపారు. కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ అభివృద్ధిని ప్రధాన ఎజెండాగా తీసుకుని ప్రజలకు నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాయని స్పష్టం చేశారు. గ్రామాల స్వరూపం మార్చేందుకు ప్రతి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ఢ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## శంకుపర్తి భూములపై విచారణకు రెవెన్యూ శాఖముమ్మరి చర్యలు.



**అనంతగిరి మండలం. జూలై 2. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు. మండలం గుమ్మ కోట పంచాయతీ. సంకుపర్తి గ్రామ రైతుల భూములు అన్యాయంగా కబ్జాకు గురై అక్రమ రిజిస్ట్రేషన్లు చేసి మోసగించున్నారని. అనంతగిరి మండల జనసేన పార్టీ అధ్యక్షుడు మురళి. రైతులు కలిసి అల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్కు ఫిర్యాదు చేయగా వారం రోజుల్లో విచారణ ప్రారంభించి విచారణ నివేదిక తక్షణం అందజేయాలని అనంతగిరి ఎమ్మార్వో కు జాయింట్ కలెక్టర్ ఆదేశించడంతో తక్షణ విచారణ చేపట్టేందుకు రెవెన్యూ శాఖ ముమ్మర చర్యలు చేపట్టేందుకు సనహాలు జరుపుతున్నట్లు సమాచారం. విచారణ చేపట్టిన అనంతరం వాస్తవాలు రుజువైతే కబ్జాకు గురైన భూములను రైతులకు అప్పగించే అవకాశాలు ఉన్నాయి.

## పిక్కిలి మారెన్న సేవలు మరువలేనివి



**బేతంచెర్ల: జూలై 2,(ప్రజా జ్యోతి)** బేతంచెర్ల మండల పరిధిలోని ముద్దవరం గ్రామంలో గుడి, బడి, స్మశాన వాటిక అభివృద్ధికి విశేషంగా తోడ్పాటు అందించిన రిటైర్డ్ విద్యుత్ ఫోర్‌మన్ పిక్కిలి మారెన్న సేవలు మరువలేనివని వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిక్కిలి తిమ్మగురుడు అన్నారు. గురువారం గ్రామానికి చెందిన రిటైర్డ్ విద్యుత్ ఫోర్‌మన్ పిక్కిలి మారెన్న (78) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయన మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. సొంత గ్రామంపై అపారమైన మమకారంతో గుడి, బడి, స్మశాన వాటిక అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. గ్రామాభివృద్ధికి ఆయన చేసిన కృషి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# పవన్ కళ్యాణ్‌పై అనుచిత వ్యాఖ్యలు : బొజ్జ ఐశ్వర్యపై చర్యలకు కాట్రేనికోన పోలీస్ స్టేషన్ ముట్టడి




**కాట్రేనికోన, ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్‌పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైస్సార్సీపీ) నాయకురాలు బొజ్జ ఐశ్వర్యపై వెంటనే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ వీర మహిళలు, నాయకులు మరియు కార్యకర్తలు కాట్రేనికోన పోలీస్ స్టేషన్‌ను భారీ ఎత్తున ముట్టడించి అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి నేతృత్వం వహించిన ముమ్మిడివరం మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఓగూరి భాగ్యశ్రీ విలేకరులతో మాట్లాడుతూ, పవన్ కళ్యాణ్ ఒక ప్రాంతానికి, కులానికి లేదా మతానికి పరిమితమైన వ్యక్తి కాదని, కోట్లాది మంది ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న గొప్ప ప్రజానాయకుడని, అలాంటి రాజ్యాంగబద్ధమైన ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తిని తక్కువ చేసి మాట్లాడే అర్హత గానీ, స్థాయి గానీ బొజ్జ ఐశ్వర్యకు లేవని తీవ్రంగా మండిపడ్డారు. పల్లంకుర్రు గ్రామం తన అమ్మమ్మ ఇల్లు అని చెప్పుకుంటూ తిరుగుతున్న ఆమె సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తోందని, పోలీసులు వెంటనే స్పందించి ఆమె ఎక్కడున్నా గుర్తించి తక్షణమే అరెస్ట్ చేయాలని కోరారు. ఒకవేళ పోలీసులు ఈ విషయంలో ఉదాసీనంగా వ్యవహరించి, చట్టపరమైన చర్యలు తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా తమ నిరసనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ ఆందోళనలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, వీర మహిళలు, క్రియాశీల కార్యకర్తలు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని, బొజ్జ ఐశ్వర్యకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను గట్టిగా వినిపించారు.

# వీబీ-గ్రామ్-జీ ఉపాధి హామీ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పీ విపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరి





**కంబదూరు జూలై 02:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల పరిధిలోని ఒంటారెడ్డిపల్లి గ్రామంలో గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వీభీ – గ్రామ్ – జీ ఉపాధి హామీ పథకాన్ని , శ్రామికుల తో కలసి ఎంపీడీవో సూర్య నారాయణ, మాజీ జడ్పీ విపక్ష నేత కరణం రామ్మోహన్ చౌదరిలు మట్టి పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ కూలీలకు పారదర్శకంగా పని కల్పించి, సకాలంలో కూలీ ఖాతా కు నగదు జమ చేయడానికోసం వినూత్న పథకానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఆయన అన్నారు. గతంలో ఉపాధిహామీ పనులలో జరిగిన అవకతవకలను నియంత్రించడానికోసం ఆన్లైన్ విధానం లో శ్రామికుల ముఖ హాజరు కు ప్రణాళికలను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించాయని ఆయన పేరొన్నారు. జాబ్ కార్డ్ కలిగిన ప్రతి కుటుంబానికి 125 రోజులు పని కల్పించాలని, ఆ చట్టంలో పొందుపరిచారని ఆయన కూలీలకు వివరించారు. అదేవిదంగా గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం ఉపాధి నిధులను దుర్వినియోగం కానివ్వకుండా సక్రమంగా వినియోగించాలని ,ఆ దిశగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని ఆయన సూచించారు.వలస నివారణ కోసం తలపెట్టిన ఈ పథకాన్ని నిర్వీర్యం కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

# కృష్ణపట్నం గిరిజన విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీ.



**ముత్తుకూరు, జూలై 2 (ప్రజా జ్యోతి)** మండలంలోని కృష్ణపట్నం గ్రామపంచాయతీ దిబ్బ మీద గిరిజన కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు చెందిన పేద గిరిజన విద్యార్థిని విద్యార్థులకు స్టీల్ కంచాల తో పాటు గ్లాసులు పంపిణీ కార్యక్రమాన్ని దాతలు బుధవారం స్కూలు ప్రాంగణంలో చేశారు. గోపాలపురం గ్రామానికి చెందిన గాలి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు గాలి మనోజ్, శ్రావణి దంపతులు సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. ఉపాధ్యాయులు దాత కుటుంబానికి ఘన స్వాగతం పలికారు. స్థానిక మాజీ ఎంపీటీసీ కారం చేటి శివరామ ప్రసాద్ శర్మ సమక్షంలో గిరిజన విద్యార్థులకు ఈ వస్తువులు అందజేశారు. మధ్యాహ్నం భోజనం చేసేటప్పుడు పేద పిల్లలు కంచాల లేక ఇబ్బందులు పడుతుండగా ఉపాధ్యాయుల విజ్ఞప్తి మేరకు మాజీ ఎంపీటీసీ కారంచేటి ప్రత్యేక దృష్టి పెట్టి దాతలు సహకారంతో వీటిని పంపిణీ చేయించారు. అనంతరం దాత శ్రావణి మాట్లాడారు. గిరిజన పాఠశాల విద్యార్థులు బాగా చదువుకోవాలని అన్నారు. కష్టపడి చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందని తెలియజేశారు. చదువు చాలా ప్రధాన ఉద్దేశం అనే విషయాన్ని స్పష్టంగా తెలియపరిచారు. గిరిజన పాఠశాలకు ఇంకా సాయం చేస్తామని దాత అన్నారు. మాజీ ఎంపిటిసి కారం చేటి మాట్లాడుతూ పాఠశాలకు త్రాగునీటి సౌకర్యం కొరత ఉందన్నారు. అధికారులు ఈ విషయాన్ని పరిశీలించి త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. విద్యార్థులకు గాలి కుటుంబం అండగా నిలవడం సంతోషంగా ఉందని మాజీ ఎంపిటిసి పేర్కొన్నారు. పరిశ్రమలు కూడా మరింతగా ముందుకు వచ్చి గిరిజన విద్యార్థులకు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామస్తులు తొండమనాటి నాగరాజు, గిరిజన నాయకులు రామారావు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మూడు నెలల్లో రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రూ. 65.87 కోట్లు ఆదాయం

**– పొందూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా రూ. 6.30 లక్షల ఆదాయం**


**– 2026 – 27 ఆర్థిక సంవత్సరంలో రూ. 209 కోట్ల ఆదాయం లక్ష్యం**

**– జిల్లా రిజిస్ట్రార్ సంజీవయ్య**

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**శ్రీకాకుళం జిల్లాలో ఏప్రిల్ 1 నుండి జూన్ 30 వరకు రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా మూడు నెలల్లో 2026 – 27 ఆర్థిక సంవత్సరానికి రూ. 65.87 కోట్ల రాబడిని సాధించిందని జిల్లా రిజిస్ట్రార్ సంజీవయ్య తెలిపారు.పొందూరు మండల కేంద్రంలో స్థానిక సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలన్నీ సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ నుండి జూన్ వరకు జిల్లాలో మూడు నెలల కాలానికి రిజిస్టేషన్ శాఖ కమిటీషన్ రూ. 72.25 కోట్ల లక్ష్యాన్ని నిర్దేశించగా 92.35 శాతం తో 65.87 కోట్లు వసూలు చేయడం జరిగిందన్నారు. 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల పరిధిలో ఈ ఆదాయాన్ని సాధించడం జరిగిందన్నారు. జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయాల ద్వారా 2026–27 ఆర్థిక సంవత్సరానికి రూ. 209 కోట్ల లక్ష్యం నిర్దేశించడం జరిగిందన్నారు. పొందూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా రూ. 6.30 లక్షల ఆదాయం సాధించిన సిబ్బందిని అభినందించారు.

**పూర్తిస్థాయి పత్రాలు లేకుండా రిజిస్ట్రేషన్లపై చర్యలు**

– పూర్తిస్థాయి ఆస్తి పత్రాలు లేకుండా కేవలం 1బి ఆధారంగా చేస్తున్న తప్పుడు రిజిస్టేషన్లు జరిగిన విషయాన్ని జిల్లా రిజిస్ట్రార్ ముందు పలువురు ప్రస్తావించారు. దీనికి ఆయన స్పందించి పత్రాలు లేకుండా కేవలం 1 బీ తో రిజిస్టేషన్లు చేయడం నిబంధనలకు విరుద్ధమని అటువంటి రిజిస్ట్రేషన్ల పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఆనుకుని ఉన్న సోషల్ క్లబ్ స్థలంపై ఉన్న వివాదం పై వివరాలు సేకరించారు. అనంతరం సోషల్ క్లబ్ స్థలాన్ని పరిశీలించారు. జిల్లా రిజిస్ట్రార్ తో పాటు సబ్ రిజిస్ట్రార్ ఎం రవి శంకర్ ప్రసాద్ టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , మాజీ ఎంపీటీసీ కోరుకొండ సాయికుమత్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ సంతోష్ కుమార్ , సిబ్బంది పాల్గొన్నారు.



## డి.అగ్రహారం ఎస్టీ కాలనీలో పర్యటించిన టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి జూలై 2** మండల పరిధిలోని రేకులకుంట పంచాయతీ డి. అగ్రహారం గ్రామంలోని ఎస్టీ కాలనీలో కడప జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు కానాల మల్లికార్జున రెడ్డి గురువారం పర్యటించారు.ఈ సందర్భంగా కాలనీలోని ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.శ్రీవాణి ట్రస్ట్ ద్వారా నూతనంగా నిర్మించబోయే రాములవారి దేవాలయ నిర్మాణం,గ్రామంలో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం తదితర మౌలిక వసతులపై గ్రామస్తులు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు.గ్రామాభివృద్ధికి సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని కానాల మల్లికార్జున రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం లో టీడీపీ కార్యకర్తలు రామచంద్ర, పెరుగు నాగేంద్ర, పుటాల శివయాదవ్, చంద్ర ఓబుళనాయుడు, ప్రభాకర్ తధితరులు పాల్గొనడం జరిగింది.

## జి.రామ్.జి. చట్టం అమలు భారతదేశ గ్రామీణాభివృద్ధి ప్రస్థానంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది..

**:–మండల అభివృద్ధి అధికారి జి.స్వర్ణలత**

**:–పల్లెలో ప్రతికార్మికుడి రోజు ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశ్యం జీ.రామ్.జీ పథకం.... మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు**

**:–2047 వికసిత భారత్ లక్ష్యంగా దేశాన్ని ఒక అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి భారత ప్రభుత్వం రూపొందించిన ఒక ప్రతిష్టాత్మకమైన ప్రణాళిక జీ.రామ్.జీ ....టిబిపి చైర్మన్ టిప్పుసుల్తాన్ సింగిల్ విండో చైర్మన్ వెంకటపతిరాజు**



**కౌతాళం, జులై 02 ప్రజా జ్యోతి** నిన్నటి 01/07/2026 నుండి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన ఉపాధి హామీ పథకంను జీ రామ్ జీ పథకంగా పేరు మారుస్తూ ప్రతి ఉపాధి హామీ కార్మికుడికి 100రోజుల 125 రోజులు ఉపాధి కల్పిస్తూ దీనికి చట్టబద్ధత చేస్తూ దీని ద్వారా ప్రతి ఒకరికి ఆర్థికంగా మేలు చేస్తూ,సుస్థిర ఉపాధి అవకాశాలు కల్పించడం,ఇది మన దేశం స్వాతంత్రం 2047 నాటికి 100ఏళ్ల పూర్తి సందర్భంగా దేశాన్ని ఒక అభివృద్ధి చెందిన మరియు ఆర్థిక శక్తిగా నిలుపుతూ,2047 వికాసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తుంది అని దీనికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయం చేస్తూ ముందుకెళ్తాయని దీనికి గ్రామీణ ప్రాంతాల నుండే ప్రోత్సహకం ఇవ్వాలని దీనికి మనందరం కలిసి వికాసిత్ భారత్ కు కృషి చెయ్యాలని ఈరోజు జరిగిన మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ నందు నిర్వహించిన కార్యక్రమములో మా కూటమి నాయకులతో కలిసి పాల్గొనడం జరిగినది.ఈ కార్యక్రమములో రామలింగ,కురువ వీరేష్,డా"రాజనందు,ముకన్న, సిద్దయ్య, వెంకటేష్, గొట్టయ్య,మారెప్ప,భీమేశ్,కృష్ణ, నాగలింగ మొదలగు ఏపిఓ కృష్ణమూర్తి స్వామి, ఈ.సి రఫీ మొదలగు వారు పాల్గొనడం జరిగినది.

## క్షతగాత్రులను పరామర్శించిన గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి



**గుంతకల్లు జూలై 2 (ప్రజా జ్యోతి):** బుధవారం పాత కొత్త చెరువు గ్రామానికి చెందిన పోలికి గిత్తన్న కుటుంబ సభ్యులు సొంత పనిమీద ఇతర గ్రామానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో నరసాపురం టోల్‌గేట్ సమీపంలో వారి ఆటోను కారు ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో గిత్తన్న గారి కుటుంబ సభ్య లు మొత్తం 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నారని తెలుసుకున్న గుంతకల్లు మండల ఇన్చార్జ్ గుమ్మనూరు నారాయణ స్వామి ఆసుపత్రికి వెళ్లి క్షతగాత్రులను పరామర్శిం చారు. వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, బాధితులకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, బాధిత కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని గుమ్మనూరు నారాయణస్వామి భరోసా కల్పించారు.

## పెద్దపేటలో వీబీజీ రామ్‌జీ పనులకు ప్రారంభోత్సవం



**బూర్జ::ప్రజాజ్యోతి న్యూస్** మండలం పరిధిలో పెద్దపేట గ్రామంలో వీబీజీ రామ్‌జీ పథకం కింద చేపట్టనున్న అభివృద్ధి పనులను గురువారం ఏపీ మార్క్‌ఫెడ్ డైరెక్టర్ ఎ. రామకృష్ణ నాయుడు రాష్ట్ర డైరెక్టర్, ఏపీఓ రవికుమార్ ప్రారంభించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఈ పనులు ఉపయోగపడతాయని వారు పేర్కొన్నారు. పనులు నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండీవో తిరుపతి రావు, ఈసీ నారాయణమూర్తి, మండల ఎన్ఆర్ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వేతనదారులు పాల్గొన్నారు

# మెలియాపుట్టి మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్......

( స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ) ఓటర్ల లిస్టు వెరిఫికేషన్ ప్రక్రియ....



**మెలియాపుట్టి (ప్రతినిధి)పి రవికుమార్ రెడ్డిప్రజా జ్యోతి జూలై 02 :** ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో భాగముగా రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు మరియు మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతి ఆదేశాల మేరకు మెలియాపుట్టి మండలంలోని ముకుందపురం, గేదెల పోలూరు, దీనబందపురం,మెలియాపుట్టి గ్రామపంచాయతీలో ఎస్ ఐ ఆర్ ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియలో భాగముగా బి ఎల్ ఓ బి ఎల్ ఎ కలిసి ఇంటిముదేషన్ ఫారములు ఇవ్వడం జరుగుతున్నది. పై కార్యక్రమంలో పాతపట్నం నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు ఏనుగుతల సూర్యం అదే విధంగా ఇప్పిలి నారాయణరావు రాష్ట్ర వైఎస్సార్ టి యు సి జాయింట్ సెక్రెటరీ, మెండ సింహాచలం పాతపట్నం నియోజకవర్గం ఇంటలెక్చువల్ కమిటీ అధ్యక్షులు , మండల బూత్ కమిటీ అధ్యక్షులు ఁ మండల వైయస్సార్సీపి యూత్ అధ్యక్షుడు పరపటి రవికుమార్ రెడ్డి, వైఎస్ఆర్సిపి కార్యకర్తలు పాల్గొని ఓటర్లకి అవగాహన కల్పించడం జరిగింది.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు మండల కేంద్రంలో స్థానిక అగ్రహారం వీధిలో ఉన్న శ్రీ సత్యసాయి మందిరంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. విశాఖపట్నం శంకర్ ఫౌండేషన్ సౌజన్యంతో శ్రీ భగవాన్ సత్య సాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణ ప్రజలతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు తరలివచ్చి ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకున్నారు డాక్టర్ దీపిక 99 మందికి పరీక్షలు నిర్వహించగా 53 మందికి ఉచిత కంటి ఆపరేషన్ కొరకు బస్సులో ఉచితంగా ఆసుపత్రికి తరలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి రామచంద్ర రవి ,సీనియర్ మేనేజర్ ఎన్ అప్పలరాజు , క్యాంపు కోఆర్డినేటర్ ఎం సాయికుమార్ ,సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దున్నా రాధాకృష్ణ,సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

- పోలీసులకు డీఐజీ ఆదేశం
- రికార్డులను పరిశీలించిన డీఐజీ గోపీనాథ్ జెట్టి
- పాల్గొన్న ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, పోలీస్ అధికారులు



**ఆమదాలవలస,ప్రజాజ్యోతి న్యూస్ :**పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డీఐజీ గోపీనాథ్ జెట్టి ఆదేశించారు. గురువారం ఆయన ఆమదాలవలస పోలీస్ స్టేషన్‌ను సందర్శించి వార్షిక తనిఖీలు చేపట్టారు. స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన ఆయన, పరిసరాల పరిశుభ్రతపై అధికారులకు పలు సూచనలు చేశారు. నేరాల అదుపునకు కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికే పోలీస్ సిబ్బంది క్రమశిక్షణ తో విధులు నిర్వహించాలని సూచించారు. డ్రగ్స్ ,సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. నేరాల నియంత్రణ పై సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని ,చట్టవ్యతిరేక కార్యకలాపాలపై అప్రమత్తంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ మహేశ్వర్ రెడ్డి, ఇన్‌చార్జి సీఐ బి. శ్రీనివాసరావు, ఎస్సై బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## లోకో పైలట్లు, గార్డులు తగినంత విశ్రాంతి తీసుకోని ఆరోగ్యాన్ని కాపాడుకోండి



**గుంతకల్లు జూలై 2 (ప్రజా జ్యోతి):** లోకో పైలట్లు, గార్డులు పనిలో అలసట లేకుండా తగినంత విశ్రాంతి తీసుకోని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్రశేఖర్ గుప్తా రన్నింగ్ సిబ్బందికి తెలియజేశారు. గురువారం గుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ చంద్ర ఎస్. గుప్త డోన్‌లోని రన్నింగ్ రూమ్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వంటగదిని పరిశీలించి, సిబ్బందికి అందిస్తున్న ఆహార నాణ్యత ను సమీక్షించారు. అలాగే వినియోగిస్తున్న ఆహార పదార్థాల ప్రమాణాలను ధృవీకరించి, రన్నింగ్ రూమ్ లోని వసతి వినియోగ స్థితిని కూడా పరిశీలించారు. అనంతరం డీఆర్ఎం రన్నింగ్ సిబ్బందితో సమావేశమై వారితో ముఖాముఖి చర్చ నిర్వహించారు. ఈ సందర్భం గా తగినంత విశ్రాంతి తీసుకో వడం, మంచి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో ముఖ్యమని ఆయన సూచించారు. ప్రయాణికుల భద్రత మరియు రక్షణను నిర్ధారించేందుకు సిబ్బంది ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, అప్రమత్తంగా ఉండేలా తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసు కోవాలని ఆయన సూచించారు.

# వేతనదారులకు మెరుగైన వేతనాలు కల్పించడమే లక్ష్యం

– బీవీజీ రామ్ జీ పథకాన్ని ప్రారంభించిన టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్, ఎంపిడిఓ ఎస్ వాసుదేవ రావు







**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో ఎన్డీఏ ప్రభుత్వం ఉపాధి వేతనదారులకు మెరుగైన వేతనాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎన్.ఆర్.జి. ఈ.ఎస్ స్తానంలో వివీజీ రామ్ జీ పథకం పథకాన్ని తీసుకువచ్చారని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , ఎంపిడిఓ ఎస్ వాసుదేవ అన్నారు. మండల కేంద్రంలో గజ్జలవాని చెరువులో పథకం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ కనీస వేతనం గా రూ. 300 నిర్ధారించడంతో వేతనదారులకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఈ పథకంతో మెరుగైన ఫలితాలు సాధించడానికి సిబ్బంది కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ,పట్టణ పార్టీ అధ్యక్షులు అనకాపల్లి చిన రంగ డిప్యూటీ ఎంపిడిఓ దుంపల అప్పన్న ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నడం

# విద్యార్థులకు నాణ్యతతో కూడిన పోషకాహారం అందించాలి

ప్రజలకు సకాలంలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలి

ఆహార భద్రత విషయంలో నిర్లక్ష్యానికి తావులేదు -- ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి







**హొళగుంద,జూలై 2,ప్రజా జ్యోతి న్యూస్ -**విద్యాసంస్థలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన,పోషక విలువలు ఉన్న ఆహారాన్ని తప్పనిసరిగా అందించాలని ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ ప్రతాప్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఈ సందర్భంగా గురువారం హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, హెబ్బటం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆయన సందర్శించి విద్యార్థులతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండల కేంద్రమైన హోళగుంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కేజీబీవీ పాఠశాల, అంగన్వాడి సెంటర్, డీలర్ షాపులను సందర్శించి గ్రామ ప్రజలతో సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి నిత్యావసర సరుకులు సకాలంలో, ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. హొళగుంద మండలంలో ప్రభుత్వ ఆహార భద్రత, ప్రజా పంపిణీ వ్యవస్థ, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, హాస్టళ్లలో ఆహార నాణ్యత తదితర అంశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్న ప్రతి పథకం పారదర్శకంగా, సమర్థవంతంగా అమలవ్వాలని, ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.రేషన్ దుకాణాల ద్వారా బియ్యం, పప్పులు, చక్కెర, ఇతర నిత్యావసర సరుకులు సరైన పరిమాణంలో, నిర్ణీత తేదీల్లో ప్రజలకు అందేలా చూడాలని సూచించారు. పంపిణీ ప్రక్రియలో ఎలాంటి అక్రమాలు, అవకతవకలు, ఫిర్యాదులు తలెత్తకుండా నిరంతర తనిఖీలు నిర్వహించాలని, ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి వారి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వంటశాలల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, నిల్వ చేసే ఆహార పదార్థాల ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. పిల్లల ఆరోగ్యంతో రాజీ పడే పరిస్థితులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని స్పష్టం చేశారు.ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సేవలు చేరేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో హొళగుంద తహసీల్దార్ ఎం. లక్ష్మీరాజు, డిప్యూటీ తహసీల్దార్ నిజాముద్దీన్, సివిల్ సప్లైస్ డిప్యూటీ తహసీల్దార్ దీపా, ఆర్ఐ మహేష్ గౌడ్ తదితర అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో మండలంలోని ప్రజా పంపిణీ వ్యవస్థ, రేషన్ సరుకుల పంపిణీ, విద్యార్థుల ఆహార నాణ్యత, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.

# వికసిత్ భారత్ రోజ్‌గార్ అజీవిక మిషన్ ప్రారంభం

ఉపాధి హామీ పనిదినాలు 125 రోజులకు పెంపు: ఎమ్మెల్యే కూన రవికుమార్









**ఆమదాలవలస::: ప్రజా జ్యోతి** గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి, కూలీల సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా పనిచేస్తున్నాయని ఆమదాలవలస నియోజకవర్గ శాసనసభ్యులు కూన రవికుమార్ పేర్కొన్నారు. గురువారం ఆమదాలవలస మండలం సైలాడ గ్రామంలో “వికసిత్ భారత్ – రోజ్ గార్ అజీవికా మిషన్” పథకాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని స్పష్టం చేశారు. గ్రామీణ పేదలకు మరింత ఆర్థిక భరోసా కల్పించేందుకు, ఉపాధి హామీ పనిదినాలను ఇప్పటివరకు ఉన్న 100 రోజుల నుంచి 125 రోజులకు పెంచినట్లు ఆయన వెల్లడించారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ ప్రాంతాల్లోని కూలీలకు, కార్మిక కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని ఎమ్మెల్యే వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పెద్ద సంఖ్యలో గ్రామీణ మహిళలు, కూలీలు పాల్గొన్నారు.

# రూ.3 లక్షలతో 140 మొక్కలు నాటిన భక్తుడు



**బేతంచెర్ల: జూలై 2,(ప్రజా జ్యోతి)**బేతంచెర్ల మండల పరిధిలోని వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పర్యావరణ పరిరక్షణకు ఓ భక్తుడు తన వంతు సేవగా మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచాడు.నంద్యాల పట్టణానికి చెందిన చాకలి సోమన్న కుటుంబ సభ్యులతో కలిసి గత ఏడాది నుంచి ఈ ఏడాది వరకు సుమారు రూ.3 లక్షలు వెచ్చించి కాకినాడ నుంచి 140 మొక్కలను తెప్పించి ఆలయ ఆవరణలో నాటారు. మర్రి, జువ్వి, మామిడి తదితర వృక్షాలను నాటడమే కాకుండా, వాటి సంరక్షణ బాధ్యతను కూడా స్వయంగా చేపట్టారు.తరచూ ఆలయానికి వచ్చి మొక్కలను పరిశీలిస్తూ, అవసరమైన ఎరువులు వేయడం, నీరు అందించడం వంటి చర్యలతో వాటి పెరుగుదలకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు భక్తుడు సోమన్న తెలిపారు. పచ్చదనమే భవిష్యత్ తరాలకు అమూల్యమైన సంపద అని, ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కనైనా నాటి సంరక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆలయ ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపేందుకు ఆయన చేస్తున్న సేవను భక్తులు, స్థానికులు అభినందిస్తూ, పర్యావరణ పరిరక్షణలో ఇలాంటి కార్యక్రమాలు మరెందరికో స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## తప్పును కప్పి పుచ్చుతున్న అధికారులు


**కుక్కునూరు,ప్రజా జ్యోతి,జులై : 2** కుక్కునూరు మండలంలో ఉపాధి హామీ నిధులు గోల్ మాల్ అవుతున్నాయి.తొండిపాక పంచాయతీలో పనిచేయకుండానే నిధులు స్వాహా అయ్యాయి.ఈ విషయం మరవక ముందే మరో పంచాయితీలో ఉపాధి నిధుల అక్రమాలు బయటికి వచ్చాయి.మండలంలోని వింజరం పంచాయితీలో స్పష్టంగా బయటపడింది. పంచాయితీలో గల చాకలి చెరువు రెనోవేషన్ పేరుతో లక్షల రూపాయలు బిల్లు చేసినా, గ్రౌండ్‌లో పని జాడలే లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు.చకలి చెరువు రెనోవేషన్‌కు రూ. 9.16 లక్షలు శాంక్షన్ కాగా,అందులో సగం పైగా నిధులు స్వాహా అయ్యాయి.కానీ చెరువు వద్ద ఎలాంటి రెనోవేషన్ జరగలేదు.ఈ విషయాన్ని కళ్ళకు కట్టినట్టు చూపెట్టడం కోసం ఏపీఓ ను,ఫీల్డ్ అసిస్టెంట్ ను చెరువు వద్దకు తీసుకువెళ్లగా ఆశ్చర్యపోతు గుటకలు వేశారు.జరిగిన తప్పుని కప్పిపుచ్చేకునే ప్రయత్నంలో ఇటీవల డోజర్ ట్రాక్టర్ తీసుకొచ్చి చెరువు కట్టపై మట్టి నెట్టించారు.డోజర్ ట్రాక్టర్ గుర్తులు,కొత్తగా నెట్టిన మట్టి దిబ్బలు ఇప్పటికీ అక్కడ కనిపిస్తున్నాయి.ఇది జరిగిన పనికి సాక్ష్యం కాదు,జరగని పనిని కప్పిపుచ్చే ప్రయత్నానికి సాక్ష్యం అని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే చాకలి చెరువు వద్ద క్షేత్ర విచారణ చేసి,పని జరగకుండా బిల్లు చేసిన అధికారులు,సిబ్బంది ఫై క్రిమినల్ కేసు నమోదు చేసి లక్షల ప్రజాధనాన్ని రికవరీ చేయాలని వింజరం గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు.

## దేవరగట్టులో జూలై 11 నుంచి వరుణ యాగం

**బెల్డోన రామనాథ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహణ**



**హొళగుంద,జులై :02, ప్రజా జ్యోతి న్యూస్ -** కర్నూలు జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వర స్వామి సన్నిధిలో ఈ నెల 11, 12, 13 తేదీల్లో మూడు రోజులపాటు భారీ 'వరుణ యాగం' నిర్వహించనున్నట్లు టీబీ డ్యాం రైతు సంఘం గౌరవ అధ్యక్షులు, మాజీ ఎల్ఎల్సీ డిస్ట్రిబ్యూటర్ వన్ చైర్మన్ సమ్మతగేరి తప్పెట రామిరెడ్డి గురువారం ప్రకటించారు. ప్రముఖ పండితులు బెల్డోన రామనాథ శాస్త్రి చేతుల మీదుగా జరిగే ఈ మహా యాగాన్ని "వర్షాలు సమృద్ధిగా కురిసి చెరువులు నిండాలి, పంటలు ఏపుగా పండాలి, రైతన్న ముఖంలో చిరునవ్వు వెల్లివిరియాలి" అనే సంకల్పంతో ఈ యాగం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని యాగాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఎక్సైజ్ సీఐ



**డోన్, జూలై 2 ,(ప్రజాజ్యోతి)**డోన్ నియోజకవర్గ నూతన ఎక్సైజ్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన వేణుగోపాల్ రెడ్డి గురువారం డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు పూల బుకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలో ఎక్సైజ్ శాఖ పరిధిలో చేపట్టాల్సిన చర్యలు, శాఖ పనితీరుకు సంబంధించిన పలు అంశాలపై స్వల్పంగా చర్చించారు. నూతన బాధ్యతల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. వారి వెంట ఎక్సైజ్ ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## గంగులకుంట కేశవ రెడ్డిని పరామర్శించిన వైకాపా జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి



**గుంతకల్లు జూలై 2 (ప్రజా జ్యోతి):** తాడిపత్రిలో ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత గంగులకుంట కేశవ రెడ్డి పై ప్రత్యర్థుల దాడిలో తీవ్రంగా గాయపడిన కేశవరెడ్డి ని తాడిపత్రిలో నివాసం ఉంటున్న తన స్వగృహానికి వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్ గోవింద నాయక్, సీనియర్ నాయకులు సోమిరెడ్డి, పంచాయతీరాజ్ నియోజకవర్గ అధ్యక్షులు తిక్క స్వామి, పోలింగ్ బూత్ రాష్ట్ర కార్యదర్శి కందుల వినోద్ రెడ్డి, రైతు విభాగం బాబురావు, వాలంటరీ అధ్యక్షులు బోయ పవన్ కుమార్, వెంకటం పల్లి గోపాల్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ శాంత, కసాపురం శ్రీకాంత్,విజయ్ తదితరులు వెళ్లి పరామర్శించారు.

## నాభూమికబ్జాకు.దోపిడీకు గురి కాలేదు రైతు సారసద్దు వెల్లడి.



**అనంతగిరి మండలం. జూలై 2. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్ .**అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం భీంపూలు పంచాయితీ. సరియాపల్లి గ్రామానికి చెందిన సారసద్దు అనే గిరిజన రైతుకు సంబంధించిన భూమినిహిటోరియా సంస్థ. స్థానిక నాయకులు కుమ్మక్కై కబ్జాకు పాల్పడ్డారనే కొందరు వ్యక్తులు చేసిన ఆరోపణలో వాస్తవం లేదని నా భూమి కబ్జాకు. దోపిడీకు గురి కాలేదని ప్రస్తుతం సాగులో ఉన్నానని రైతు సారసద్దు వెల్లడించారు. వాస్తవాలు తెలుసుకోవాలని గుర్తు చేశారు.

# అన్నదాతకు అండగా కూటమి సర్కార్

**లక్ష్మీపురంలో 90% సబ్సిడీతో వరి విత్తనాల పంపిణీ**

**రైతులకు విత్తనాలు అందజేసిన టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కణితి మధు**



**ఎటపాక, జూలై 2 (ప్రజాజ్యోతి):**ఎటపాక మండలంలోని లక్ష్మీపురం సచివాలయ పరిధిలో రైతులకు 90 శాతం సబ్సిడీతో వరి విత్తనాల పంపిణీ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కణితి మధు రైతులకు వరి విత్తనాల మూటలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కణితి మధు మాట్లాడుతూ, రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అందులో భాగంగా 'అన్నదాత సుఖీభవ' పథకం ద్వారా ప్రతి రైతు కుటుంబానికి ఏటా రూ.20 వేల ఆర్థిక సాయం అందజేస్తూ వ్యవసాయ రంగానికి భరోసా కల్పిస్తోందని తెలిపారు. వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు ఆధునిక సాగు విధానాలపై వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, పథకాలను రైతులు సద్వినియోగం చేసుకుని అధిక దిగుబడులు సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం సచివాలయ సిబ్బంది, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఈనెల 6న నిర్వహించబోతున్న మాదిగల ఆత్మ గౌరవ ర్యాలీకి పెద్ద ఎత్తున తరలిరండి

**ఏపీ ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షులు డాబా రమేష్..**



**కంబదూరు జూలై 02:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రం నందు ఏపీ ఎమ్మార్పీఎస్ మాదిగల ఆత్మ గౌరవ ర్యాలీ కి సంబంధించిన కర పత్రాలను ఏపీ ఎమ్మార్పీఎస్ కళ్యాణదుర్గం నియోజక వర్గ అధ్యక్షులు ములకనూరు డాబా రమేష్ ఆధ్వర్యంలో గురువారం విడుదల చేశారు. కళ్యాణదుర్గం నియోజక వర్గంలోని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహం నుంచి టీ సర్కిల్ మీదుగా అంబేడ్కర్ స్థూపం వరకు ఈ నెల 6న ( జూలై ) నిర్వహించబోతున్న మాదిగల ఆత్మ గౌరవ ర్యాలీ కి భారీ ఎత్తున తరలి రావాలని ఆయన కోరారు. దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని,ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్ట్ లు భర్తీ చేయాలని,ష్యూరిటీ లేకుండా,బ్యాంకు లింకేజ్ లేని రుణాలు ఇచ్చి ఎస్సీలను ఆర్థికంగా ఆదుకోవాలని, విద్య హక్కు చట్టం ప్రకారం ఎస్సీ ఎస్టీ ల కులాలకు చెందిన ప్రతి విద్యార్థికి పీజీ వరకు విద్యను అందించాలని తదితర డిమాండ్ల సాధన కోసం తలపెట్టిన ఆత్మ గౌరవ సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కంబదూరు ఏపీ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కిరణ్, ఉపాధ్యక్షుడు గణేష్, దాసంపల్లి రవి,మారుతి,కురాకులపల్లి ముత్యాలప్ప చెన్నంపల్లి ముత్యాలు,దిలీప్,సాయి ,తదితరులు కరపత్రాలను ఆవిష్కరించిన వారిలో ఉన్నారు.


## పొల్లూరులో వైభవంగా శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ మహోత్సవం

**రెండువేల మంది భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా ప్రతిష్ఠ -- అన్నసంతర్పణతో ఆధ్యాత్మిక సందడి**



**పొల్లూరు, జులై 2:** ప్రజా జ్యోతి పొల్లూరు గ్రామంలోని శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ మహోత్సవం గురువారం అత్యంత వైభవంగా నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు అయినవిల్లి కుమారస్వామి శర్మ బ్రహ్మత్వంలో, కొత్తలంక విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో వేదపండితులచే మూడు రోజుల పాటు ప్రత్యేక యాగాలు, హోమాలు, వేదపారాయణాలతో పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ధ్వజస్తంభ దాతలైన ఏపీ జెన్‌కో ఏడీఈ శ్రీ దొడ్డ కొండబాబు, దేవి శారద దంపతులు ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తెల్లవారు జామున 5 గంటలకు ప్రారంభమైన పూజలు ఉదయం 7 గంటల 29 నిమిషాలకు శుభముహూర్తంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠతో పరాకాష్టకు చేరుకున్నాయి.ఈ మహోత్సవానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి సుమారు 2,000 మంది భక్తులు హాజరై స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన అన్నసంతర్పణ కార్యక్రమంలో కూడా వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.కార్యక్రమంలో ఏపీ జెన్‌కో సూపరింటెండింగ్ ఇంజనీర్ బాలకృష్ణ, చిన్న కామేశ్వరరావు, ఎం. ప్రసాద్, ప్రసాద్, బాలసుబ్రహ్మణ్యం తదితర అధికారులు పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థాన కమిటీ విస్తృత ఏర్పాట్లు చేసి మహోత్సవాన్ని విజయవంతం చేసింది.

## ప్రభుత్వ భూమి కబ్జాపై కలెక్టర్‌కు మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి ఫిర్యాదు



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి** కడప నగర పరిధిలోని చింతకొమ్మదిన్నె మండలం మేరీనగర్ గ్రామంలో ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి నగర అధ్యక్షుడు పైయింటి సునీల్ కుమార్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.మేరీనగర్ 16వ వార్డులో సర్వే నెం. 69లో ఉన్న సుమారు 0.03 సెంట్ల ప్రభుత్వ డీకేటీ భూమి, ప్రభుత్వ పాఠశాల సమీపంలో కాలువకు ఆనుకుని గ్రామ అవసరాల కోసం వినియోగంలో ఉందని తెలిపారు. ఈ స్థలాన్ని బాలుపల్లె మల్లిఖార్జున అక్రమంగా ఆక్రమించి, ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడను ధ్వంసం చేసి, మట్టిని పోసి నిర్మాణ పనులు చేపట్టారని ఆరోపించారు.ఈ ప్రభుత్వ భూమిని కబ్జాదారుల నుంచి స్వాధీనం చేసుకుని, అక్రమ నిర్మాణాలను తొలగించి గ్రామ ప్రజల అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.అలాగే, ఈ కబ్జాను అడ్డుకోవాల్సిన మండల రెవెన్యూ అధికారులు, వీఆర్వోలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారి కనుసన్నల్లోనే మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూముల కబ్జాలు జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ విషయంపై గత సోమవారం జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, మండల రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు.జిల్లా రెవెన్యూ ఉన్నతాధికారులు సంబంధిత మండల రెవెన్యూ అధికారులు, విలేజ్ రెవెన్యూ ఆఫీసర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రభుత్వ భూమిని కబ్జా చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న బాలుపల్లె మల్లిఖార్జునపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సాధన సమితి డిమాండ్ చేసింది.

## రైతు శిక్షణ కార్యక్రమం- జిల్లా అధికారులు వ్యవసాయ హేమలత,ఏవో సరిత




**నందవరం జులై 02(ప్రజా జ్యోతి ):** హాలహర్వి గ్రామంలో గురువారం జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని హేమలత, నందవరం మండల వ్యవసాయ అధికారి సరిత ఆధ్వర్యంలో రైతు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది ఎల్నినో ప్రభావంతో వర్షాలు ఆశించిన స్థాయిలో ఉండేకపోవొచ్చని అందుకు రైతు సోదరులు వర్షాభావ పరిస్థితులను తట్టుకునేందుకు ప్రత్యామ్నయ మార్గాలను అవలంబించాలని సూచించారు.పత్తి పంటను బెట్ట నుండి కాపాడుకునేందుకు యూరియా 10గ్రా లేదా 15:15:15 మరియు 13:00:45,5 గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు.భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలని నవధాన్యాల సాగు ద్వారా భూసారాన్ని పెంచుకోవాలని తెలిపారు.మిశ్రకు పంటలు,అంతర పంటలు చేపట్టాలని,పంట మార్పిడి చేయాలని,వీటి వలన కలిగే లాభాల గురించి తెలిపారు. అనంతరం రైతులకు సర్టిఫికెట్ లు అందజేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఎం ఎర్రన్న,బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు బోయ భీమయ్య,విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ మేరీ,బిజెపి కార్యకర్త అమృత్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హాలహర్వి ఎంపీపీఎస్ స్కూల్లో రెగ్యులర్ టీచర్లు నియమించాలి

**160 మంది విద్యార్థులకు ముగ్గురు టీచర్లు ఎలా బోధిస్తారు**

**విద్యార్థుల జీవితాలతో చలగాటమాడుతున్న విద్యాశాఖ అధికారులు**




**నందవరం జులై 02(ప్రజా జ్యోతి ):** హాలహర్వి గ్రామంలో ఎంపీపీఎస్ స్కూలు ముందు ఆర్ ఏ వి ఎఫ్, పి ఆర్ ఎస్ వై ఎఫ్, పి ఎస్ యు విద్యార్థి సంఘాలు మరియు గ్రామస్తుల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు కృష్ణ రఘునాథ్ ఖాజా సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వం డీఎస్సీ ద్వారా జిల్లాకు 2700 పోస్టులు ఇచ్చామని గొప్పలు చెప్పడం తప్ప జిల్లా మారు మూల గ్రామాలలో చాలా స్కూళ్లలో టీచర్ల కొరతమాత్రం అలాగే ఉందని వారు అన్నారు ముఖ్యంగా హాలహర్వి గ్రామంలో 160 మంది విద్యార్థులకు కేవలం ఒక్క రెగ్యులర్ ఉపాధ్యాయుడే ఉండటం దుర్మార్గమని వారు అన్నారు అధికారులు తూతూమంత్రంగా ఇద్దరూ ఉపాధ్యాయులను డిప్యూటేషన్ వేసి చేతులు దులుపుకోవడం సరైన చర్య కాదని వారు అన్నారు హాలహర్వి గ్రామంలో ఉపాధ్యాయుల కొరత వలన విద్యార్థులు టీసీలు తీసుకొని ప్రైవేట్ స్కూల్లో కి వెళ్లే పరిస్థితి నెలకొని ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇకనైనా అధికారులు నాయకులు స్పందించి విద్యా హక్కు చట్టం ప్రకారం 1:30 రేషియో ప్రకారం ఉపాధ్యాయులను నియమించాలని అలాగే అసంపూర్తిగా ఉన్న తరగతి గదులను పూర్తి చేసి మౌలిక సదుపాయాలు కల్పించకపోతే విద్యార్థులు తల్లిదండ్రులతో కలసి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై పైన కఠిన చర్యలు

**సిద్దిపేట :** జిల్లాలో యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడే వారిపై పైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ కె.హైమావతి హెచ్చరించారు. ఇటీవల చేర్యాల మండలంలో శ్రీసాయి శివ ఫెర్టిలైజర్ సేల్స్ షాప్ లో యూరియా సరఫరా లో కొంత అక్రమాలు జరిగినట్టు మా దృష్టికి రావడం జరిగిందని, వెంటనే జిల్లా వ్యవసాయ అధికారి ద్వారా ఎంక్వయిరీ చేసినప్పుడు ప్రాథమిక ఎంక్వయిరీ రిపోర్టులో శ్రీ సాయి శివ ఫెర్టిలైజర్ సేల్స్ షాప్ అతను సందీప్ రెడ్డి ఈ పాస్ మిషన్ ద్వారా హోల్సేల్ డీలర్స్ నుంచి 6429 బ్యాగుల యూరియాని తీసుకొని దానిని కన్ఫర్మేషన్ చేయకుండా, అక్రమంగా ఇతనే రైతుల పేర్లను రైతుల ఆధార్ కార్డు ఆధారంగా తీసుకొని సేల్ చేసినట్టు చూపించి అక్రమాలకు పాల్పడినట్టు తెలిసిందని అన్నారు. ఈ విధంగా యూరియాను మిస్ చేశారు కాబట్టి ఇతనిపై వెంటనే ఎంక్వయిరీ చేసి పోలీస్ కేసు నమోదు చేయడంతో వెంటనే అతన్ని పోలీసులు అరెస్టు చేశారన్నారు. అలాగే అతని లైసెన్సును కూడా వ్యవసాయ శాఖ రద్దు చేసిందని తెలిపారు.సిద్దిపేట అర్బన్ మండలంలోని శ్రీఆంజనేయ ఫర్టిలైజర్స్, శ్రీగణేష్ ట్రేడర్స్ హోల్ సేల్ డీలర్ల నుండి ఇతనికి యూరియా బ్యాగులను సప్లై చేయడం జరిగిందని, ప్రాథమిక విచారణలో వీరు సప్లై చేసిన యూరి యా మిస్ యూస్ అయింది కాబట్టి ఇందులో ఇన్వాల్వ్ అయి ఉన్నారు కాబట్టి ఈ రెండు షాపులు శ్రీ ఆంజనేయ ఫెర్టిలైజర్స్ మరియు శ్రీగణేష్ ట్రేడర్స్ ల లైసెన్స్ లను వ్యవసాయ శాఖ డైరెక్టర్ రద్దు చేశారని తెలిపారు.అదేవిధంగా యూరియా డైవర్షన్ జరుగుతున్న, అక్రమాలు జరుగుతున్న చేర్యాల మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్ స్వామి సరిగా పర్యవేక్షణ చేయకపోవడం మూలంగా వెంటనే అతని విధుల్లో నుంచి



సస్పెండ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ యూరియా మిస్ యూస్ సంఘటనలో ప్రమేయం ఉన్న ఇతరుల గురించి కూడా ఎంక్వయిరీ చేస్తున్నామని గుర్తించిన తర్వాత వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. యూరియా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుండి రైతులకు సబ్సిడీతో పంపిణీ చేసేందుకు వస్తుందని, ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ ప్రకారం యూరియా అక్రమ సరఫరాకు ఎవరు పాల్పడిన, యూరియా అక్రమాలకు పాల్పడిన వారి పైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వానికి అధికారం ఉందని కాబట్టి జిల్లాలో ఎలాంటి యూరియా అక్రమాలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.

# బోథ్‌లో ఘనంగా రైతు భరోసా సంబరాలు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రైతు పక్షపాతి

9 రోజుల్లో 9000 వేల కోట్లు రైతు భరోసా విడుదల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాల సందర్భంగా బోథ్ పట్టణంలో రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి సంబరాలు జరుపుకున్నారుఈ సందర్భంగా ఆడే గజేందర్ గారు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని అన్నారు. రైతులకు సబ్సిడీపై పత్తి విత్తనాలు, కందుల విత్తనాలు, సోయాబీన్ విత్తనాలు అందించడంతో పాటు స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్ పరికరాలు, స్ప్రేయర్లు, ఉద్యానవన పథకాల ద్వారా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తున్న ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని పేర్కొన్నారు అంతేకాకుండా రైతులు పండించే ప్రతి గింజకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు చేయడం, రైతు రుణమాఫీ అమలు చేయడం, రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో జమ చేయడం వంటి చారిత్రాత్మక నిర్ణయాలతో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు ఈ కార్యక్రమంలో బోథ్ బ్లాక్ ఆత్మ చైర్మన్ గొర్ల రాజు యాదవ్,బోథ్ మండల అధ్యక్షుడు మెరుగు భోజన్న, రాష్ట్ర టీపీసీసీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కుర్మే మహేందర్,బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బొడ్డు గంగా రెడ్డి,ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి,మాజీ బోథ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహ దాస్ మాజీ



ఎంపీటీసీ చాట్ల ఉమేష్,బోథ్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రాజు రెడ్డి,మాజీ డైరెక్టర్ అబ్రార్,ఆత్మ డైరెక్టర్లు అబుద్, రహీమొద్దీన్, కుచ్లపూర్ ఉప సర్పంచ్ అరుణ్ రెడ్డి,సీనియర్ నాయకులు మొహమ్మద్,హసీబ్,ఎస్సీ సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్ అనుపట్ల సంజీవ్, అచ్యుతానంద రెడ్డి, బీరం రవి,గడ్డల నారాయణ,భీమా భూచన్న,బోథ్ నియోజకవర్గ మాజీ అధికార ప్రతినిధి యండి సద్దాం,జగన్,షేక్ షకీర్,మారుతి తదితరులు ఉన్నారు

### బాసర ఆలయంలో చోరీ చేసిన దొంగ పట్టివేత -

**వెండి కిరిటం రికవరీ - పోలీస్ ఆపరేషన్ సాగింది ఇలా !**

**అదిలాబాద్ :** బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో జరిగిన సంచలన దొంగతనం కేసును నిర్మల్ జిల్లా పోలీసులు కేవలం 10 రోజుల్లోనే ఛేదించారు. నిందితులను అరెస్ట్ చేసి వెండి కిరీటం స్వాధీనం చేసుకున్నారు.తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో జరిగిన సంచలన దొంగతనం కేసును జిల్లా పోలీసులు అత్యంత చాకచక్యంగా, వేగవంతంగా ఛేదించారు. కేవలం 10 రోజుల్లోనే ఈ కేసును క్లోజ్ చేసి, భక్తులలో ఉన్న ఆందోళనను దూరం చేశారు. ఈ కేసులో ఇద్దరు మోస్ట్ వాంటెడ్ అంతర్‌జిల్లా దొంగలతో పాటు, దొంగిలించిన సొత్తును దాచిపెట్టిన మరో రిసీవర్‌ను పోలీసులు గురువారం నాడు అరెస్ట్ చేశారు. వారి నుంచి దొంగిలించిన అమ్మవారి వెండి కిరీటంతో పాటు సుమారు 1.48 కిలోల వెండి సొత్తును రికవరీ చేసినట్లు నిర్మల్ జిల్లా పోలీస్ యంత్రాంగం అధికారిక పత్రికా ప్రకటనలో వెల్లడించింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గత నెల జూన్ 22వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత గుంటూరు జిల్లాకు చెందిన పల్లపు ఏడుకొండలు, నిజామాబాద్ జిల్లాకు చెందిన గైని కిరణ్ అలియాస్ రామకృష్ణలు ఆలయ గోడదూకి లోపలికి చొరబడ్డారు. గర్భాలయ గేటు తాళాలు పగులగొట్టి అమ్మవారి వెండి కిరీటం, హుండీని దొంగిలించారు. అనంతరం హుండీలోని సుమారు రూ.16,000 నగదును తీసుకుని, వెండి కిరీటాన్ని రెండు భాగాలుగా విడదీశారు. ఎవరికీ అనుమానం రాకుండా ఆలయం వెనుక వైపు ఉన్న వ్యాస గుహ గుట్టల పైనుంచి పరారై, మరుసటి రోజు ఉదయం సామాన్య భక్తుల వలె రైల్వే స్టేషన్‌కు చేరుకుని అక్కడ నుంచి పారిపోయారు.దొంగిలించిన వెండి కిరీటాన్ని విక్రయించేం దుకు నిజామాబాద్‌కు చెందిన కోడామ ఆనంద్ అనే వ్యక్తి సహాయంతో మహారాష్ట్రలోని నాందేడ్‌కు తరలిస్తుండగా పోలీసులు పక్కా స్కెచ్ వేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు కాచిగూడ?నాగర్సోల్ రైలులో ప్రయాణిస్తున్న ముగ్గురు నిందితులను బాసర రైల్వే స్టేషన్ వద్ద సీసీఎస్, లోకల్ పోలీసులు ఉమ్మడిగా దాడి చేసి గురువారం అదుపులోకి తీసుకున్నారు.ఈ నిందితుల హిస్టరీని పరిశీలిస్తే వీరు వృత్తిపరమైన ప్రమాదకర దొంగలుగా తేలింది. రైల్వే రవాణా సౌకర్యం సులభంగా ఉన్న ప్రాంతాల్లోని దేవాలయాలనే వీరు టార్గెట్ చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరిలో ఎ1 నిందితుడు పల్లపు ఏడుకొండలుపై గతంలో వివిధ పోలీస్ స్టేషన్లలో సుమారు 25 దొంగతనం కేసులు ఉండగా, ఎ2 నిందితుడు గైని కిరణ్‌పై 20 కేసులు పెండింగ్‌లో ఉన్నాయి.

### యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డులో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చోటు ఏది

నువ్వు చంద్రబాబు ఆంధ్ర బానిసవు

యాదాద్రి నర్సన్న సాక్షిగా నిరూపితమైంది

రేవంత్ ఇదేం బానిసత్వం....టిటిటిడి తరహాలో సలహా మండలి ఏర్పాటు చేయాలి

బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి

**భువనగిరి :** తెలంగాణలో ప్రసిద్ధి గాంచిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డ్ మెంబర్లుగా గతంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ నాయకులు భువనగిరి డివిజన్ ఇన్చార్జిగా ఉన్న చింతల వెంకటేశ్వర రెడ్డి నాయకత్వంలో ఆరోజు అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తో కూర్చొని సంవత్సరంలో ఏర్పాటు చేసిన బోర్డు సభ్యుల నియామకంలో రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం మందిని నియమిస్తే, ?గురు సభ్యులను చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు బోర్డు సభ్యులుగా తీసుకోవడం జరిగింది.ముగ్గురు సభ్యులు భువనగిరి నుంచి ఒకరు యాదగిరిగుట్ట నుంచి తీసుకోవడం



జరిగింది ఈరోజు ఈ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గొప్పలు చెప్పి ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ఒక్కరికి కూడా అవకాశం కల్పించకపోవడం అత్యంత బాధాకరమని చింతల వెంకటేశ్వర రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రభుత్వం డబ్బున్న బడా నాయకులకు అవకాశం కల్పించారు నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలకు లోకల్ వాళ్లకు ఒక్కరు కూడా అవకాశం కల్పించలేదని విమర్శించారు.ఆరోజు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారితో కూర్చొని బోర్డు ఏర్పాటు చేశారు ఈ విషయం అప్పటి కాంగ్రెస్ నాయకులకు అందరికీ తెలిసేది సామాన్య మానవులకు సామాన్య కార్యకర్తలకు అవకాశం కల్పించారన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెను వెంటనే స్పందించి, ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి మరో ఆరుగురిని యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డు సభ్యులుగా నియమించాలని ఃఖీూ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.చరిత్రలో స్థానికులకు ధర్మకర్తల మండలిలో స్థానం కల్పించకపోవడం ఇదే మొదటిసారి.. ఇది చాలా బాధాకరమని ఆయన అన్నారు.

### అమరుల త్యాగాల పునాదులపై అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ తెలంగాణలో ఆధిపత్యం చెలాయించింది కల్వకుంట్ల కుటుంబం కాదా.?

**హైద్రాబాద్ :** అమరుల త్యాగాల పునాదులపై అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్తెలంగాణలో ఆధిపత్యం చెలాయించింది కల్వకుంట్ల కుటుంబం కాదా.?అనికాంగ్రెస్ సీనియర్ నేత ఇందిరాశోభన్ ప్రశ్నించారు.నేడు ఃఖీూ పేరు మీద కేటీఆర్, హరీష్ రావు.. ఎఖీూ పేరుతో కవిత రాజకీయ డ్రామాలాడుతున్నారని ఆమె విమర్శించారునీళ్లు, నిధులు, నియామకాలు పేరుతో తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి.. రాజకీయ ఉద్యోగాలు కేవలం ఒక్క ఫ్యామిలీకే దక్కడం వాస్తవం కాదా.?అని అన్నారు.మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి.. తమ ఆస్తులు పెంచుకున్న చరిత్ర వాళ్ళది దుయ్యబట్టారు. వాళ్ల దోపిడీని కప్పిపుచ్చుకోవడానికే.. రేవంత్ రెడ్డి సర్కార్ పై నిత్యం అక్కసు వెళ్లగక్కుతున్నారన్నారు.ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లింది ఈ కల్వకుంట్ల కుటుంబం మన్నారు.ఇకనైనా ఃఖీూ పేరు మీద కేటీఆర్, హరీష్ రావు.. ఎఖీూ పేరుతో కవితలు ఆడుతున్న రాజకీయ డ్రామాలను ఆపాలని ఇందిరా శోభన్ హితవు పలికారు

### 200 కాదు.. ఇక 180 ప్రశ్నలతోనే నీట్ పీజీ అప్ డేట్స్

**హైదరాబాద్ :** ఈ ఏడాది నీట్ పీజీ 2026 పరీక్షను ఆగస్టు 30న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు దేశ వ్యాప్తంగా ఒకే షిఫ్టులో నిర్వహించనున్నట్లు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ (ఎన్‌బీఈఎంఎస్) ప్రకటించింది. ఈ మేరకు తాజాగా పూర్తి షెడ్యూల్ విడుదల చేసింది. ఇక ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ జులై 21వ తేదీ రాత్రి 11.55 గంటల వరకు కొనసాగనుంది. ఆసక్తి కలిగిన అభ్యర్థులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా త్వరిత గతిన దరఖాస్తు చేసుకోవాలని ఎన్టీయే పేర్కొంది. అంతేకాకుండా ఈసారి దేశవ్యాప్తంగా ఆన్‌లైన్ విధానంలో నీట్ పీజ పరీక్ష నిర్వహించనున్నట్లు స్పష్టం చేసింది. పరీక్ష కేంద్రాల కేటాయింపు సమాచారం ఆగస్టు 11న వెల్లడిస్తామని తెలిపింది. ఇక నీట్ పీజీ 2026 పరీక్ష ఫలితాలు సెప్టెంబరు 30న విడుదల చేయనున్నట్లు పేర్కొంది.ఈ ఏడాది నీట్ పీజీ పరీక్షల విధానంలో పలు కీలక మార్పులు చేసింది. ముఖ్యంగా పరీక్షలో ప్రశ్నల సంఖ్యను గణనీయంగా తగ్గించింది. గతంలో నీట్ పీజీ పరీక్షలో 200 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇచ్చేవారు. ఈ ఏడాది మాత్రం వాటిని 180కి తగ్గించనున్నారు. అంటే ఇకపై నీట్ పీజీ ప్రవేశ పరీక్ష కేవలం 180 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలకు మాత్రమే జరగనుంది. అయితే మార్కింగ్ విధానంలో ఎలాంటి మార్పు లేదు. ప్రతి సరైన సమాధానానికి అభ్యర్థులకు నాలుగు మార్కులు లభిస్తాయి. అయితే ప్రతి తప్పు సమాధానానికి ఒక మార్కు చొప్పున కోత విధిస్తారు. సమాధానం ఇవ్వని ప్రశ్నలకు ఎలాంటి మార్కులు ఉండవు. అలాగే తగ్గించరు కూడా. వైద్య పాఠ్యప్రణాళికలోని అంశాలపై అభ్యర్థుల జ్ఞానాన్ని, అవగాహనను అంచనా వేయడానికి రూపొందించిన 180 బహుళైచ్ఛిక ప్రశ్నల ద్వారా అభ్యర్థులను మదింపు చేయనున్నారు.నీట్ పీజీ దరఖాస్తు రుసుములో కూడా మార్పు చేశారు. జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ కేటగిరీలకు చెందిన అభ్యర్థులు రూ.3,500 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. మిగిలిన అన్ని కేటగిరీల అభ్యర్థులు రూ.2,500 చెల్లించాల్సి ఉంటుంది. మరో ముఖ్యమైన మార్పు ఏమంటే.. పరీక్షా కేంద్రాలను ఎంపిక చేసుకునే ప్రక్రియను ఔఃఇఓూ సవరించింది. అభ్యర్థులు ఇకపై తమకు నచ్చిన పరీక్షా నగరాలను ఎంచుకోవడానికి బదులుగా, దరఖాస్తు ఫారమ్‌ను నింపేటప్పుడు మూడు రాష్ట్రాలను ఎంచుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తు ఫారమ్‌లో అభ్యర్థి అందించిన చిరునామాకు సంబంధించిన రాష్ట్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలి. రెండవ, మూడవ ప్రాధాన్యతలు పొరుగు రాష్ట్రాలుగా ఉండాలి. దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించిన తర్వాత దరఖాస్తు సవరణల విండోతో సహా ఏ దశలోనూ చిరునామాను గానీ, ఎంచుకున్న రాష్ట్ర ప్రాధాన్యతలను గానీ సవరించడానికి వీలులేదని బోర్డు స్పష్టం చేసింది.

### ఏజెన్సీ నియోజకవర్గాల్లో అదనంగా రెండు వేల ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి

**సీఎం రేవంత్ రెడ్డికి కోరిన గిరిజన ఎమ్మెల్యేలు**

**హైదరాబాద్ :** ఏజెన్సీ ప్రాంతంలోని శాసనసభ నియోజకవర్గాల్లో అదనంగా 2 వేల ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని ఆదివాసీ, గిరిజన ప్రాంత శాసనసభ్యులు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ని కోరారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క నేతృత్వంలో ఆదివాసీ, గిరిజన శాసనసభ్యుల బృందం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి కలిసి ఆ మేరకు ఒక వినతిపత్రాన్ని అందజేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో పోడు భూములకు పట్టాలు ఇవ్వడంతో పాటు ఇందిర గిరి జల వికాసం పథకాన్ని అమలు చేయాలని కోరారు. ఐటీడీఏలను మరింత బలోపేతం చేయడంతో పాటు గిరిజన ఆశ్రమ పాఠశాలలను ఇంటర్ వరకు అప్ గ్రేడ్ చేయాలని కోరారు. ముఖ్యమంత్రి ని కలిసిన వారిలో ఎమ్మెల్యేలు జారే ఆదినారాయణ (అశ్వరావుపేట), పాయం వెంకటేశ్వర్లు (పినపాక), కోరం కనకయ్య (ఇల్లందు), తెల్లం వెంకట్రావు (భద్రాచలం), వెడ్మ బొజ్జు (ఖానాపూర్) ఉన్నారు. సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, , అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మహమ్మద్ అజారుద్దీన్ కూడా ఉన్నారు.

### గూడూరులో 751 గ్రాముల గంజాయితో ముగ్గురు అరెస్ట్

**గూడూరు :** గూడూరు పట్టణంలోని పులకుర్తి క్రాస్ రోడ్డులో ఉన్న శ్రీ చింతలముని స్వామి ఆలయం సమీపంలో 751.20 గ్రాముల గంజాయితో ముగ్గురు వ్యక్తులను గూడూరు పోలీసులు అరెస్ట్ చేశారు.కోడుమూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. తబ్రేజ్ సమాచారం మేరకు, గూడూరు ఎస్ఐ బి. రాజ కుళ్లయప్ప ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో సీబీ షైన్ మోటార్ సైకిల్ (ఏపీ-39-బీఈ-7555)పై ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, గెజిటెడ్ అధికారి మరియు స్వతంత్ర పంచాయతీదారుల సమక్షంలో సోదా చేపట్టారు. వారి వద్ద ఉన్న మూడు కవర్లలో మొత్తం 751.20 గ్రాముల గంజాయి లభ్యమైంది.ఈ సందర్భంగా గంజాయితో పాటు ఒక వివో మొబైల్ ఫోన్, గంజాయి రవాణాకు ఉపయోగించిన హీరో సీబీ షైన్ మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన వారిలో గూడూరుకు చెందిన భక్త కృష్ణమూర్తి (40), పొన్నకల్ గ్రామానికి చెందిన బోయ వెంకట్రాముడు (58), ప్రస్తుతం గూడూరులో నివాసం ఉంటున్న సి.బెలగల్ మండలం బురందొడ్డి గ్రామానికి చెందిన బెస్త ఉదయ్ కుమార్ (20) ఉన్నారు.నిందితులపై ఎన్‌డీపీఎస్ చట్టం-1985లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన ప్రజలు వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు తెలియజేయాలని గూడూరు పోలీసులు విజ్ఞప్తి చేశారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

### సిఐటియు నాయకుల అరెస్టులకు నిరసనగా ధర్నా

**చిట్వేలి :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగంపేటలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం విబి జి రాంజీ పథకంగా పేరు మార్చుతూ నేడు ప్రారంభోత్సవం సందర్భంగా రైల్వేకోడూరులో సిఐటియు రాష్ట్ర నాయకులు సిహెచ్ చంద్రశేఖర్ ను, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పందికాళ్ళ మణి ని చిట్వేలి లో పోలీసులు అరెస్ట్ చేయడం అన్యాయం అని సిఐటియు చిట్వేలి మండల కన్వీనర్ వై. సుజాత, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఓబిలి పెంచలయ్య తీవ్రంగా ఖండించారు. చిట్వేలి ఉపాధి హామీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి వారు మాట్లాడుతూ వాస్తవాలను ప్రశ్నిస్తున్నందుకు సమాధానం చెప్పలేక, ఇలా ఉద్యమాలను అడ్డుకోవడం సరికాదన్నారు. ఉపాధి హామీ చట్టం 2006లో వామపక్షాల పోరాటంతో సాధించారని. దాన్ని నిర్వీర్యం చేసేందుకు విబి జి రాంజీ పథకంగా మార్చి ప్రారంభోత్సవం చేస్తున్నారని, ఇది ప్రారంభోత్సవం కాదని ముగింపు అని విమర్శించారు. 90 శాతం కేంద్ర నిధులతో చేపట్టే ఉపాధి చట్టం, పథకం గా మార్చి, 40 శాతం రాష్ట్ర ప్రభుత్వం భరించాలని చెప్పడము అన్యాయం అన్నారు.

## గురుకుల టెండర్లు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య సవాళ్ల పర్వం

# నేతల అరెస్ట్.. టెన్షన్...





**హైదరాబాద్ :** తెలంగాణలో గురుకులాల టెండర్ల విషయంలో రాజకీయ రగడ రాజుకుంది. ఇందులో భారీ అక్రమాలు జరిగాయని చాలా రోజుల నుంచి బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది వాటితో ఇతర కుంభకోణాలపై కూడా చర్చిద్దామని కాంగ్రెస్ నేతలు సవాల్ చేశారు. దీనికి ప్రెస్‌క్లబ్‌ను వేదికగా చేసుకున్నారు. అయితే ఈ ఉదయం గన్ పార్క్ వద్దకు చేరుకున్న మంత్రులు చర్చకు తాము సిద్ధమని అయికే కేసీర్, హరీష్, కేటీఆర్ రావాలని సూచించారు. దీనికి స్పందించిన బీఆర్ఎస్ నేతలు గన్ పార్క్ వద్దే చర్చిద్దామని ప్రతిసవాల్ చేశారు. అక్కడకు బయల్దేరిన హరీష్ సహా కీలక నేతలను పోలీసులు అరెస్టు చేశారు. తెలంగాణలో అప్పులు, అభివృద్ధి, కుంభకోణాల చుట్టే రాజకీయం తీరుగుతోంది. ప్రభుత్వం చేస్తున్న ప్రతి పనిలో అవినీతి రాజ్యమేలుతోందని బీఆర్ఎస్ ఆరోపిస్తూ వస్తోంది. దీనికి కాంగ్రెస్ కౌంటర్ ఇస్తూ వచ్చింది. బ్రోకర్లకు, డ్రగ్స్ సప్లయర్స్‌కు టెండర్లు కట్టబెట్టారని, తమ వద్ద సాక్ష్యాలు ఉన్నాయని ఎక్కడైనా చర్చకు సిద్ధమని, ముఖ్యమంత్రి వస్తారా అని సవాల్ చేశారు బీఆర్ఎస్ నేత ప్రవీణ్‌కుమార్. దీనికి కాంగ్రెస్ నుంచి కూడా అదే స్థాయిలో కౌంటర్ వచ్చింది. కాంగ్రెస్ లీడర్ బల్మూరి వెంకట్ సవాల్ స్వీకరించారు. ప్రెస్‌క్లబ్‌లో చర్చకు రావాలని అన్నారు. అందుకు ప్రవీణ్ కుమార్ సిద్ధమయ్యారు. అయితే ఈ చర్చకు ప్రవీణ్ వస్తే కుదరని, కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులో ఒకరు రావాలని కాంగ్రెస్ నుంచి డిమాండ్ వచ్చింది. వారు ఎక్కడైనా ప్లేస్ చెబితే తాము చర్చించేందుకు సిద్ధమని కాంగ్రెస్ మంత్రులు రెడీ అయ్యారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, అడ్లూరి లక్ష్మణ్ గన్‌పార్క్ వద్దకు వెళ్లి నివాళి అర్పించి బైఠాయించారు. బీఆర్ఎస్ నేతలు ఎప్పుడు ఎక్కడకు పిలిస్తే తాము అక్కడకు వస్తామని అన్నారు. అప్పటికే తెలంగాణ భవన్‌లో రెడీగా ఉన్న కేటీఆర్, హరీష్, ప్రవీణ్‌కుమార్ గన్ పార్క్ వద్దే చర్చిద్దామని అన్నారు. మంత్రుల యాక్షన్‌కు రియాక్షన్‌గా వెంటనే హరీష్, ప్రవీణ్ కుమార్ తమ కారులో గన్‌పార్క్ వద్దకు బయల్దేరారు. గురుకులాల టెండర్ల ప్రక్రియలో అక్రమాలు జరిగినట్టు ఆధారాలు ఉన్నాయని వాటిని మంత్రుల ముందు పెట్టి నిజానిజాలు నిగ్గు తేలుస్తామని పేర్కొన్నారు. అయితే హరీష్, ప్రవీణ్ కుమార్‌ను పోలీసులు తెలంగాణ భవన్ గేటు దాటక ముందే అడ్డుకున్నారు. బీఆర్ఎస్ నేతలు మంత్రులు ఉండే ప్రాంతానికి వెళ్తే శాంతి భద్రతల ఇష్యూ వస్తుందని అందుకే వెళ్లనివ్వబోమని స్పష్టం చేశారు. అయితే తమను మంత్రులే ఆహ్వానించారని, పోలీసులు ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఇది మంచిది కాదని మండిపడ్డారు. అయినా పోలీసులు వారి కాన్వాయ్‌ను ముందుకు కదిలేందుకు అనుమతి ఇవ్వలేదు. కారులో ఉంటూనే గన్‌పార్క్ వద్ద ఉన్న మంత్రులు అజారుద్దీ, పొన్నం ప్రభాకర్, లక్ష్మణ్‌కు హరీష్‌రావు ఫోన్ చేశారు. వాళ్లెవరూ ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఆ విషయాన్ని మీడియాకు వివరించారు. మంత్రులు సవాల్ చేసి వెనుక నుంచి పోలీసులను అడ్డం పెట్టుకొని తప్పించుకొని పారిపోతున్నారని ఎద్దేవా చేశారు. వారికి నిజంగానే తప్పు చేయలేదని కాన్ఫిడెన్స్ ఉంటే తమకు అనుమతి ఇవ్వాలని సవాల్ చేశారు. వాహనాలను వదలకపోవడంతో హరీష్ రావు కారు దిగి కాలినడకన వెళ్లేందుకు యత్నించారు. ఆయన్ని మిగతా నేతలు అనుసరించే ప్రయత్నం చేశారు. అయితే వెంటనే పోలీసులు అలర్ట్ అయ్యారు. హరీష్‌రావుతోపాటు మిగతా నేతలను అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి తరలించేశారు. ఈ క్రమంలో వారిని తరలించే వాహనాలను బీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకోవడంకో కాసేపు ఉద్రిక్తత చోటు చేసుకుంది. అదుపులోకి తీసుకున్న తర్వాత హరీష్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. మంత్రుల వద్ద విషయం లేదని అందుకే పోలీసులను అడ్డం పెట్టుకొని పారిపోయాదని మండిపడ్డారు. టెండర్ల ప్రక్రియలో అవినీతి జరిగిందని ఒప్పుకున్నారని, అయినా సరే దీన్ని ఇక్కడితే వదిలే ప్రసక్తే లేదని అన్నారు. అసెంబ్లీలోనే ప్రభుత్వాన్ని ఎండగడతామని అన్నారు. వారి అవినీతి ప్రజల ముందు ఉంచుతామని అన్నారు.

### పారిపోయారన్న కేటీఆర్

తెలంగాణ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. గురుకుల టెండర్లలో అవకతవకలు, రాష్ట్ర అప్పుల అంశంపై అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య చోటుచేసుకున్న సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. బహిరంగ చర్చకు సిద్ధమంటూ కాంగ్రెస్ విసిరిన సవాల్‌ను స్వీకరించి గన్ పార్క్ వైపు బయలుదేరిన బీఆర్ఎస్ నేతలను పోలీసులు అడ్డుకోవడంతో హైడ్రామా నెలకొంది. ఈ పరిణామాలపై కేంద్ర మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కుమార్ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్న వ్యవహారం 'బిగ్ బాస్' షోను తలపిస్తోందని ఆయన ఎద్దేవా చేశారు. పైకి పోరాటంలా కనిపిస్తున్నా, లోపల ఆ రెండు పార్టీలు కుమ్మక్కయ్యాయని సోషల్ మీడియా వేదికగా విమర్శించారు. ఈ రెండు పార్టీల అవినీతి, రాష్ట్ర అప్పులు, పాలనా వైఫల్యాలపై బహిరంగ చర్చ ఏర్పాటు చేయాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్ రావుకు సూచించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో తెలంగాణకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని కూడా ప్రజలకు వివరిద్దామని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు 'డబుల్ ఎలిమినేషన్' తప్పదని, రాష్ట్రంలో 'డబుల్ ఇంజిన్' సర్కార్ రావడం ఖాయమని బండి సంజయ్ జోస్యం చెప్పారుతెలంగాణ అప్పులు, అవినీతి అధికార ప్రతిపక్షాల మధ్య సాగుతున్న సవాళ్ల రాజకీయం ఇంకా సద్దుమణగలేదు. చాలా సార్లు ఇలాంటి సవాళ్లు చేసి తప్పించుకొని పారిపోయారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. సవాళ్లు చేసి పోరిపోయిన ప్రభుత్వం దీన్నిపై అసెంబ్లీలోనైనా చర్చించాలని డిమాండ్ చేశారు. అక్కడైతే స్పీకర్ వాళ్లకు రక్షణగా ఉంటారని అన్నారు. తమకు ఎలాంటి అడ్డంకులు లేకుండా గంట మైకు ఇచ్చి వారు ఎన్ని గంటలైనా మాట్లాడుకోవచ్చని అన్నారు. సవాల్ చేసింది వారేనని, పారిపోయంది కూడా వారేనని అన్నారు.తెలంగాణను అప్పుల్లో ముంచి ప్రభుత్వాన్ని అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. దీనిపై ఎక్కడైనా చర్చకు కేసీఆర్ వస్తే సిద్ధమని సవాల్ చేశారు. దీనిపై రియాక్ట్ అయిన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తాము కూడా సిద్ధమని ప్రకటించారు. టైం, ప్లేస్ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లలో తాము చేసినవి, రెండేళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినవి చర్చిద్దామని అన్నారు. అయితే దీనికి స్పందించిన మంత్రి జూపల్లి కృష్ణారావు, కేటీఆర్‌తో చర్చించేందుకు తాను సిద్ధమని వెల్లడించారు. ఎక్కడో ఎందుకు తెలంగాణ భవన్‌కే వస్తానని కూడా ప్రకటించారు. గురువారం ఉదయం 11 గంటలకు చర్చిద్దామని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు సవాల్‌ను సీరియస్‌గా తీసుకున్న బీఆర్ఎస్ తెలంగాణ భవన్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. ఉదయమే కేటీఆర్, హరీష్‌రావు లెక్కలతో తెలంగాణ భవన్‌కు వచ్చారు. ఇంతలో గన్‌పార్క్ వద్దకు చర్చకు రమ్మని మంత్రులు పిలవడంతో హరీష్‌రావు అక్కడకు వెళ్లారు. కానీ కేటీఆర్ మాత్రం జూపల్లి కోసం ఎదురు చూశారు. పన్నెండున్నర దాటిన జూపల్లి రాకపోవడంతో మాజీ మంత్రి కేటీఆర్ మీడయా ముందుకు వచ్చారు. మంత్రి కోసం ప్రత్యేకంగా కుర్చీ వేసి శాలువా కూడా రెడీ చేశామని, యినా ఆయన రాలేదని ఎద్దేవా చేశారు. అప్పులు అభివృద్ధిపై చర్చిద్దామని సవాల్ చేసి వస్తానని చెప్పిన మంత్రి పారిపోయారని అన్నారు. ఈ ప్రభుత్వంలో మంత్రులకు, ముఖ్యమంత్రికి ఇదొక అలవాటుగా మారిందన్నారు. రేవంత్ రెడ్డి చేసిన సవాల్‌కు తాము స్పందిస్తే మధ్యలో మంత్రి జూపల్లి జోక్యం చేసుకున్నారని, సరే ఆయనైనా వస్తారని అనుకుంటే తోకముడిచారని కేటీఆర్ మండిపడ్డారు. తనకు తానుగానే తెలంగాణ భవన్‌కు వస్తానని చెప్పారని, ఇప్పుడు గన్ పార్క్ అంటూ మాట మార్చారని చెప్పారు. అక్కడకు వెళ్తే చార్మినార్ అంటారని ఎద్దేవా చేశారు. ఎక్కడికైనా తాము బయల్దేరితే తెలంగాణ భవన్ దాటక ముందే అరెస్టు చేస్తున్నారని అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకొని డ్రామా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసలు జూపల్లికి తన శాఖలో ఏ జరుగుతుందో తెలియదని, ముఖ్యమంత్రి, ఆయన మధ్య జరిగిన పంచాయితీకి ఒక అధికారి ఉద్యోగం వదిలి వెళ్లిపోయారని ఆరోపించారు. అలాంటి వ్యక్తి ఇప్పుడు చర్చకు వస్తానని చెప్పి పారిపోయారని అన్నారు. అసమర్థుడి జీవన యాత్రలా సీఎం రేవంత్ పాలన ఉందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్‌లో లక్ష ఇళ్ల నిర్మించామని, దాని కంటే ఒక్క ఇంటినైనా నిర్మిస్తే దేనికైనా సిద్ధమని ప్రకటించారు.

# బోడుప్పల్‌లో ఉద్రిక్తత.. కల్వకుంట్ల కవిత అరెస్ట్



**హైదరాబాద్ :** తెలంగాణ ఉద్యమకారులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితను పోలీసులు అరెస్ట్ చేశారు. హైదరాబాద్ శివారులోని బోడుప్పల్‌లో గురువారం ఆమె నిరసన కార్యక్రమం నిర్వహిస్తుండగా ఈ పరిణామం చోటుచేసు కుంది. కవితతో పాటు పలువురు తెలంగాణ జాగృతి నేతలు, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ఇళ్ల స్థలాలు ఇస్తామన్న హామీని ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేర్చ డం లేదని కవిత ఆరోపించారు. ఉప్పల్ భగాయత్ వంటి ప్రాంతాల్లో ఉద్యమకారులకు భూములు కేటాయించడంలో ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తోందని, ఇచ్చిన హామీ లను విస్మరిస్తోందని ఆమె విమర్శించారు. ఈ నేపథ్యంలోనే తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఆమె ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చారు.ఆందోళన సందర్భంగా పోలీసులు, నిరసనకారుల మధ్య స్వల్ప వాగ్వాదం, తోపులాట చోటుచేసుకున్నాయి. ముందస్తు వ్యూహంలో భాగంగా ఉప్పల్ భగాయత్ గ్రౌండ్స్‌లో నిర్వహించాలనుకున్న భూపోరాట సభను పోలీసులు భారీ బారికేడ్లతో అడ్డుకోవడంతో కవిత తన వ్యూహాన్ని మార్చారు. ఎలాగైనా నిరసన గళాన్ని వినిపించి తీరుతామని సభా వేదికను మేడిపల్లి – చెంగిచెర్ల, బోడుప్పల్ సరిహద్దుల్లో ఉన్న భగయత్ నగర్ మైదానానికి మార్చారు. కవిత నేతృత్వంలో కార్యకర్తలంతా ఒక్కసారిగా ఆ ప్రాంతానికి దూసుకెళ్లడంతో అక్కడ ఒక్కసారిగా హైడ్రామా నెలకొంది. అయితే అప్పటికే విషయం తెలుసుకున్న వందలాది మంది పోలీస్ బలగాలు ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి ఆందోళనకారుల ను నిలువరించే ప్రయత్నం చేశాయి.ఈ క్రమంలో పోలీసులకు, తెలంగాణ రక్షణ సేన శ్రేణులకు మధ్య తీవ్రస్థాయిలో వాగ్వాదం, తోపులాట చోటుచేసుకుంది. నిరసనకారులను చెల్లాచెదురు చేసేందుకు పోలీసులు గట్టిగా ప్రయత్నించడంతో అక్కడ లాఠీచార్జ్ జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ తీవ్రమైన తోపులాట మధ్య కల్వకుంట్ల కవిత నియంత్రణ కోల్పోయి కిందపడిపోయారు. ఈ ప్రమాదంలో ఆమెకు చేతులు, మోకాళ్లకు స్వల్ప గాయాలైనట్లు సమాచారం. ప్రభుత్వం తాము అడిగిన న్యాయమైన డిమాం డ్లపై చర్చించకుండా, ఇలా పోలీసులతో దాడులు చేయించడం ప్రజాస్వామ్యమా అని కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం అత్యంత నాటకీయ పరిణామాల మధ్య పోలీసులు కవితను, ఇతర ముఖ్య నేతలను బలవంతంగా లాక్కెళ్లి పోలీస్ వాహనాల్లోకి ఎక్కించారు. ఆమెను అదుపులోకి తీసుకున్న భద్రతా బలగాలు అక్కడి నుండి నేరుగా బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించాయి. తాము కేవలం ఎన్నికల హామీలను నెరవేర్చాలని శాంతియుతంగా పోరాడుతుంటే, ప్రభుత్వం లాఠీలు, రబ్బరు తూటాలతో భయపెట్టాలని చూస్తోందని, ఇలాంటి చర్యలకు తాము భయపడబోమని కవిత స్టేషన్ నుంచి ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. కవిత అరెస్ట్ వార్త తెలియడంతో బొల్లారం పోలీస్ స్టేషన్ వద్దకు టీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా చేరుకోవడంతో అక్కడ భారీ భద్రతను ఏర్పాటు చేశారు. ఈ భూపోరాట పరిణామాలు తెలంగాణ రాజకీయాల్లో ఒక్కసారిగా వేడిని పెంచాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమాన్ని విస్మరించి, భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తోందని, కానీ తమ పార్టీ నిరుద్యోగులు, మహిళలు, ఉద్యమకారుల పక్షాన నిరంతరం పోరాడుతుందని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. ఈ ఘటనతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి 'తెలంగాణ రక్షణ సేన' క్షేత్రస్థాయిలో మరింత దూకుడుగా వెళ్లేందుకు సిద్ధమవుతు న్నట్లు పొలిటికల్ సర్కిల్స్‌లో విశ్లేషణలు వస్తున్నాయి.అనంతరం కవితను, ఇతర నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ అరెస్టుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## చర్చలకు సిద్ధం.. ఎప్పుడైనా..ఎక్కడైనా

**హైదరాబాద్ :** ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్, మాజీ మంత్రులు హరీష్ రావు ,కేటీఆర్ గురుకులాల పై ఆరోపణలు చేశారు.. ఆరోపణలు ఆధారాలతో సహా నిరూపించాలి.. మేము చర్చకు సిద్ధం గన్ పార్క్ వద్దకు వచ్చాం. మీ మాజీ మంత్రులు ఆధారాలతో సహా వస్తె ప్రెస్ క్లబ్ కి కూడా రావడానికి సిద్ధంగా ఉన్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం నాడు అయన గన్ పార్క్ దగ్గర మీడియాతో మాట్లాడారు. మంత్రి మాట్లాడుతూ మొత్తం టెండర్లు 1143 కోట్లు ఒకసారి 2 వేల కోట్లు ,3 వేల కోట్లు అని ఆరోపణలు చేశారు. ప్రవీణ్ కుమార్ కరీంనగర్ ఎస్పీ గా ఉన్నప్పుడు విద్యార్థి నాయకులుగా మా నిజాయితి తెలుసు. మేము చర్చ చేయడానికి గన్ పార్క్ వద్దకు వచ్చాం. మొత్తం కొనుగోలు ప్రక్రియలో 687.77 కోట్లు టెండర్లు ,ప్రభుత్వ రంగ సంస్థలు 455.23 కోట్లు ఇవ్వడం జరిగింది..మొత్తం 1143 కోట్లు . మొత్తం టెండర్లు 1143 కోట్లు అయితే 2 వేల కోట్లు ,3 వేల కోట్లు అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ విద్యార్థులు మఫాత్ లాల్ బట్టలు ధరించవద్దా. మాఫత్ లాల్ మాకు ఏమైనా చుట్టమ. తెలంగాణ పోరాట వీరులుగా మేము బహిరంగ చర్చకు సిద్ధం. ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ నువ్వు ఐపీఎస్ గా చేసిన వ్యక్తివి చట్టసభల్లో లేవు.. మాజీ మంత్రులు చర్చకు రావాలి. దేవాలయం లాంటి శాసనసభలో ఆరోపణలపై చర్చకు సిద్ధంగా ఉన్నాం. మొత్తం టెండర్లు కూడా 2 వేల కోట్లు కాదు, ఒకసారి 2 వేల కోట్లు ,3 వేల కోట్లు . ప్రవీణ్ కుమార్ సెక్రటరీ గా గత 10 సంవత్సరాలుగా సోషల్ వెల్ఫేర్ లో మీరు చేసిన అవినీతిపై విచారణ చేయాలని సీఎం కు ముగ్గురం మంత్రులం విచారణ చేయాలని లేఖలు రాస్తామని అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ గత 10 సంవత్సరాలుగా అవినీతి చేసిన వ్యక్తి ఏదో మాట్లాడడం కాదు. మేము తెలంగాణ అమరవీరుల స్థూపం దగ్గర అసెంబ్లీ ముందు ఉన్నాం చర్చించడానికి సిద్ధంగా ఉన్నాం. మేము ప్రెస్ క్లబ్ కి కూడా రావడానికి సిద్ధంగా ఉన్నాం..ఎవరికి పడితే వారికి జవాబు చెప్పం.. మీ మాజీ మంత్రులు రావాలి. మీ దగ్గర ఆధారాలు తీసుకొని రావాలి. టెండర్లు పారదర్శకంగా ఉందా లేదా చూస్తాం... అందులో ఏ కంపెనీ వస్తె దానికి ఇచ్చారు. కేసీఆర్ ని కోరుతున్న ఇలాంటి దగల్బాజి వారిని జాగ్రత్తగా ఉంచండి. మేము అవినీతి చేసినట్టు నిరూపిస్తే మీ దగ్గర ఆధారాలు చూపిస్తే మేము ముక్కు నెలకు రాసి రాజీనామా చేస్తాం. శాసన సభ కి రండి చర్చిద్దాం.. లేదా ప్రెస్ క్లబ్ కి మేము మంత్రులుగా వస్తాం మీ మాజీ మంత్రులు రావాలి. ప్రజా పాలన ప్రభుత్వం లో పేదలకు న్యాయం జరగాలని పని చేస్తున్నాం. 27 గురుకులాలు ఉంటే అందులో మీకు సంబంధించిన ప్రైవేట్ భవనాల్లో పెట్టుకున్నారు.. మేము ఎక్కడ బకాయిలు లేకుండా గ్రీన్ చానెల్ ద్వారా చెల్లిస్తున్నాం. ప్రవీణ్ కుమార్ ఒళ్ళు,నాలుక దగ్గర పెట్టుకొని మాట్లాడాలి..ఎవరు ఏది పడితే అది మాట్లాడితే జాగ్రత్త. కేసిఆర్ శాసనసభ కు రావాలి మేము చర్చకు సిద్ధం.. మేము వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. మేము తప్పు జరిగితే అధికార పార్టీపైనే కోట్లాడిన వ్యక్తులమని అన్నారు.

## అరెస్టు చేసినవానికి వెంటనే విడుదల చేయాలి

**హైదరాబాద్:** బీఆర్ఎస్తో చర్చకు సిద్ధమని సవాల్ విసిరిన ముఖ్యమంత్రి మరోసారి పారిపోయారు. సందట్లో సడేమియా అన్నట్టు... మంత్రి జూపల్లి వస్తానని చెప్పి ఆయన కూడా తోక ముడిచారు. మేమంతా ఉదయం 10 గంటలకు తెలంగాణ భవన్కు వచ్చి కూర్చున్నామని కేటీఆర్ అన్నారు. మంత్రి జూపల్లి రాలేదని గన్ పార్క్ కు బయలుదేరిన హరీష్ రావు గారిని ఇతర నేతలను గేటు దాటక ముందే దుర్మార్గంగా అరెస్టు చేశారు. మీరు చేసిన అవినీతి మీద, అప్పుల మీద బీఆర్ఎస్తో చర్చ అంటే ఇంత భయం ఎందుకు ? చేతకాని వాళ్లు ఎందుకు సవాళ్లు చేయాలి? కాంగ్రెస్ మంత్రులు చర్చకు వస్తే రాష్ట్ర ప్రజల ముందు అన్ని వాస్తవాలు ఉంచుదామని అనుకున్నాం. సవాళ్లు స్వీకరించే సత్తా ముఖ్యమంత్రి, మంత్రులకు లేదని మరోసారి తేలిపోయింది. దమ్ముంటే వెంటనే ప్రత్యేక అసెంబ్లీ సెషన్ పెట్టండి. 30 నెలల మీ పాలనలో చేసిన దగా, మోసం, వైఫల్యాలతో పాటు అన్ని అంశాలపై చర్చిద్దాం. హరీష్ రావు తో పాటు అరెస్టు చేసిన ఇతర నేతలను వెంటనే విడుదల చేయండని అన్నారు.

## మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీ.

## గ్రామాల ముఖచిత్రం మార్చే కార్యక్రమం

**తిరుపతి జిల్లా :** వీబీజీ రామ్‌జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామని, ఇది గ్రామాల ముఖచిత్రం మార్చే కార్యక్రమమని సీఎం చంద్రబాబు వివరించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వీబీ జీరాంజీ ప్రారంభోత్సవం తిరుపతి జిల్లా ముక్కవారిపల్లెలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు? మాట్లాడుతూ మెరుగైన సవరణలతో వీబీ జీరామ్‌జీని మళ్లీ తీసుకొచ్చారని తెలిపారు. మోదీ నాయకత్వంలో భారత్ అగ్రగామిగా ఎదుగుతోందని కొనియాడారు. వీబీ జీరాంజీ కోసం కేంద్రం రూ.7,700 కోట్లు, రాష్ట్ర వాటా 4 వేల కోట్లు మొత్తం 11 వేల కోట్లు ఖర్చు పెడుతున్నట్లు సీఎం వివరించారు. వీబీజీ రామ్‌జీని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటామన్నారు.పని రోజులు వంద నుంచి 125 రోజులకు పెంచడం సంతోషించే విషయమని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. వీబీ జీరామ్‌జీ కింద ఏ అభివృద్ధి పని అయినా చేసుకోవచ్చని భూసార పరిరక్షణ, రహదారులు, డ్రెయినేజీలు నిర్మించుకోవచ్చని సీఎం సూచించారు

## వారెవ్వా మీ డ్రామాలు

## బిగ్ బాస్ షోను తలపిస్తోంది

### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

**హైదరాబాద్ :** గురువారం హైదరాబాద్ లో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల సవాళ్లు, ప్రతిసవాళ్లనూ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు, బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల నటన అద్భుతం. ప్రతి వారం ముందే రిహార్సల్ చేసి పోటాపోటీగా నటనలో జీవిస్తున్నారని వ్యాఖ్యానించారు. అబద్ధాలకు ఆస్కార్ అవార్డు ఇస్తే ఇద్దరూ అర్హులే. అయినా తెలంగాణ ప్రజలేమైనా ఎడ్డోళ్లనుకుం టున్నారా? మిమ్ముల్ని చూసిన నవ్వుకుంటున్నారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావు ఆధ్వర్యంలో డేట్, టైం,వేదిక ఫిక్స్ చేస్తాం. గురుకులాల టెండర్లు, తెలంగాణ అప్పుల తోపాటు అవినీతి,అక్రమాలపైనా చర్చిద్దాం రండని అన్నారు. ప్రజల ప్రశ్నలకు జవాబి చ్చేందుకు సిద్దమా, కాంగ్రెస్, బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలను ప్రజల ముందుంచేందుకు మేం రెడీ. మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి ఖర్చు చేసిన నిధులు, అందించిన సంక్షేమ కార్యక్రమాలపైనా చర్చిద్దాం రండి. మీరు ఇట్లనే డ్రామాలాడితే జనం ఛీ కొట్టడం ఖాయం. ఈ రాజకీయ బిగ్ బాస్ షోలో ప్రజలు డబుల్ ఎలిమినేషన్ కోరుకుంటున్నారు. తెలంగాణలోనూ డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలని ఆకాంక్షిస్తున్నారని అయన ఎక్స్ వేదికగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నేతల తీరును ఎండగట్టారు.

## అయోధ్య పై నబీన్ మాట్లాడరేం

## పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

**హైదరాబాద్ :** అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదుబీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ రాష్ట్ర పర్యటన అట్టర్ ఫ్లాప్ అయిందని టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ ఎద్దేవా చేశారు. అయోధ్య రామ మందిరంలో హుండీ కానుకల దోపిడీ గురించి ఆయన ఎందుకు మాట్లాడలేదు, కాళేశ్వరం అక్రమాలపై సీబీఐ విచారణ జరిపించాలంటూ తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసినా ఎందుకు పట్టించుకోవడం లేదు, అని ప్రశ్నించారు. ప్రజలు ప్రస్తుతం బీజేపీ ముక్త భారత్‌ను కోరుకుంటున్నారని పేర్కొన్నారు. గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ. గతంలో సీఎం రేవంత్ అన్నట్లుగా రాష్ట్రంలో 2034 వరకూ కాంగ్రెస్ ప్రభుత్వమే కొనసాగుతుందన్నారు. బీజేపీ ఎన్ని పార్టీలతో కలిసి వచ్చినా తెలంగాణలో కాంగ్రెస్ ను ఓడించలేదని ధీమా వ్యక్తం చేశారు. కులం, మతం పేరుతో ఎంత రెచ్చగొట్టాలనుకున్నా ఇక్కడి ప్రజలు సంయమనం పాటిస్తారని అన్నారు. కేసీఆర్ చేసిన అప్పుల్ని తీర్చడానికే ప్రభుత్వం నానా తంటాలు పడుతుంటే, కొత్తగా వీబీ జీరామ్‌జీ పేరిట కేంద్రం కొత్తగా భారం మోపడం సరికాదన్నారు. మూసీ ఆధునికీకరణ తొలి దశ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.7వేల కోట్లని, అందులో లక్షల కోట్ల అవినీతి ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. కాగా,యాదగిరిగుట్టను గొప్పగా తీర్చిదిద్దాలన్నది సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచన అని, ఆ నేపథ్యంలోనే పార్టీలు, ప్రాంతాలకు అతీతంగా కొందరు వ్యక్తులు, నిష్ణాతులతో ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేశారని తెలిపారు. దాన్ని రాజకీయ కోణంలో చూడాల్సిన అవసరం లేదన్నారు. భగవంతుడి దగ్గర ప్రాంతాలు ఉండవని, టీడీటీ పాలకమండలిలో తెలంగాణ వ్యక్తులు లేరా అని ప్రశ్నించారు.

## బిజినెస్

### బ్యాంక్ అకౌంట్లో అంతకంటే ఎక్కువ విత్ డ్రా చేస్తే ట్రబుల్స్ తప్పవ్.. ఐటీ శాఖ నోటీసులు వచ్చే ఛాన్స్..!




ప్రభుత్వ పథకాలు పొందేందుకు, ఆర్థిక కార్యకలాపాలు సజావుగా నిర్వహించుకునేందుకు బ్యాంక్ అకౌంట్ అనేది ప్రతీఒక్కరికీ తప్పనిసరిగా మారిపోయింది. బ్యాంక్ అకౌంట్ లేనివారంటూ ఎవరూ ఉండదు. ప్రతీఒక్కరికీ ఒక్క బ్యాంక్ ఖాతా అయినా ఉంటుంది. కొంతమంది ఒకటి కంటే ఎక్కువ బ్యాంక్ అకౌంట్లను కూడా వాడుతున్నారు. అయితే బ్యాంక్ అకౌంట్లలో ఎంతైనా నగదు డిపాజిట్ చేయడం లేదా విత్ డ్రా చేయడం లాంటివి చేసుకోవచ్చు. దీని వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదు. కానీ ఒకేసారి భారీ మొత్తంలో జమ అయినా లేదా విత్ డ్రా చేసినా బ్యాంకులు మీ సమాచారాన్ని ఆదాయపు పన్ను శాఖకు పంపుతాయి. ఎంత పరిమితి దాటితే ఐటీ శాఖకు పంపుతాయనే విషయం ఒకసారి చూద్దాం. ఒక ఆర్థిక సంవత్సరంలో సేవింగ్స్ అకౌంట్ నుంచి రూ.10 లక్షల కంటే ఎక్కువ విత్ డ్రా చేసినా లేదా జమ చేసినా ఐటీ శాఖ దృష్టికి వెళుతుంది. ఆర్థిక సంవత్సరం మొత్తం ఎంత విత్ డ్రా చేశారు.. ఎంత డిపాజిట్ చేశారు అనే వివరాలను లెక్కిస్తారు. రూ.10 లక్షలు దాటితే బ్యాంకులు ఐటీ శాఖకు పంపుతాయి. డిపాజిట్లకు కూడా ఇదే నియమం వర్తిస్తుంది. ఇన్‌కమ్ ట్యాక్స్ చట్టం ప్రకారం అధిక విలువ గల లావాదేవీలు ఆర్థిక లావాదేవీల నివేదిక, ఖాతా కింద రిపోర్ట్ చేస్తాయి బ్యాంకులు, పోస్టాఫీసులు. బ్యాంకులు మీ ట్రాన్సాక్షన్లను పాన్ కార్డుతో అనుసంధానించి ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్‌కి పంపుతాయి. ఆదాయపు పన్ను శాఖ ఈ సమాచారాన్ని ఇతర ఆర్థిక పత్రాలతో పోలుస్తుంది. ఆదాయపు పన్ను రిటర్న్ వార్షిక సమాచార నివేదిక రికార్డులు, ఇతర ఆర్థిక వివరాలతో పోల్చుతుంది.

**ఆధారాలు ముఖ్యం**

ఒక వ్యక్తి తాను ప్రకటించిన ఆదాయంతో పోలిస్తే.. బ్యాంక్ ఖాతా నుంచి చేసిన విత్‌డ్రాలు,డిపాజిట్లు వారి ఆదాయానికి అనుగుణంగా లేకపోయతే ఆదాయపు పన్ను శాఖ విచారణ జరపవచ్చు. అందుకే మీరు పెద్ద మొత్తంలో నగదు లావాదేవీలు జరుపుతుంటే సరైన డాక్యుమెంట్స్, ఆదాయ వనరుల సమాచారాన్ని భద్రపర్చుకోవాలి. భవిష్యత్తులో ఐటీ శాఖ నుండి ఏదైనా నోటీసు వచ్చినా మీకు ఇబ్బంది ఉండదు. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం పంపిన నోటీసుకు మీరు ఆధారాలతో సహా సమాధానమిస్తే ఎలాంటి ప్రాబ్లం ఉండదు. అందుకే ఒకేసారి బ్యాంక్ అకౌంట్లో మీ ఆదాయానికి మంచి నగదు డిపాజిట్, విత్ డ్రా చేస్తుంటే ప్రూఫ్స్ మీ దగ్గర ఉంచుకోండి.

# ఐటీ కంపెనీల ఆదాయాలకు ఎఫెక్ట్

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటీ) సేవల సంస్థల ఆదాయాలు ఒక మోస్తరు స్థాయికి పరిమితం కావచ్చని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఎంవోఎస్ఎల్) ఒక నివేదికలో పేర్కొంది. స్థూల పరిస్థితులు, కృత్రిమ మేథ (ఏఐ), భౌగోళిక రాజకీయాంశాలు క్లయింట్ల డిస్క్రెషనరీ వ్యయాలపైనా, అవి తీసుకునే నిర్ణయాలపైనా ప్రభావం చూపుతుండటం ఇందుకు కారణాలు కాగలవని వివరించింది. క్లయింట్లు నెమ్మదిగా నిర్ణయాలు తీసుకుంటూ ఉండటం, ఆచితూచి ఖర్చు చేస్తుండటంలాంటి పరిణామాలు ఎదురవుతున్నాయంటూ యాక్సెంచర్ ఇటీవల పేర్కొనడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తుందని ఎంవోఎస్ఎల్ వివరించింది. క్యూ1 పనితీరు ముందుగా అంచనా వేసిన దానికన్నా తక్కువగా ఉండొచ్చని భావిస్తున్నట్లు కేపీఐటీ టెక్నాలజీస్ సైతం వెల్లడించిన నేపథ్యంలో ఎంవోఎస్ఎల్ నివేదిక ప్రాధాన్యం సంతరించుకుంది. వివిధ కారణాలరీత్యా క్యూ1లో డిమాండ్ నెమ్మదించి ఉంటుందని అంచనా వేస్తున్నట్లు రిపోర్టు పేర్కొంది. రెండో త్రైమాసికం కూడా అదే విధంగా ప్రారంభం కావొచ్చని వివరించింది. క్యూ1లో ఐటీ కంపెనీలు తామిచ్చిన గైడెన్స్ గరిష్ట స్థాయిని కుదించవచ్చని నివేదిక వివరించింది. హెచ్‌సీఎల్‌టీ వృద్ధి గైడెన్స్‌ని 100 బేసిస్ పాయింట్ల మేర కుదించవచ్చు. ఇన్ఫోసిస్ 50 బేసిస్ పాయింట్లు తగ్గించి 1.5--3 శాతానికి పరిమితం చేయొచ్చు.



త్రైమాసికాలవారీగా స్థిర కరెన్సీ ప్రాతిపదికన లార్జ్ క్యాప్ సంస్థల వృద్ధి 2 శాతం వరకు ఉండొచ్చు, మిడ్--క్యాప్స్ మళ్లీ రాణించి, 4.8 శాతం వరకు వృద్ధి నమోదు చేయొచ్చు. వివిధ విభాగాలవారీగా చూస్తే మెరుగైన డీల్స్ దన్నుతో బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బీఎఫ్ఎస్ఐ) పటిష్టంగా ఉంటోంది. హై--టెక్ విభాగం మిశ్రమంగా కనిపిస్తోంది.

# పీఎఫ్ విత్‌డ్రా నిబంధనల్లో కీలక మార్పులు

ఉద్యోగుల భవిష్య నిధి పథకంలో కేంద్ర ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. నగదు ఉపసంహరణ నిబంధనలను సవరిస్తూ 'ఉద్యోగుల భవిష్య నిధి పథకం 2026'ను నోటిఫై చేసింది. జూన్ 29 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త నిబంధనల ప్రకారం.. పీఎఫ్ ఖాతా నుంచి పాక్షికంగా డబ్బులు విత్‌డ్రా చేయాలంటే ఖాతాలో కనీసం 25 శాతం బ్యాలెన్స్ ఉంచడం తప్పనిసరి. ఉద్యోగి, యాజమాన్యం వాటాలు రెండింటికీ ఈ నిబంధన వర్తిస్తుంది. ఈ కొత్త నియమం ప్రకారం విత్‌డ్రాకు అందుబాటులో ఉండే మొత్తాన్ని లెక్కించే ముందు ఈ కనీస బ్యాలెన్స్‌ను పక్కన పెట్టాల్సి ఉంటుంది. ఉదాహరణకు.. ఒకరి ఖాతాలో రూ.1 లక్ష అర్హత మొత్తం ఉంటే.. అందులో రూ.25,000 కనీస బ్యాలెన్స్‌గా ఉంచి, మిగిలిన రూ.75,000 నుంచే పథకం నిబంధనలకు లోబడి విత్‌డ్రా చేసుకోవాల్సి ఉంటుంది. ఈ 25 శాతం తప్పనిసరి బ్యాలెన్స్‌ను తీసివేయగా మిగిలిన మొత్తాన్నే 'అర్హత ఉన్న సభ్యుని బ్యాలెన్స్ గా ఈపీఎఫ్ఓ నిర్వచించింది. కొత్త పథకం కింద పాక్షిక విత్‌డ్రాలకు అనుమతించే కారణాల జాబితాను కూడా విస్తరించారు. గృహ సంబంధిత అవసరాలైన ఇల్లు లేదా ఫ్లాట్ కొనుగోలు, ఇంటి నిర్మాణానికి స్థలం కొనుగోలు, గృహ నిర్మాణం, గృహ రుణం తిరిగి చెల్లించడం, ఇంటి మరమ్మతులు లేదా ఆధునీకరణ వంటి వాటికి నిధులు డ్రా చేసుకోవచ్చు. వీటితో పాటు అనారోగ్యం, పిల్లల ఉన్నత విద్య, వివాహం వంటి ఖర్చుల కోసం 'అర్హత ఉన్న బ్యాలెన్స్' లో 100 శాతం వరకు విత్‌డ్రా చేసుకునేందుకు అనుమతి ఇచ్చారు. ఉద్యోగంలో చేరిన 12 నెలల తర్వాత పాక్షిక విత్‌డ్రాలకు అర్హత లభిస్తుంది. ప్రత్యేక పరిస్థితుల్లో విత్‌డ్రా చేసుకునేందుకు అదనపు వివరణలు ఇవ్వాల్సిన అవసరం లేదని కూడా స్పష్టంచేశారు. మరోవైపు ఈపీఎఫ్ఓ తన సేవలను మరింత సులభతరం చేసేందుకు సాంకేతికతను జోడిస్తోంది. త్వరలోనే చందాదారులు తమ పీఎఫ్ డబ్బులను నేరుగా యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్




ద్వారా తమ బ్యాంకు ఖాతాల్లోకి పొందే సదుపాయాన్ని అందుబాటులోకి తేనుంది. దీనికి సంబంధించిన టెస్టింగ్ ఇప్పటికే పూర్తయింది. ఈ విధానం ద్వారా 7 కోట్లకుపైగా సభ్యులకు సేవలు వేగంగా, సులభంగా అందనున్నాయి. మరో నెల రోజుల్లో వాట్సాప్ ద్వారా కూడా కీలక సేవలను ప్రారంభించాలని ఈపీఎఫ్ఓ యోచిస్తోంది. ఈపీఎఫ్ఓ వెరిఫైడ్ వాట్సాప్ నంబర్‌కు 'హలో' అని మెసేజ్ పంపడం ద్వారా చందాదారులు సేవలు పొందవచ్చు. పీఎఫ్ బ్యాలెన్స్ చెక్ చేసుకోవడం, చివరి ఐదు లావాదేవీల వివరాలు, క్లెయిమ్ స్టేటస్ ట్రాకింగ్ వంటివి వాట్సాప్‌లోనే తెలుసుకోవచ్చు. ఈ సేవలను ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులోకి తీసుకురానుండటం విశేషం. ఒకవైపు విత్‌డ్రా నిబంధనలను కఠినతరం చేస్తూనే మరోవైపు సాంకేతికత సాయంతో సేవలను సులభతరం చేయడం ద్వారా సభ్యులకు మెరుగైన అనుభవాన్ని అందించాలని ఈపీఎఫ్ఓ లక్ష్యంగా పెట్టుకుంది.

## సంజూ శాంసన్‌కు భారీ షాక్..!

# జట్టు నుంచి రిలీజ్?

కేరళ క్రికెట్ లీగ్ -2026 సీజన్ ముందు మొత్తం ఆరు ఫ్రాంచైజీలు తాము రిటైన్ చేసుకున్న ఆటగాళ్ల జాబితాను విడుదల చేశాయి. అయితే టీమిండియా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ శాంసన్‌ను 'కొచ్చి బ్లూ టైగర్స్' ఫ్రాంచైజీ వేలంలోకి విడిచిపెట్టి అందరిని షాక్‌కు గురిచేసింది. గత సీజన్‌లో కొచ్చి తరపున 6 మ్యాచ్‌లు ఆడిన 186.80 స్ట్రైక్ రేటుతో 368 పరుగులు చేశాడు. అయినప్పటికి అతడిని రిటైన్ చేసుకోలేదు. అతడి అందుబాటుపై స్పష్టత లేకపోవడంతో కొచ్చి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కేసీఎల్ మూడో సీజన్ ఆగస్టు 20 నుండి సెప్టెంబర్ 5 వరకు జరగనుంది. ఈ సమయంలో భారత జట్టుకు ఎలాంటి టీ20 మ్యాచ్‌లు లేవు. సంజూ ప్రస్తుతం కేవలం టీ20 ఫార్మాట్ మాత్రమే ఆడుతున్నందున, అతడు కేసీఎల్ వేలంలో పాల్గొనే అవకాశాలు మెండుగా ఉన్నాయి. అంతేకాకుండా గత సీజన్‌లో శాంసన్‌ను రూ. 26.80 లక్షలకు కొచ్చి కొనుగోలు చేసింది. కొచ్చి తమ వేలం బడ్జెట్ (రూ. 50 లక్షలు)లో సగానికిపైగా సంజూ కోసమే ఖర్చు చేసింది. దీంతో కొచ్చి జట్టు తమ బడ్జెట్‌లో 50 శాతానికి పైగా మొత్తాన్ని ఆదా చేసినట్లైంది. అతడిని రిలీజ్ చేయడానికి ఇదొక కారణం కూడా కావచ్చు. సంజూతో పాటు కేరళ మాజీ కెప్టెన్ సచిన్ బేబీని కూడా ఫ్రాంచైజీ విడుదల చేసింది. మరో టీమిండియా




వికెట్ కీపర్ రిషబ్ పంత్ ఢిల్లీ ప్రీమియర్ లీగ్-2026 నుంచి తప్పుకొన్నాడు. శ్రీలంకతో రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్ కారణంగా పంత్ ఈ నిర్ణయం తీసుకున్నాడు.

### రంగారెడ్డి రైజర్స్‌ను చిత్తు చేసిన కరీంనగర్

తెలంగాణ ప్రీమియర్ లీగ్-2026లో కరీంనగర్ హ్యాట్రిక్ విజయాలను నమోదు చేసింది. గురువారం ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో రంగారెడ్డి రైజర్స్‌ను 58 పరుగుల తేడాతో కరీంనగర్ చిత్తు చేసింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన కరీంనగర్ నిర్ణీత నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 230 పరుగుల భారీ స్కోర్ సాధించింది. మరోసారి వికెట్ కీపర్ బ్యాటర్ రాహుల్ రాదేష్(37 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 72) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. అతడితో పాటు హెచ్‌కే సింహ్(60), చందన్ సహనీ(7 బంతుల్లో 17) రాణించారు. రంగారెడ్డి బౌలర్లలో తన్మయ్ జడ్డూ రెండు, త్యాగరాజన్, నితిన్ తలా వికెట్ సాధించారు. అనంతరం 231 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన రంగారెడ్డి



నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగులకే పరిమితమైంది. రైజర్స్ ఇన్నింగ్స్‌లో ఆధిత్య జవ్వాజీ(48), కరియప్ప(30) మినహా మిగితా బ్యాటర్లంతా దారుణంగా విఫలమయ్యారు. కరీంనగర్ స్పిన్నర్ నారయణ తేజ మూడు వికెట్లు పడగొట్టగా.. శుభమ్ శర్మ, దినేష్ తలా రెండు వికెట్లు సాధించారు.

## స్పోర్ట్స్

### శ్రీలంకలో టీమిండియా పర్యటన.. ఆగస్టు 15 నుంచి టెస్టు సిరీస్





**కొలంబో:** టెస్టు సిరీస్ కోసం టీమిండియా జట్టు శ్రీలంక లో పర్యటించనున్నది. ఆగస్టు 15 నుంచి 27వ తేదీ మధ్య ఇరు జట్లు రెండు టెస్టుల్లో తలపడనున్నాయి. వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్‌లో భాగంగా ఈ సిరీస్ నిర్వహిస్తున్నట్లు శ్రీలంక క్రికెట్ బోర్డు తెలిపింది. గాలేలో తొలి టెస్టు, కొలంబోలో రెండో టెస్టును వేదికగా ఫిక్స్ చేశారు. ఆగస్టు 15వ తేదీన గాలే ఇంటర్నేషనల్ స్టేడియంలో తొలి టెస్టు ప్రారంభంకానున్నది. ఆగస్టు 23వ తేదీ నుంచి కొలంబో స్టేడియంలో రెండో టెస్టు ఆడనున్నారు. గతంలో రెండు సార్లు వరల్డ్ టెస్ట్ చాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో భారత్ ఓడిన విషయం తెలిసిందే. డబ్ల్యూటీసీ టైటిల్‌ను ఇండియా గెలవలేకపోయింది. ప్రస్తుతం డబ్ల్యూటీసీ రేసులో టీమిండియా జట్టు అయిదో స్థానంలో ఉన్నది. ఆ తర్వాత శ్రీలంక ఆరో స్థానంలో ఉంది. ఇక నవంబర్-డిసెంబర్ నెలల్లో న్యూజిలాండ్‌లోనూ ఇండియా పర్యటించనున్నది. శుభమన్ గిల్ నేతృత్వంలోని భారత టెస్టు జట్టు ఇంగ్లండ్‌తో సిరీస్‌ను 2-2 తేడాతో డ్రా చేసుకున్నది. వెస్టిండీస్‌తో జరిగిన హోం సిరీస్‌ను గెలుచుకున్న విషయం తెలిసిందే. అయితే గత ఏడాది స్వదేశీ గడ్డపై దక్షిణాఫ్రికాతో జరిగిన టెస్టు సిరీస్‌లో భారత్ ఘోర పరాభవాన్ని చవిచూసింది. 2017లో చివరిసారి శ్రీలంకలో భారత్ పర్యటించింది. 9 ఏళ్ల గ్యాప్ తర్వాత లంకలో టీమిండియా టెస్టు సిరీస్ ఆడనున్నది. గత సిరీస్‌ను భారత్ 3-0 తేడాతో గెలుచుకున్నది.



## ‘జన నాయకుడు’ రిలీజ్‌కు లైన్ క్లియర్...
## విజయ్ చివరి సినిమా సెన్సార్ పూర్తి చేసుకుందా?

కోలీవుడ్ స్టార్ హీరో, ప్రస్తుతం తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జోసెఫ్ విజయ్ నటించిన చివరి చిత్రం ‘జన నాయగన్’ (తెలుగులో ‘జన నాయకుడు’) మరోసారి వార్తల్లో నిలిచింది. రాజకీయాల్లో పూర్తిస్థాయిలో అడుగుపెట్టే ముందు విజయ్ నటించిన ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే సెన్సార్‌కు సంబంధించిన సమస్యల కారణంగా సినిమా విడుదల ఆలస్యమవుతుండగా, ఇప్పుడు ఆ అడ్డంకులు తొలగిపోయాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.దర్శకుడు హెచ్. వినోద్ తెరకెక్కించిన ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో రూపొందించారు. తమిళంతో పాటు తెలుగు, హిందీ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేయాలని నిర్మాతలు ముందుగానే ప్రకటించారు. గతంలో ఈ సినిమాను 2026 సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రకటించినప్పటికీ, సెన్సార్ ప్రక్రియలో ఎదురైన ఇబ్బందులతో ఆ ప్రణాళిక వాయిదా పడింది. సినీ వర్గాల్లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం, గతేడాది డిసెంబర్‌లో చిత్రాన్ని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్  పరిశీలనకు పంపారు. అయితే సినిమాలోని కొన్ని రాజకీయ అంశాలు, సంభాషణలపై సెన్సార్ సభ్యులు అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ప్రచారం జరిగింది. అనంతరం కొన్ని న్యాయపరమైన అంశాలు కూడా తెరపైకి రావడంతో సినిమా విడుదలపై అనిశ్చితి నెలకొంది.దాదాపు ఏడు నెలల తర్వాత ఇప్పుడు సెన్సార్ సమస్యలు పరిష్కార దశకు చేరుకున్నాయని కోలీవుడ్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ఇటీవల సోషల్ మీడియాలో ‘జన నాయగన్’ చిత్రానికి జదీఖీజ ‘ూ’ సర్టిఫికేట్ జారీ చేసిందని, త్వరలోనే సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నారని పోస్టులు వైరల్ అవుతున్నాయి. మరోవైపు, ఇంకా సెన్సార్ ప్రక్రియ కొనసాగుతోందని, త్వరలో క్లియరెన్స్ వచ్చే అవకాశముందని మరికొందరు పేర్కొంటున్నారు. అయితే, ఈ వార్తలపై చిత్ర బృందం లేదా జదీఖీజ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. అందువల్ల ‘ూ’ సర్టిఫికేట్ మంజూరైందనే విషయాన్ని అధికారికంగా ధృవీకరించలేం. రాజకీయాల్లోకి వెళ్లే ముందు విజయ్ నటించిన చివరి సినిమా కావడంతో ‘జన నాయగన్’పై అభిమానుల్లో ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. ఈ చిత్రాన్ని తమిళం, తెలుగు, హిందీ భాషల్లో ఒకేసారి భారీ స్థాయిలో విడుదల చేయాలని నిర్మాతలు భావిస్తున్నారు.సినిమా విడుదలకు సంబంధించిన అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒకసారి విడుదల తేదీ ప్రకటిస్తే, విజయ్ సినీ ప్రయాణానికి ముగింపు పలికే ఈ చిత్రాన్ని గ్రాండ్‌గా సెలబ్రేట్ చేసేందుకు అభిమానులు సిద్ధమవుతున్నారు.




## ‘లెనిన్’ అంటే కమ్యూనిజం కాదు.. టైటిల్ వెనుక ఉన్న అసలు కథ వెల్లడించిన అఖిల్!

అక్కినేని అఖిల్ కథానాయకుడిగా నటిస్తున్న సరికొత్త రస్టిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ ‘లెనిన్’ చిత్రం జూలై 10న అత్యంత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. అయితే ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేసినప్పటి నుంచి ప్రేక్షకుల్లో తీవ్ర ఆసక్తితో పాటు పలు రకాల అనుమానాలు వ్యక్తమవుతున్న సంగతి తెలిసిందే. ‘లెనిన్’ అనే పేరు వినగానే ఇది రాజకీయ నేపథ్యమున్న సినిమానో లేదా కమ్యూనిజం సిద్ధాంతాల గురించిన కథో అయి ఉంటుందని సినీ వర్గాల్లో గట్టి ప్రచారం సాగింది. అయితే తాజాగా ఈ టైటిల్ వెనుక ఉన్న అసలు రహస్యాన్ని హీరో అఖిల్ స్వయంగా వెల్లడించి అందరి అనుమానాలకు పూర్తి క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమా టైటిల్‌కు ఎలాంటి పొలిటికల్ కనెక్టివిటీ లేదని, ఇది పూర్తిగా ఒక కల్పిత కథ ఆధారంగా తెరకెక్కిన చిత్రమని అఖిల్ స్పష్టం చేశారు. దర్శకుడు నందు గారి స్వగ్రామమైన రాయలసీమ ప్రాంతానికి తాను వెళ్ళినప్పుడు అక్కడ ‘లెనిన్ బాబు’ అనే ఒక వ్యక్తిని కలిశానని, ఆ ప్రాంతంలో కమ్యూనిస్ట్ మూలాలు లేదా ఆ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులైన కుటుంబాలు తమ పిల్లలకు లెనిన్, స్టాలిన్ వంటి పేర్లు పెట్టుకోవడం చాలా సాధారణమని ఆయన వివరించారు. అలా రాయలసీమలో ఇది చాలా కామన్ పేరుగా మారిపోయిందని అఖిల్ పేర్కొన్నారు. దర్శకుడు నందుకు ఈ పేరు పట్ల ఉన్న ప్రత్యేక ఇష్టం, గౌరవంతోనే ఈ టైటిల్‌ను ఎంచుకున్నట్లు అఖిల్ తెలిపారు. కథ ప్రకారం సమాజంలో ఒక బలమైన శక్తిగా ఎదిగి, సహజ సిద్ధమైన నాయకత్వ లక్షణాలతో ప్రజలను నడిపించే ఒక పవర్‌ఫుల్ కుర్రాడి పాత్రకు ఈ పేరు సరిపోతుందని భావించి ‘లెనిన్’ అని ఫిక్స్ చేశారు. ఈ పేరు కేవలం కమ్యూనిజానికి మాత్రమే కాకుండా ఒక అద్భుతమైన లీడర్‌షిప్‌కు ప్రతీకగా నిలుస్తుందని చిత్ర బృందం నమ్ముతోంది. భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రం రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఇంటెన్స్ యాక్షన్ లవ్ డ్రామాగా రూపొందింది. అఖిల్ తన కెరీర్‌లోనే అత్యంత మాస్ లుక్‌లో, పక్కా సీమ యాసతో అలరించనున్నారు. మురళి కిషోర్ అబ్బూరి దర్శకత్వంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిన ఈ చిత్రంపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. సరికొత్త కథాంశంతో, అఖిల్ సరికొత్త మేకోవర్‌తో రాబోతున్న ఈ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జూలై 10న థియేటర్లలో సందడి చేయడానికి సర్వం సిద్ధమైంది.




## దసరా బరిలో మెగాస్టార్.. ‘విశ్వంభర’ విడుదల తేదీ ఖరారు!

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ సోషియో-ఫాంటసీ అడ్వెంచర్ మూవీ ‘విశ్వంభర’ విడుదలపై ఎట్టకేలకు ఒక స్పష్టత వచ్చేసినట్లు తెలుస్తుంది. ఈ భారీ బడ్జెట్ విజువల్ వండర్ సినిమాను రాబోయే దసరా కానుకగా 2026, అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నట్లు చిత్రబృందం సన్నాహలు చేస్తుంది. ది వెయిట్ ఈజ్ ఓవర్! మెగాస్టార్ చిరంజీవి ఎపిక్ ఫాంటసీ ‘విశ్వంభర’ దసరా పండుగ కానుకగా ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి వస్తోంది అంటూ పలువురు మీడియా, సినీ ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా పోస్ట్‌లు పెట్టడంతో దసరా రాబోతుండటం పక్కా అని తెలుస్తుంది. బ్లాక్‌బస్టర్ హిట్ ‘బింబిసార’ చిత్ర దర్శకుడు వశిష్ట ఈ సినిమాను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తుండగా, ప్రముఖ నిర్మాణ సంస్థ యువి క్రియేషన్స్ అత్యంత భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి ఈ చిత్రానికి అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారు. గతంలోనే ఈ సినిమా షూటింగ్ పూర్తయినప్పటికీ, అత్యుత్తమ అవుట్‌పుట్ కోసం భారీ విజువల్ ఎఫెక్ట్స్ మరియు గ్రాఫిక్స్ పనులపై చిత్రయూనిట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. ‘అంజి’, ‘జగదేకవీరుడు అతిలోకసుందరి’ చిత్రాల తర్వాత చిరంజీవి నుండి వస్తున్న పూర్తి స్థాయి సోషియో-ఫాంటసీ సినిమా కావడంతో ఈ దసరాకు బాక్సాఫీస్ వద్ద మెగాస్టార్ సరికొత్త రికార్డులు సృష్టించడం ఖాయమని అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.


## ‘నాగబంధం’ రిలీజ్‌కు ముందు బంపర్ ఆఫర్.. ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు కొత్త ప్లాన్!

పౌరాణిక అంశాలు, ఫాంటసీ అడ్వెంచర్, థ్రిల్లింగ్ కథాంశంతో తెరకెక్కిన ‘నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్’ సినిమా జులై 3న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. దర్శకుడు అభిషేక్ నామా రూపొందించిన ఈ చిత్రంలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్ ప్రధాన పాత్రల్లో నటించారు. విడుదలకు ముందే ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడగా, ఇప్పుడు మేకర్స్ మరో ప్రత్యేక నిర్ణయంతో అందరి దృష్టిని ఆకర్షించారు. సినిమా విడుదల రోజునే ప్రేక్షకులను థియేటర్లకు ఆకర్షించేందుకు చిత్ర బృందం ‘బై వన్ గెట్ వన్’ (దీూ+ూ) ఆఫర్‌ను ప్రకటించింది. ఒక టికెట్ కొనుగోలు చేస్తే మరో టికెట్ ఉచితంగా అందించే ఈ స్కీమ్‌ను తొలి రోజు నుంచే అమలు చేస్తున్నారు. ఇటీవల బాలీవుడ్ సినిమాల్లో ఇలాంటి ప్రమోషనల్ ఆఫర్లు ఎక్కువగా కనిపిస్తుండగా, ఇప్పుడు తెలుగు సినిమాల్లో కూడా ఈ తరహా మార్కెటింగ్ వ్యూహాలు చోటుచేసుకోవడం ఆసక్తికరంగా మారింది. అయితే, ఈ ఆఫర్ కేవలం హిందీ వెర్షన్‌కు మాత్రమే వర్తిస్తుందని చిత్ర బృందం స్పష్టం చేసింది. తెలుగు లేదా ఇతర భాషల వెర్షన్లకు ఈ సదుపాయం ఉండదు. ‘నాగబంధం’ను అత్యంత భారీ నిర్మాణ విలువలతో రూపొందించారు. పౌరాణిక కథాంశానికి ఆధునిక విజువల్ ఎఫెక్ట్స్‌ను జోడిస్తూ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని అందించేలా సినిమాను తీర్చిదిద్దినట్లు మేకర్స్ చెబుతున్నారు. ముఖ్యంగా సినిమాలో ఉపయోగించిన ఎఖీశ, ఫాంటసీ ప్రపంచం, యాక్షన్ సన్నివేశాలు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉండనున్నాయని ప్రచార చిత్రాలు సూచిస్తున్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, ట్రైలర్‌కు సోషల్ మీడియాలో మంచి స్పందన లభించింది. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, అడ్వెంచర్ అంశాలు సినిమాపై ఆసక్తిని మరింత పెంచాయి. ఈ చిత్రంలో విరాట్ కర్ణ, నభా నటేష్, ఐశ్వర్య మీనన్‌తో పాటు సీనియర్ నటులు జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ, దక్ష నగర్కర్, రిషభ్ సాహ్నీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కథలో ప్రతి పాత్రకు ప్రత్యేక ప్రాధాన్యం ఉండేలా దర్శకుడు అభిషేక్ నామా రూపకల్పన చేసినట్లు తెలుస్తోంది. రిలీజ్‌కు ముందే మంచి బజ్‌ను సొంతం చేసుకున్న ‘నాగబంధం’కు దీూ+ూ ఆఫర్ ఎంతవరకు ఉపయోగపడుతుందనేది ఆసక్తికరంగా మారింది. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో ఈ వ్యూహం ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో ఎంత మేర సక్సెస్ అవుతుందో చూడాలి.




## కౌంట్‌డౌన్ మొదలు.. ‘ది ఒడిస్సీ’ నుంచి కొత్త ట్రైలర్ విడుదల!

ప్రపంచవ్యాప్తంగా సినిమా లవర్స్ ఎంతగానో ఎదురుచూస్తున్న హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు క్రిస్టోఫర్ నోలన్ విజువల్ వండర్ ‘ది ఒడిస్సీ’ నుంచి సరికొత్త ‘కౌంట్‌డౌన్ ట్రైలర్’ విడుదలైంది. యూనివర్సల్ పిక్చర్స్ రిలీజ్ చేసిన ఈ ఫైనల్ ట్రైలర్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా ఆమాంతం పెంచేసినట్లు తెలుస్తుంది. గ్రీక్ పురాణాల నేపథ్యంలో ఒక అద్భుతమైన యాక్షన్ అడ్వెంచర్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతుండగా.. ట్రోజన్ యుద్ధం తర్వాత ఇథాకా రాజు ‘ఒడిస్సియస్’ తన సొంత రాజ్యానికి, భార్య వద్దకు తిరిగి రావడానికి చేసిన 10 సంవత్సరాల సుదీర్ఘమైన, ప్రమాదకరమైన ప్రయాణమే ఈ సినిమా కథాంశం. ఈ చిత్రంలో ఒడిస్సియస్‌గా హాలీవుడ్ స్టార్ నటుడు మాట్ డామన్ నటిస్తుండగా, అతని భార్య పెనెలోప్ పాత్రలో అన్నే హాత్వే కనిపిస్తోంది. తాజాగా విడుదలైన ట్రైలర్‌లో సముద్రపు తుఫానులు, యుద్ధ సన్నివేశాలు, భయంకరమైన సైక్లోప్స్ (భారీ ఆకారంలో ఉండే రాక్షసులు) సైరెన్స్ ఎదుర్కొనే దృశ్యాలను గ్రాండ్‌గా చూపించారు. ఈ చిత్రంలో టామ్ హాలండ్, రాబర్ట్ ప్యాటిన్సన్, జెండయా, లుపితా న్యాంగో, షార్లిజ్ థెరాన్ వంటి స్టార్ నటులు నటిస్తుండగా.. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం జూలై 17న గ్రాండ్‌గా విడుదల కానుంది.




Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,